

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


పోలవరం నిర్మాణంతో పాటు..

## నిర్వాసితుల సంక్షేమమూ ముఖ్యమే

- వారికి పరిహారం చెల్లింపు ప్రథమ బాధ్యత
- ఆర్థిక ఇబ్బందులున్నా ఆపొద్దని సీఎం చంద్రబాబు ఆదేశాలు
- గతంలో బాధ్యత లేకుండా వ్యవహరించిన జగన్
- ఆర్థిక మంత్రి పయ్యావుల స్పష్టీకరణ

10

# మారిటైం గేట్‌వేగా ఏపీ





- ఇండియన్ నేవీ సహకారంతోనే సాధ్యం
- విపత్తులను ఎదుర్కోవడంలో నేవీ చొరవ మర్చిపోలేం
- పర్యాటక రాజధాని, నాలెడ్జ్ సిటీగా విశాఖ
- ఓషియన్ ఎకానమీలో నేవీ సహకారం కోరుతున్నా
- ఆపరేషనల్ డెమోలో సీఎం చంద్రబాబు పిలుపు

2



# ప్రభుత్వ కళాశాలలపై నమ్మకాన్ని పెంచుతాం!



- ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌తో పాఠశాలలకు పూర్వవైభవం
- ఇంటర్మీడియేట్ పాఠ్యప్రణాళికలో సమూల మార్పులు
- మౌలిక వసతుల కల్పనపై దృష్టి
- రాజకీయాలకు అతీతంగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతాం
- ప్రజాచైతన్యంతో డ్రగ్స్‌పై ఉక్కుపాదం
- విద్య, ఐటీశాఖల మంత్రి లోకేష్ ఉద్ఘాటన
- ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన మంత్రి

5



జగన్ గాలిలో కాకుండా, రోడ్లపైకి వచ్చి..

## మేం చేసిన మంచి పనులు చూడాలి

- వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం
- మాది ప్రజాప్రభుత్వం, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం
- దేశ, విదేశాల్లో అధ్యయనం ద్వారా ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌కు రూట్ మ్యాప్
- రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్ స్పష్టీకరణ

8

ప్రజా సమస్యల పరిష్కారంలో..

## మంత్రి లోకేష్ నూతన ఒరవడి

- బాధితుల కోసం ప్రజాదర్బార్
- సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి
- 53వ రోజు ప్రజాదర్బార్‌కు విన్నపాల వెల్లువ
- అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి భరోసా

4





## ఇక్కడ యువతకు ఇక్కడే ఉద్యోగాలు

- రాష్ట్రంలో అవసరమైన ఎకోసిస్టమ్ తయారుచేస్తాం
- బ్రెయిన్ గెయిన్ చేసేలా చర్యలు తీసుకుంటున్నాం
- ఇంటర్‌లో మెరుగైన ఫలితాలకు ఐఐటీతో ఒప్పందం
- కళాశాలలు, వసతిగృహాల్లో పూర్తి సౌకర్యాలు కల్పిస్తాం
- విద్యార్థులతో ముఖాముఖిలో లోకేష్ సమాధానాలు

7

## దటీజ్ డైనమిక్ మినిస్టర్ నారా లోకేష్!

8

సమస్య చెప్పిన గంటల వ్యవధిలో సీసీ కెమెరాల ఏర్పాటు






# మారిటైం గేట్‌వేగా ఏపీ



- ఇండియన్ నేవీ సహకారంతోనే సాధ్యం
- విపత్తులను ఎదుర్కోవడంలో నేవీ చొరవ మర్చిపోలేం
- పర్యాటక రాజధాని, నాలెడ్జ్ సిటీగా విశాఖ
- ఓషియన్ ఎకానమీలో నేవీ సహకారం కోరుతున్నా
- ఆపరేషనల్ డెమోలో సీఎం చంద్రబాబు పిలుపు



విశాఖపట్నం (చైతన్య రథం): దేశానికి రక్షణతోపాటు విపత్తు సమయంలో కూడా నావికాదళం అద్భుతంగా పనిచేసి ప్రజల ప్రాణాలు కాపాడుతోందని.. తుఫాన్లు, వరదలు, ఆపద సమయంలో అందరికంటే ముందుండేది నావికా దళమేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కితాబిచ్చారు. దేశానికి అతి ముఖ్యమైన నావల్ హెడ్‌క్వార్టర్‌గా విశాఖపట్నం తయారవ్వడం సంతోషంగా ఉందన్నారు. భారతదేశ సముద్ర సరిహద్దును రక్షించడం కోసం 1947 విశాఖలో నేవల్ స్థావరానికి పునాది పడిందని, అధికారికంగా తూర్పు నౌకాదళం 1983లో ఏర్పాటైందన్నారు. చిన్న నేవల్ బేస్‌గా ఉన్న తూర్పు నౌకాదళం కమాండ్ నేడు మహోన్నతంగా ఎదిగిందన్నారు. శనివారం విశాఖపట్నంలోని ఆర్కే బీచ్‌లో జరిగిన నేవీ ఆపరేషనల్ డెమోకు ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. నేవీ విన్యాసాలను సతీమణి భువనేశ్వరి, మనవడు దేవాన్ష్‌తో కలిసి తిలకించారు. అనంతరం సీఎం ప్రసంగించారు. 'మదిని మైమరపించేలా నేవీ బృందం అద్భుత విన్యాసాలను చేసి చూపించింది. వారి ధైర్యానికి, సామర్థ్యానికి, కఠోర దీక్షకు సెల్యూట్ చేస్తున్నా. నేవీ డే ఒడిశాలో జరిగినా విశాఖలో మళ్లీ డెమో నిర్వహించాలని వైస్ అడ్మిరల్ నిర్ణయించడం చాలా సంతోషం. ఎంతో క్రమశిక్షణ, కఠోర శ్రమ ఉంటేనే ఈ డెమో నిర్వహించడం సాధ్యమవుతుంది. 1971లో భారత్-పాకిస్థాన్ మధ్య జరిగిన యుద్ధంలో విశాఖపట్నం నేవల్ కమాండ్ చాలా కీలకంగా పని చేసింది. పాకిస్తాన్ సబ్ మెరైన్ ఘాజీని ధ్వంసం చేసింది మన విశాఖ తూర్పు నౌకాదళమే. ఆ యుద్ధంలో ఇండియా గెలిచి చరిత్రలో నిలిచింది. కలకత్తా నుంచి చెన్నై వరకు కోస్టల్ ప్రాంతం ఉన్నా విశాఖ నావికాదళానికి ప్రత్యేకత ఉంది' అని సీఎం చంద్రబాబు అన్నారు.



## హుద్‌హుద్ సమయంలో నేవీ చొరవ మర్చిపోలేను

'2014లో వచ్చిన హుద్‌హుద్ సమయంలో నేను 10 రోజులపాటు ఇక్కడే ఉన్నా. ఆ సమయంలో నేవీ చూపిన చొరవ నా జీవితంలో మరచిపోలేను. తుఫాన్ సమయంలో మత్స్యకారుల ప్రాణాలు కూడా కాపాడుతున్నారు. దేశ రక్షణ ఎంత ముఖ్యమో ఆర్థికంగా ముందుకెళ్లడం కూడా అంతే ముఖ్యం. దీనికి నావికాదళం కూడా పని చేస్తోంది. తూర్పు కోస్ట్‌లో ఉన్న అనేక పోర్టులను పరిరక్షించే బాధ్యత నావికాదళం తీసుకుంది. తూర్పు నౌకాదళం మన దగ్గర ఉండటం అదృష్టంగా భావిస్తున్నా. ఎన్నిసార్లు విశాఖ వచ్చినా మీరు చూపించే అభిమానం నా జీవితంలో మర్చిపోలేను. విశాఖ అంటేనే ప్రశాంతత. ఇక్కడి ప్రజలు అంటేనే మంచితనం, నీతి, నిజాయితీ, క్రమశిక్షణకు మారుపేరు' అని సీఎం కొనియాడారు.



## పర్యాటక రాజధానిగా విశాఖ

'మన దేశానికి ముంబై ఎలా ఆర్థిక రాజధానో.. ఏపీకి మన విశాఖపట్నం కూడా ఆర్థిక రాజధాని. రాబోయే రోజుల్లో విశాఖ మేటి నగరంగా తయారవుతుంది. పర్యాటక రాజధానిగా విశాఖను మార్చుతాం. పోర్టులున్నాయి, ఎయిర్ పోర్టులు వస్తున్నాయి. అతిపెద్దదైన గంగవరం పోర్టు ఉంది. మరో ఏడాదిలో భోగాపురం విమానాశ్రయం పూర్తవుతుంది. మెట్రోరైల్ పనులు కూడా త్వరలో ప్రారంభిస్తాం. రాష్ట్రాన్ని మారిటైం గేట్‌వేగా తయారు చేసేందుకు అన్ని అవకాశాలు ఉన్నాయి. గూగుల్ తన డేటా సెంటర్‌ను విశాఖలో పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. టీసీఎస్ కూడా విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. ఇంకా మరికొన్ని ఐటీ కంపెలు తమ సంస్థలను నెలకొల్పేందుకు ముందుకు వస్తున్నాయి. ఈనెల 8న ప్రధాన మంత్రి నరేంద్రమోదీ విశాఖపట్నం వచ్చి రైల్వే జోన్‌కు శంకుస్థాన చేస్తారు. గ్రీన్ హైడ్రోజన్ మొదటి ప్రాజెక్టు కింద ఎన్టీపీసీ-ఏపీజెన్‌కో జాయింట్‌వెంచర్ వేస్తున్నాయి. దీనికి కూడా ప్రధాని శంకుస్థాపన చేస్తారు. గోదావరి నీళ్లు ఈ ఏడాది అనకాపల్లికి, వచ్చే ఏడాది విశాఖపట్నానికి తీసుకొస్తాం' అని స్పష్టం చేశారు.

## నాలెడ్జ్ సిటీగా విశాఖ

'విశాఖపట్నాన్ని నాలెడ్జ్ సిటీగా తయారు చేసేందుకు కట్టుబడి ఉన్నాం. నేవీ రిక్రూట్‌మెంట్ నిర్వహిస్తే విశాఖ నుండే ఎక్కువ మంది ఎంపికవుతున్నారు. అరకు కాఫీని ప్రపంచవ్యాప్తంగా ప్రమోట్ చేస్తున్నాం.స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షిస్తున్నాం. అతిపెద్ద ఆకర్షణగా ఉన్న కురుసర సబ్ మెరైన్ మ్యూజియం కూడా 2002లో ఇక్కడ ఏర్పాటు చేసుకున్నాం. 2017లో రూ.14 కోట్లతో టీయూ142 ఎయిర్ క్రాఫ్ట్‌మ్యూజియం కూడా ఏర్పాటు చేసుకున్నాం. విశాఖపట్నాన్ని ఆర్థిక, టెక్నాలజీ, ఫార్మా, మెడికల్ మ్యాను ఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చేందుకు పని చేస్తున్నాం. వికసిత్ భారత్‌లో భాగంగా ప్రధాని మోదీ డిఫెన్స్ రంగంలోనూ అభివృద్ధి సాధించేందుకు ముందుకెళ్లారు. దేశం ఆర్థికంగా దూసుకెళ్తోంది. డిఫెన్స్ రంగంలో సమర్థవంతంగా ఉండేందుకు నేవీ చేస్తున్న కృషి అసామాన్యం. మన దేశ నేవీనిచూస్తే ఇతర దేశాలు భయపడుతున్నాయి. ప్రాణాలు లెక్కపెట్టకుండా దేశం కోసం పోరాడే నేవీని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాం. రాష్ట్రంలో సుమారు వెయ్యి కి.మీ కోస్టల్ లైన్ ఉంది. మౌళిక సదుపాయాలు కల్పిస్తే మన యువతకు ఉపాధి, సంపద సృష్టికి ఉపయోగపడుతుంది. దేశ భవిష్యత్తును రక్షించేందుకు ఏవిధంగా ముందుకెళ్తున్నారో రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కూడా నేవీ ముందుకు రావాలని కోరుతున్నా. ఏఐ, డ్రోన్, డీప్ టెక్ నేవీకి కూడా అవసరం ఉంది. ఓషియన్ ఎకానమీలో కూడా ప్రభుత్వానికి నేవీ సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరుతున్నా' అని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.











# భళా...!!

భారత నేవీ సాహసోపేత విన్యాసాలు చూస్తూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు తనను తాను మర్చిపోయారు. పసిపిల్లాడిలా నిభిడాశ్చర్యానికి గురవుతూ చప్పట్లతో నేవీ సేనను ప్రశంసించారు. మనుమడు దేవాన్ష్‌కు విన్యాసాలను వివరిస్తూ, చూపిస్తూ విశాఖలో ఇండియన్ నేవీ ఆపరేషన్స్ గొప్పతనాన్ని వివరించారు.  ఇదిలావుంటే, నేవీ డే' సందర్భంగా విశాఖలోని ఆర్కే బీచ్‌లో భారత నౌకాదళ వాయువిభాగం విన్యాసాలు ఆకట్టుకున్నాయి. విన్యాసాల్లో భాగంగా భారత నౌకాదళ పాటవం, పరాక్రమం ప్రదర్శించారు. దాదాపు 8వేల అడుగుల ఎత్తునుంచి పారాచ్యూట్ సాయంతో జాతీయ జెండా, నేవీ జెండాను ఎగురవేసి ఆహుతులను ఆశ్చర్యపర్చారు. సాగర తీరంలో యుద్ధ విమానాలు, నౌకలు, హెలికాప్టర్లు, ట్యాంకర్లు సందడి చేశాయి. ఉగ్రవాదుల నుంచి బందీలను రక్షించే క్రమంలో యుద్ధ విన్యాసాలు, సముద్రంలో చిక్కుకున్న వారిని హెలికాప్టర్ల సాయంతో రక్షించే విధానం ప్రదర్శించిన తీరు సందర్శకులను ఆకట్టుకుంది. సముద్రంలో బంకర్ పేలుళ్లు అబ్బురపరిచాయి. నేవీ డే విన్యాసాలను తిలకించేందుకు వచ్చిన నగరవాసులతో సాగర తీరం జనసంద్రంగా మారింది.













## ప్రజా సమస్యల పరిష్కారంలో..

# మంత్రి లోకేష్ నూతన ఒరవడి



- బాధితుల కోసం ప్రజాదర్బార్
- సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి
- 53వ రోజు ప్రజాదర్బార్‌కు విన్నపాల వెల్లువ
- అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి భరోసా



అమరావతి (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నూతన ఒరవడి సృష్టిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ సమస్యలతో బాధపడుతున్న వారి కోసం ప్రజాదర్బార్ నిర్వహిస్తూ బాధితులకు అండగా నిలుస్తున్నారు. ఉండవల్లిలోని నివాసంలో 53వ రోజు మంత్రి లోకేష్ ప్రజాదర్బార్‌కు శనివారం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. తాము ఎదుర్కొంటున్న సమస్యల పట్ల మంత్రి లోకేష్‌ను స్వయంగా కలిసి అర్జీలు ఇచ్చారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి.. బాధితులకు అన్ని విధాల అండగా ఉంటానంటూ భరోసా ఇచ్చారు. సమస్యల పరిష్కారం కోసం సిబ్బందికి అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు.

### ఇంటిని కోల్పోయాను.. పరిహారం అందించండి

వంశధార ప్రాజెక్టు కింద కోల్పోయిన తన ఇంటికి పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని శ్రీకాకుళం జిల్లా, హిరమండలం కొల్లివలస గ్రామానికి చెందిన భవిరి సింహాచలం.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టు కింద ఇల్లు కోల్పోవడంతో ఆధారం లేక భార్య, నలుగురు పిల్లలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాను. పరిహారం అందించాలని రెవెన్యూ రికార్డుల్లో కూడా నమోదు చేశారు. అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

టిడ్కో ఇంటి కోసం నగదు చెల్లించినప్పటికీ కేటాయింపు పూర్తయిన ఇంటిని మంజూరు చేయకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారని విజయవాడ రాజరాజేశ్వరిపేటకు చెందిన షేక్ రేష్మా ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి ఆధారం లేని తనకు టిడ్కో ఇల్లు మంజూరు చేయాలని మంత్రి లోకేష్ ను కలిసి అర్జీ ఇచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

పసుపు కుంకుమ కింద తనకు సంక్రమించిన భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని ప్రకాశం జిల్లా చంద్రశేఖరపురం మండలం, మిట్టపాలెం గ్రామానికి చెందిన కొమ్మినేని చిన్న వెంకటరమణమ్మ విజ్ఞప్తి చేశారు. నా తల్లిదండ్రులు పసుపు కుంకుమ కింద 3.27 ఎకరాలను స్థిరాస్తి సెటిల్‌మెంట్ స్వాధీన అగ్రిమెంట్ ద్వారా రాయించి ఇచ్చారు. వృద్ధాప్యంతో నా తల్లిదండ్రులు చనిపోయారు. సదరు భూమి నాకు సంక్రమించినప్పటికీ ఆన్ లైన్‌లో వారి పేరు మీదనే ఉండటంతో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, సబ్సిడీలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు తగిన న్యాయం చేయాలని చిన్న వెంకటరమణమ్మ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

తమ గ్రామంలో గత ఎనిమిదేళ్లుగా నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని ప్రకాశం జిల్లా దర్శి మండలం తూర్పు వెంకటాపురానికి చెందిన జంపాల రామారావు అర్జీ ఇచ్చారు. ఇంటింటికీ కుళాయి ద్వారా తాగునీరు అందించే జలజీవన్ మిషన్ కింద పనులు ప్రారంభించినప్పటికీ నత్తనడకన సాగుతున్నాయని మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ శివారులోని పెదవాగు మీద ఉన్న ఆర్ అండ్ బి బ్రిడ్జ్ ను కూడా విస్తరించాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.



నెల్లూరు జిల్లా ముత్తుకూరులోని తన 28 అంకణాల స్థలాన్ని నెల్లూరు జిల్లా వాసి ఆరుగుంట శ్రీనివాసులురెడ్డి కబ్జా చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని పున్నూరు రాఘవయ్య.. మంత్రి లోకేష్‌ను కలిసి కన్నీటిపర్యంతం అయ్యారు. 1994లో ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా ఉన్న స్థలాన్ని కొనుగోలు చేశాను. నా స్థలం పక్కనే వినుకోటి సుబ్బారాయుడు స్థలం ఉంది. అతడు తన స్థలంతో పాటు నా స్థలాన్ని కూడా ఆరుగుంట శ్రీనివాసులురెడ్డికి విక్రయించాడు. నా స్థలంలోకి దౌర్జన్యంగా ప్రవేశించి ప్రహరీ గోడ కూడా నిర్మించారు. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని రాఘవయ్య ఆవేదన వ్యక్తం చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

పెన్షన్ అందించడంతో పాటు తమ సమస్యలు పరిష్కరించాలని దివ్యాంగులు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య సాయం అందించాలని పలువురు మంత్రి లోకేష్‌ను కలిసి విన్నవించారు. పరిశీలించి అండగా ఉంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

















చైతన్యరథం

# ప్రభుత్వ కళాశాలలపై నమ్మకాన్ని పెంచుతాం!

- ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌తో పాఠశాలలకు పూర్వవైభవం
- ఇంటర్మీడియట్ పాఠ్యప్రణాళికలో సమూల మార్పులు
- మౌలిక వసతుల కల్పనపై దృష్టి
- రాజకీయాలకు అతీతంగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతాం
- ప్రజాచైతన్యంతో డ్రగ్స్‌పై ఉక్కుపాదం
- విద్య, ఐటీశాఖల మంత్రి లోకేష్ ఉద్ఘాటన
- ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన మంత్రి




అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలపై నమ్మకాన్ని పెంపొందిస్తామని రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. ప్రైవేట్ స్కూల్స్, కాలేజీల టీచర్ల కంటే మరింత బాగా ప్రభుత్వ పాఠశాలల, కాలేజీల టీచర్లు పాఠాలు చెబుతారు.. కానీ ప్రతి ఏడాది ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య తగ్గిపోతోంది..దీనికి కారణం ప్రభుత్వ విద్యా వ్యవస్థపై నమ్మకం లేకపోవడమేనన్నారు. విజయవాడ పాయకాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం లాంఛనంగా ప్రారంభించిన మంత్రి లోకేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఇంటర్మీడియేట్ కాలేజీల్లో చదువుతున్న వారి సంఖ్య చాలా తక్కువగా ఉంది. ఎక్కువ శాతం ప్రైవేట్ కాలేజీల్లో చేరిపోతున్నారు. కొంత మంది చదువు మానేస్తున్నారు. దీనికి కారణం ప్రభుత్వ ఇంటర్మీడియేట్ కాలేజీల పై తల్లిదండ్రులకు నమ్మకం లేకపోవడమే. ఆ నమ్మకం కల్పించడమే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నాం. ఇంటర్ కాలేజీల బలోపేతానికి ముందు ప్రభుత్వ పాఠశాలలను ప్రక్షాళన చెయ్యాలి. అందుకే ఆంధ్రా మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందిస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పెంపొందించి, పూర్వ వైభవం తీసుకురావడం నా బాధ్యత. విద్యార్థులు, తల్లితండ్రులు, టీచర్లే నా బ్రాండ్ అంబాసిడర్లు. దాతలు, పూర్వవిద్యార్థులు, స్వచ్ఛందసంస్థలు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి పాఠశాలను, కాలేజీలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలి. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు, స్కూళ్లను తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానని మంత్రి లోకేష్ తెలిపారు.

## సంక్రాంతి పండుగ ముందే వచ్చినట్లుంది

ఇక్కడ కళాశాలలో వాతావరణం చూస్తుంటే సంక్రాంతి పండుగ వారం ముందే వచ్చిన్నట్టుగా ఉంది. విద్యా శాఖ మంత్రిగా నాకు ఒక కోరిక ఉంది. టెన్త్, ఇంటర్ రిజల్ట్స్ ఏప్రిల్‌లో వస్తాయి. రిజల్ట్స్ వచ్చిన వెంటనే ప్రైవేట్ స్కూల్స్, కాలేజీలు ఇచ్చే ర్యాంకుల ప్రకటనల మాదిరిగా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో చదువుతున్న పిల్లల ర్యాంకుల ప్రకటనలు వస్తే చూడాలని ఉంది. ఆ రోజు మా పిల్లలు సూపర్ అని నేను కాలర్ ఎగరేసి చెబుతా. ఈ ఛాలెంజ్‌ని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా స్వీకరించాలి. చదువు సమాజాన్ని మారుస్తుందని నేను బలంగా నమ్ముతాను. స్టూడెంట్ లైఫ్ అంటే నాకు చాలా ఇష్టం. మిమ్మల్ని చూస్తుంటే నా ఇంటర్ రోజులు గుర్తొస్తున్నాయి. ఆ రోజులు మళ్లీ రావు. ఫ్రెండ్స్‌తో ఎంజాయ్ చేయడంతోపాటు బాగా చదువుకోండి. విద్యార్థి దశలో ఇంటర్మీడియేట్ విద్య చాలా ముఖ్యమైంది. ఈ రోజుల్లో మినిమమ్ డిగ్రీ ఉంటే కానీ మంచి ఉద్యోగం దొరకదు. ప్రభుత్వ పాఠశాలలు, ఇంటర్మీడియేట్ లో చదివే విద్యార్థుల చదువులు మధ్యలో ఆగిపోకూడదు. ఉన్నత విద్య వరకూ కొనసాగాలి. ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనది. ఎంతో మంది జీవితాల్లో చీకటి తొలగించి వెలుగులు నింపుతారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పెద్దలను విద్యార్థులు గౌరవించాలని మంత్రి లోకేష్ ఉద్బోధించారు.

## నేను కూడా ఒకప్పుడు యావరేజి విద్యార్థినే

మంత్రివర్గ కూర్పు సమయంలో సీఎం అడిగితే విద్యాశాఖ మంత్రిగా కావాలని కోరుకున్నా. కష్టమైన శాఖ ఎందుకు అన్నారు, మార్పు తేవాలంటే అయిదేళ్లు చాలదు, పదేళ్లు పడుతుంది అన్నారు. చాలామంది మిత్రులు, సహచరులు.. పరిశ్రమలు, ఐటి వంటి శాఖలు తీసుకోమని సలహా ఇచ్చారు. కానీ విద్యాశాఖను సవాలుగా స్వీకరించి మార్పు కోసం పనిచేస్తున్నాను. నేను రాజకీయాల్లోకి వచ్చాక తొలిసారి ఎప్పుడూ గెలవని మంగళగిరి నియోజకవర్గంలో పోటీచేశా. 1985 తర్వాత టీడీపీ గెలవని మంగళగిరిలో తొలిసారి ఓడిపోయా. పట్టుదలతో పనిచేసి రెండో సారి పోటీచేసి రాష్ట్రంలో 3వ అతిపెద్ద మెజారిటీ సాధించాను. దేవుడి ప్రతిఒక్కరికీ పరీక్ష పెడతారు, జయించే శక్తి కూడా భగవంతుడే ఇస్తాడు. పరీక్షలో ఫెయిల్ అయితే ఆత్మహత్య చేసుకుంటున్నారు. సప్లిమెంట్ రాసుకొని పాస్ కావచ్చు. టెన్త్ వరకు నేను కూడా యావరేజి విద్యార్థినే. 10వ తరగతి పాసయ్యాక ఇప్పటి మంత్రి నారాయణను పిలచి నన్ను మెరుగ్గా తీర్చిదిద్దాలని చెబితే.. ఆయన నన్ను ఉదయం నుంచి రాత్రి వరకు చదివించి ఉత్తమంగా తీర్చిదిద్దారు. పట్టుదలతో విద్యార్థులు చదువు కొనసాగించి జీవితంలో ఉన్నతస్థానానికి చేరుకోవాలి. రాబోయే ఏప్రిల్ మీతోపాటు నాకు కూడా పరీక్ష లాంటిది. మెరుగైన ఫలితాలు సాధించి మంచిపేరు తీసుకురావాలని విద్యార్థులకు మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.

## ఇంటర్మీడియట్ పాఠ్యప్రణాళికలో సమూల మార్పులు

ఇంటర్మీడియట్ పాఠ్యప్రణాళికలో సమూల మార్పులు తెస్తున్నాం.ఇంటర్నల్ అసెస్‌మెంట్ పక్కాగా చేస్తున్నాం. ఎంసెట్, నీట్ మెటీరియల్ కూడా వచ్చే ఏడాది నుండి ఇస్తున్నాం. ఉత్తీర్ణతా శాతం పెంచడానికి కాలేజీల వేళలు గంటన్నర పెంచాం. విద్యార్థుల సామర్థ్యాలను బట్టి మూడు గ్రూపులుగా విభజించి ఒక కేర్ టేకర్‌ను ఏర్పాటు చేసి స్టడీ అవర్స్ పెడుతున్నాం. కృశ్చన్ బ్యాంక్స్ అందజేశాం. ఐఐటి మద్రాస్ సహకారంతో పైలెట్ ప్రాజెక్టు అమలుచేస్తున్నాం. 29 ఇంటర్మీడియేట్ కాలేజీల్లో మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీష్‌లో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నాం. క్రమం తప్పకుండా పేరెంట్ – టీచర్స్ మీటింగ్స్ ఏర్పాటు చేస్తున్నాం. టీచింగ్ క్వాలిటీ పెంచడానికి అకడమిక్ గైడెన్స్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. కాలేజీలకు మౌలిక వసతులు, అకడమిక్ పెర్ఫామెన్స్ ఆధారంగా ఫైవ్‌స్టార్ రేటింగ్ ఇస్తున్నాం విద్యార్థులు బాగా చదువుకొని ఉద్యోగం సాధిస్తే కుటుంబం పరిస్థితి మారిపోతుంది. మంచి భవిష్యత్తు ఉంటుందని మంత్రి లోకేష్ చెప్పారు.

## రాజకీయాలకు అతీతంగా విద్యావ్యవస్థ

విద్యా వ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచాలని నేను మొదటి నిర్ణయం తీసుకున్నాను. నేను మంత్రి అయిన వెంటనే రాజకీయ నాయకుల ఫొటోలు, రంగులు తీసేయాలని ఆదేశాలు జారీ చేసాను. స్కూల్స్‌లో ఒక్క జాబ్ మేళాలు తప్ప ఇతర ఏ కార్యక్రమాలు నిర్వహించకూడదని నిర్ణయం తీసుకున్నాను. రాజకీయ కార్యక్రమాలకు పిల్లల్ని తీసుకోని వెళ్ళకూడదు అని గట్టిగా చెప్పా. విద్యార్థులకు స్ఫూర్తి కలిగించేలా మన చరిత్రను, సంస్కృతిని గుర్తుచేసేలా విద్యారంగంలో విశేష సేవలందించిన వ్యక్తుల పేర్లను ప్రభుత్వ పథకాలకు పెట్టి వాటిని సమర్థవంతంగా ముందుకు తీసుకెళుతున్నాం. 1 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు రూ.944 కోట్లతో ఉచితంగా 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిట్స్' పంపిణీ చేశాం. 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం' కింద లక్షలాది మంది విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన, ఆయా ప్రాంతాల ఆహార అలవాట్లను గౌరవిస్తూ పౌష్టికాహారం అందిస్తున్నాం. టీచర్లు చదువు మాత్రమే చెప్పాలి. ఇతర పనులు, పనికిమాలిన యాప్స్ తొలగించాలని నిర్ణయం తీసుకున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

## పారదర్శకంగా మెగా డీఎస్సీ

అధికారంలోకి వచ్చిన వెంటనే 16,347పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాం. ఇటీవల టీచర్ ఎలిజబులిటీ టెస్ట్ (టెట్) కూడా నిర్వహించాం. ఈ క్రమంలో మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించబోతున్నాం. కేజీ టూ పీజీ పాఠ్యాంశాల్లో సమూల మార్పులు తెస్తున్నాం. చదువుతో పాటు నైతిక విలువలు చాలా ముఖ్యం. మహిళల్ని గౌరవించడం చిన్న వయస్సు నుండే నేర్పించాలి. అంతకంటే ముందు సమాజంలో మార్పు రావాలి. మహిళలను తక్కువచేసి మాట్లాడే పోకడలు పోవాలి. ఆడ, మగ సమానం అనే భావన కలిగేలా ప్రత్యేక పాఠాలు తీసుకొస్తాం. పిల్లల్లో నైతిక విలువలు పెంచడం కోసం నైతిక విలువల సలహాదారునిగా చాగంటి కోటేశ్వరరావుని నియమించాం. వారి మార్గనిర్దేశకత్వంలో ప్రత్యేక పాఠాలు రూపొందిస్తాం. లైఫ్ స్కిల్స్, సివిక్ అవేర్నెస్, ఆటలు, పాటలు నేర్పించాలని నిర్ణయం తీసుకున్నాం. విద్యార్థులు చదువుతో పాటు అన్ని విషయాల్లో నంబర్ 1 గా ఉండాలి అనేది మన లక్ష్యం. విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకోవడానికి డిజిటల్ ల్యాబ్స్ ఏర్పాటు చెయ్యబోతున్నాం. ఒకప్పుడు చంద్రబాబు విజన్ –2020 అంటే నవ్వుకున్నారు, ఈరోజు అదే నిజమైంది. ఇప్పుడు విజన్– 2047 తీసుకొచ్చారు. ఆ లక్ష్యానికి అనుగుణంగా పనిచేస్తున్నాం. ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రిగా టీసీఎల్, గూగుల్ వంటి ఐటీ కంపెనీలు, రాయలసీమకు ఎలక్ట్రానిక్స్ కంపెనీలు తెస్తున్నాం. ఆ కంపెనీల్లో పనిచేసేందుకు మానవవనరులు అవసరం. మీరంతా ఉద్యోగాలు కోరుకునేవారిగా కాకుండా, ఉద్యోగాలు ఇచ్చేలా తయారు కావాలి. ఎంటర్‌ప్రెన్యూర్స్‌ను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తోందని మంత్రి లోకేష్ చెప్పారు.

## లెర్నింగ్ అవుట్‌కమ్స్‌పై దృష్టి

విద్యార్థుల లెర్నింగ్ అవుట్‌కమ్స్‌పై దృష్టిపెట్టాం. అన్ని పాఠశాలలు, కాలేజీల్లో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యతనిస్తున్నాం. టేబుల్స్, లీక్ ప్రూఫ్ క్లాస్ రూమ్స్, తాగునీరు, మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న ప్రతి విద్యార్థి ఇంటర్మీడియట్‌లో ప్రభుత్వ కాలేజీల్లోనే చేరాలనేది నా కోరిక. ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్‌ను సమూలంగా ప్రక్షాళన చేస్తున్నాం. గత ప్రభుత్వం ఇంటర్మీడియేట్ విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్ ఇవ్వడం ఆపేసింది, మధ్యాహ్న భోజన పథకం ఆపేసింది. నేను మంత్రి అయ్యిన వెంటనే నిరుపేద కుటుంబాల పిల్లలు మన ప్రభుత్వ ఇంటర్మీడియేట్ కాలేజీల్లో చదువుతున్నారు.. కచ్చితంగా వారికి టెక్స్ట్ బుక్స్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసాను. సుమారుగా 30 కోట్లు ఖర్చు చేసి 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' స్టూడెంట్ కిట్స్ పంపిణీ చేశాం. ఇప్పుడు 475 ప్రభుత్వ ఇంటర్మీడియేట్ కాలేజీల్లో 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం' ప్రారంభిస్తున్నాం. ఈ కార్యక్రమం కోసం ప్రతి ఏడాది సుమారుగా 86 కోట్ల రూపాయిలు ఖర్చు చేస్తున్నాం. డ్రగ్స్ వల్ల కలిగే విపరిణామాలను వివరిస్తూ డ్రగ్స్ వద్దు బ్రో పేరుతో విస్తృతంగా ప్రచారం చేస్తున్నాం. డ్రగ్స్‌కు అలవాటుపడితే బతుకు దుర్భరంగా మారుతుంది. అనేక సందర్భాల్లో పిల్లలు తల్లిదండ్రులపై తిరగబడి దాడిచేస్తున్నారు. చంద్రగిరిలో పాదయాత్ర సమయంలో ఓ తల్లి తన బిడ్డ గంజాయికి బానిసైందని కన్నీళ్ల పర్యంతమైంది. అందుకే ప్రజా ప్రభుత్వం వచ్చాక ఈగల్ టాస్క్‌ఫోర్సు ఏర్పాటు చేశాం. డ్రగ్స్ రహిత సమాజం ఏర్పాటులో మీరంతా భాగస్వామ్యం కావాలి. ప్రజాచైతన్యంతో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతాం. డ్రగ్స్ వాడేవారిని వాటికి వ్యతిరేకంగా చైతన్యపర్చండి. డ్రగ్స్, గంజాయికి బానిసలుగా మారితే ఒక తరం మొత్తం నాశనం అయ్యే ప్రమాదం ఉంది. అందుకే డ్రగ్స్‌పై యుద్ధం చేస్తున్నామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరావు, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా, సర్వశిక్ష అభియాన్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, కలెక్టర్ లక్ష్మీషా, విజయవాడ పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబు, కళాశాల ప్రిన్సిపాల్ సివిఎస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం





























# ఇక్కడ యువతకు ఇక్కడే ఉద్యోగాలు

- రాష్ట్రంలో అవసరమైన ఎకోసిస్టమ్ తయారుచేస్తాం
- బ్రెయిన్ గెయిన్ చేసేలా చర్యలు తీసుకుంటున్నాం
- ఇంటర్‌లో మెరుగైన ఫలితాలకు ఐఐటీతో ఒప్పందం
- కళాశాలలు, వసతిగృహాల్లో పూర్తి సౌకర్యాలు కల్పిస్తాం
- నైతిక విలువల పెంపుపై చాగంటితో చైతన్యం తెస్తాం
- నేను ఆ ముగ్గురి నుంచే స్ఫూర్తి పొందాను..
- ఫిట్‌నెస్ కన్నా లక్ష్యసాధనకు సంకల్పం అవసరం
- అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు
- విద్యార్థుల ప్రశ్నలకు లోకేష్ ఆసక్తికర సమాధానాలు




అమరావతి(చైతన్యరథం): విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశా లలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవం సందర్భంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులతో ముఖాముఖి సమావేశమయ్యారు. వారు అడిగిన ప్రశ్నలకు ఆసక్తికరమైన సమాధానాలిచ్చారు. ఇతర రాష్ట్రాలు, దేశాల వైపు చూడకుండా యువత బ్రెయిన్ గెయిన్ చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం. ఇక్కడ చదు వుకున్న యువతకు ఇక్కడే ఉద్యోగాలు కల్పించేందుకు కృషిచేస్తున్నాం. అందుకు అవస రమైన ఎకోసిస్టమ్ క్రియేట్ చేస్తున్నాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా పనిచేస్తున్నాం. 2014-19లో ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణతో ముందుకు వెళ్లాం. అన్ని ప్రాంతాల అభివృద్ధి దిశగా పెద్దఎత్తున పరిశ్రమలు తెస్తున్నాం. ప్రఖ్యాత యూనివర్శిటీలు వస్తున్నాయి. ఇంటర్ కళాశాలల్లో మెరుగైన ఫలితాల సాధన కోసం నిపుణులతో శిక్షణ ఇప్పిస్తున్నాం. మద్రాస్ ఐఐటీతో ఒప్పందం జరిగింది. వసతిగృహాలు, ఇంటర్ కళాశాలల్లో ప్రైవేటుకు ధీటుగా సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వెల్లడించారు.

## వికేంద్రీకరణతో అభివృద్ధికి ప్రాధాన్యం



*ప్రశ్న: జక్రిరెడ్డి- ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలు, దేశాలకు వెళ్లకుండా విద్యార్థుల బ్రెయిన్ డ్రెయిన్ కాకుండా ఎటువంటి చర్యలు తీసుకుంటారు?*

**లోకేష్:** రాష్ట్రంలో ఏర్పాటుకు అవసరమైన ఎకోసిస్టమ్ క్రియేట్ చేస్తున్నాం. ఇక్కడ చదువుకున్న యువతకు ఇక్కడే ఉద్యోగాలు కల్పించేందుకు కృషిచేస్తున్నాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా పనిచేస్తున్నాం. యువత బ్రెయిన్ గెయిన్ చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం. 62 సంవత్సరాలు కలసికట్టుగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకున్నాం. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ తెచ్చేందుకు బాబు గారు ఎంతో కృషి చేశారు. 2014లో కట్టు బట్టలతో బయటకు వచ్చాం. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణతో ముందుకు వెళ్లాం. ఒక్క కియావల్ల అనంతపురం తలసరి ఆదాయంలో 3వ స్థానానికి చేరింది. చిత్తూరులో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు తెచ్చాం. ప్రకాశంలో బయో ఫ్యూయల్ రంగంలో పెట్టుబడులకు రిలయన్స్ ముందుకు వచ్చింది. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో రాజధాని ప్రాంతం అభివృద్ధి చెందుతోంది. ఉభయ గోదావరి ఆక్వా, డిఫెన్స్, పెట్రో కెమికల్స్, ఉత్తరాంధ్రలో కెమికల్, ఫార్మా, ఐటీ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు.

## కళాశాలలు వసతిగృహాల్లో సౌకర్యాలకు చర్యలు



*ప్రశ్న: షణ్ముక్- కళాశాలలో కాంపౌండ్ వాల్ లేకపోవడం వల్ల అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం. కాలేజీ సంరక్షణ ఇబ్బందిగా ఉంది. మీరు మా బంగారు భవిష్య త్తును నిర్మిస్తారని నమ్ముతున్నాం. కళాశాల పక్కనే బాలికల వసతిగృహం ఉంది. వరదల సమయంలో క్రిమికీటకాల వల్ల అక్కడి విద్యార్థినులు అనారోగ్యం బారిన పడుతున్నారు. మరోవైపు బాలుర హాస్టల్ కూడా ఉంది. ఆ భవనం కూడా శిథిలావస్థలో ఉంది. అక్కడి విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. మేము మీ స్థాయికి చేరుకునేలా సహకారం అందించండి?*

**లోకేష్:** మీరు నాకన్నా పెద్దస్థాయికి చేరాలన్నదే నా ఆకాంక్ష. ప్రధాని నరేంద్ర మోదీ, చంద్రబాబు నేతృత్వంలో భారత్‌లో అద్భుతమైన అవకాశాలు వస్తున్నాయి. పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. షణ్ముక్ కోరిన విధంగా తప్పనిసరిగా కాంపౌండ్ వాల్, హాస్టళ్ల మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలో సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ల మరమ్మతులు, అభివృద్ధికి రూ.5 వేల కోట్లు అవసరం. ఎలా సమీకరించాలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. కళాశాలలో వచ్చే విద్యాసంవత్సరం నాటికి అదనపు తరగతి గదులు, పెయింటింగ్స్, ప్లే గ్రౌండ్, ల్యాబ్స్, కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.

## ప్రైవేటుకు ధీటుగా తీర్చిదిద్దుతాం



*ప్రశ్న: మయూరి- సమాజంలో ప్రభుత్వ కళాశాల విద్యార్థులను చిన్నచూపు చూస్తున్నారు. ప్రైవేటు కళాశాలలతో సమానంగా చూడటానికి ఎటువంటి చర్యలు తీసుకుం టారు?*

**లోకేష్:** ప్రైవేటు రంగంలో జూనియర్ కళాశాలలు పిల్లలను విభజించి సబ్జెక్టు వారీ గా నిపుణులతో శిక్షణ ఇస్తున్నారు. ప్రభుత్వ కళాశాలల్లో కూడా క్వశ్చన్ బ్యాంకు, మోడల్ పేపర్ల విధానాన్ని తెస్తున్నాం. విద్యార్థుల పనితీరును తెలుసుకునేలా తల్లిదండ్రుల వాట్స ప్‌కు లింకు చేస్తాం. వివిధ సబ్జెక్టులలో పెర్ఫార్మెన్స్ సప్లిమెంటేషన్ కోసం ఐఐటీ మద్రాసు తో ఒప్పందం చేసుకున్నాం. పనిగంటలను గంటన్నర పెంచాం. కామన్ ఇన్ ఫ్రాస్టర్ కోసం ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే విద్యా సంవత్సరానికి ఇవన్నీ పూర్తిచేస్తాం.

## నాకు ఆ ముగ్గురూ ఆదర్శం...



*ప్రశ్న: ఎం.రాజేష్- యువగళంలో 3 వేలకు పైగా కి.మీ పాదయాత్ర చేశారు. మీ ఫిట్‌నెస్ గురించి తెలుసుకోవాలను కుంటున్నాం. మీకు స్ఫూర్తి ఎవరు?*

**లోకేష్:** ఫిట్‌నెస్ కన్నా సంకల్పం అవసరం. మార్పు కోసమే విద్యాశాఖను తీసుకు న్నాను. రోడ్ లెస్ ట్రావెల్ చేసి కష్టతరమైన రహదారిని సులభతరం చేసుకోవాలి. జీవి తంలో ఏదైనా సాధించాలనుకుంటే ఆ శక్తి మనకు వస్తుంది. నాకు ముగ్గురు వ్యక్తులు ఆదర్శం. లిక్వానియో సింగపూర్ ప్రధానిగా పనిచేశారు. మత్స్యకారులు ఉన్న చిన్న ప్రాం తాన్ని ఇప్పుడు అభివృద్ధి చెందిన దేశంగా తయారు చేశారు. మాజీ ప్రధాని వాజ్‌పేయి అందరి సమస్యల గురించి తెలుసుకుంటారు. మంచి ఐడియాలను ఇంప్లిమెంట్ చేస్తారు. చంద్రబాబు క్రమశిక్షణకు మారుపేరు. 75 ఏళ్ల వయసులో అందరికంటే స్పీడ్‌గా పని చేస్తారు. వారి ముగ్గురి నుంచే నేను స్ఫూర్తి పొందాను. మీరు కూడా ఉన్నతమైన వ్యక్తుల ను రాజకీయాలకు అతీతంగా ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లండి.

## ఉత్తీర్ణత శాతం పెరిగితే మరిన్ని సౌకర్యాలు




*ప్రశ్న: షేక్ రేష్మా, కె.నీలిమా, రమ్య-మా కళాశాలలో 8 సెక్షన్లు ఉంటే నాలుగు గదులు మాత్రమే ఉన్నాయి.. మరో 4 గదులు మంజూరు చేయండి? ల్యాబ్‌లు ఏర్పాటు చేయించండి? రాత్రిపూట ఇబ్బంది కలగకుండా కళాశాల వెలుపల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించండి?*

**లోకేష్:** క్లాస్ రూమ్స్, పెయింటింగ్, ప్రహరీ గోడలు, ల్యాబ్స్ ఏర్పాటుకు కృషిచేస్తా. పెయింటింగ్ వేయించడంతో పాటు మిగతా సౌకర్యాలు కల్పిస్తాం. కష్టపడి చదివి మంచి పేరు తీసుకురండి. ఉత్తీర్ణత శాతం పెరిగితే మరిన్ని సౌకర్యాలు కల్పిస్తా. పరీక్షలు పూర్త య్యాక అదనపు తరగతి గదులు, ఇతర సౌకర్యాలు కల్పిస్తాం. అలాగే ఆదివారానికల్లా సీసీ కెమెరాలు పెట్టించి పోలీసుశాఖకు అనుసంధానిస్తాం.

## నైతిక విలువల పెంపునకు చాగంటితో శిక్షణ



*ప్రశ్న: వైష్ణవి- చాగంటి కోటేశ్వరరావు ద్వారా నైతిక విలువల పెంపుదలకు ఎటు వంటి చర్యలు తీసుకోబోతున్నారు?*

**లోకేష్:** నేను ఇటీవల ఆయనను కలిశాను. పిల్లలకు ప్రత్యేకంగా ఒక బుక్ తయారు చేసి ఇవ్వాలని నిర్ణయించాం. ఏప్రిల్ నుంచి పూర్తిస్థాయిలో క్లస్టర్ యూనిట్‌గా నేరుగా పిల్లలతో సమావేశమై చైతన్య పర్చేందుకు ఆయన సంసిద్ధత వ్యక్తం చేశారు. సమాజంలో మార్పురావాలంటే ముందుగా మహిళలు మాట్లాడాలి. మహిళలను అవమానకరంగా మాట్లాడే కొన్ని పద్ధతుల్లో మార్పు రావాలి. మార్పు తమ నుంచి, ఫిల్మ్ స్టార్స్ నుంచి, సమాజం నుంచి రావాలి.

## డ్రగ్స్ బారిన పడకుండా టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు



*ప్రశ్న: పి.కేశవసాయి- యువతను డ్రగ్స్ నుంచి బయటకు తీసుకురావడానికి మార్గాలు చెప్పండి?*

మంత్రి సత్యకుమార్: విద్యార్థులంతా దుర్వ్యసనానికి దూరంగా ఉండాలి. ఎవరైనా డ్రగ్స్ బారిన పడితే టోల్ ఫ్రీ నెంబర్‌కు చెప్పండి. డీ ఎడిక్షన్ సెంటర్లు పెడుతున్నాం. యువతను డ్రగ్స్ బారిన పడకుండా టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశాం. మీరంతా దూరంగా ఉండటంతో పాటు మిత్రులు కూడా వాటి బారినపడకుండా కాపాడుకోవాలి.



## జగన్ గాలిలో కాకుండా, రోడ్లపైకి వచ్చి..

# మేం చేసిన మంచిపనులు చూడాలి

- వచ్చే విద్యాసంవత్సరం నుంచి తల్లికి వందనం
- మాది ప్రజాప్రభుత్వం, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం
- దేశ, విదేశాల్లో అధ్యయనం ద్వారా ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌కు రూట్ మ్యాప్
- రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్ స్పష్టీకరణ



అమరావతి (చైతన్యరథం): పద్ధతి ప్రకారం ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తున్నాం.. హామీ ఇవ్వని పథకాలను కూడా అమలు చేస్తున్నాం.. ఎవరూ అడగకుండానే ఇంటర్ విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నాం.. పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి గాలిలో కాకుండా రోడ్డుపైకి వచ్చి మేం చేస్తున్న మంచి పనులను చూడవచ్చని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చురకలు వేశారు. శనివారం విజయవాడ పాయకాపురం జూనియర్ కళాశాల ఆవరణలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన అనంతరం మంత్రి లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ... జగన్ ప్రజల్లోకి వచ్చి సమస్యలు తెలుసుకోవడంలో తప్పులేదు.. ఇప్పుడు రోడ్లు కూడా మంచివి వేశాం, ఆయన నిర్భయంగా రోడ్లపైకి రావచ్చునన్నారు. ఇంకా మేం చేయాల్సి చాలా ఉంది, అన్నీ చేస్తాం. జగన్ వచ్చి మేం అమలుచేస్తున్న మంచి కార్యక్రమాలు చూడాలని కోరుతున్నాం. రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. వైసీపీ మాదిరి మాది ప్రజా వ్యతిరేక ప్రభుత్వం కాదు. ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నాం. ప్రజాదర్బార్ ద్వారా సమస్యలు తెలుసుకుంటున్నాం. గత ప్రభుత్వ తప్పుల వల్ల రాష్ట్రం అప్పుల ఊబిలో చిక్కుకుంది. నెలకు రూ.4వేల కోట్ల వడ్డీ చెల్లించాల్సి వస్తోంది. దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.4వేల సామాజిక పెన్షన్ అందజేస్తున్నాం. గత ప్రభుత్వం మూసివేసిన అన్న క్యాంటీన్లు తెరిచాం. ఉచిత గ్యాస్ పథకాన్ని ఇప్పటికే అమలుచేస్తున్నామని మంత్రి లోకేష్ వివరించారు.

### ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మెరుగుపరుస్తాం

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మెరుగుదలకు కృషిచేస్తున్నాం. అంతర్జాతీయంగా టాప్ -100 వర్సిటీల్లో ఏపీ విశ్వవిద్యాలయాలను నిలపడానికి ప్రయత్నిస్తున్నాం. ఉన్నత విద్యావంతుడ్ని హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్‌గా నియమించాం, మిగతా విశ్వవిద్యాలయాలకు కూడా మంచి వీసీలను ఎంపికచేసే పనిలో సెర్చి కమిటీలు ఉన్నాయి. రాష్ట్రాన్ని నాలెడ్జి సొసైటీగా, నాలెడ్జి ఎకానమీగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నాం. ప్రభుత్వరంగంతోపాటు ప్రైవేటురంగంలో పలు ప్రఖ్యాత విద్యాసంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయి. యువగళం పాదయాత్రలో ఇంటర్ విద్యార్థులు నన్ను కలిసినపుడు వారి తల్లిదండ్రులకు ప్రైవేటు కాలేజీలకు పంపే ఆర్థిక స్థోమత లేకపోవటంతో పభుత్వ కాలేజీల్లో చేరుతున్నా మని చెప్పారు. ప్రభుత్వ కళాశాలల్లో ప్రైవేటుకు దీటుగా సౌకర్యాలు, కరిక్యులమ్ మెరుగు పర్చాలని వారు కోరారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడ్డాక ఆ దిశగా చర్యలు ప్రారంభించాం. జూనియర్ కాలేజీల్లో ఉచితంగా టెక్స్ట్ బుక్స్ ఇచ్చాం, తాజాగా మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించామని మంత్రి లోకేష్ చెప్పారు.

### ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌కు రూట్ మ్యాప్

నాలెడ్జి సొసైటీలో హెచ్ఆర్ విభాగం కీలక పాత్ర పోషిస్తుంది. అటువంటి శాఖకు మంత్రిగా తాను బాధ్యతలు చేపట్టడం అదృష్టంగా భావిస్తున్నాను. కేజీ నుంచి పీజీ వరకు విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు కృషిచేస్తున్నాం. ఇతర రాష్ట్రాలు, దేశాల్లో మెరుగైన విద్యా విధానాలపై అధ్యయనం చేస్తున్నాం. గతంలో మాదిరి ఏకపక్షంగా కాకుండా యూనియన్లతో చర్చిస్తున్నాం. వాస్తవంగా విద్యార్థులకు ఏం కావాలో తెలుసుకున్నాకే నిర్ణయాలు తీసుకుంటున్నాం. నేను స్వయంగా పాఠశాలలు, లైబ్రరీల ఆకస్మిక తనిఖీలకు వెళ్లి విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకున్నాను. ఏపీ మోడల్ స్కూల్ ఎడ్యుకేషన్‌కు రూట్ మ్యాప్ తయారైంది. హయ్యర్ ఎడ్యుకేషన్ కరిక్యులమ్ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నాం. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలను తీర్చిదిద్దే బాధ్యత నాది. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రైవేటుకు దీటుగా మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషిచేస్తున్నట్లు మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## వరల్డ్ ర్యాపిడ్ మహిళా ఛాంపియన్‌షిప్‌లో..

# హంపి విజయం తెలుగుజాతికి గర్వకారణం

- శాప్ ఛైర్మన్ రవినాయుడు అభినందనలు
- హంపిని కలిసి సత్కరించిన వైనం



అమరావతి (చైతన్యరథం): ప్రపంచ మహిళా ర్యాపిడ్ చెస్ విజేత, తెలుగుతేజం కోనేరు హంపిని మంగళగిరి నియోజకవర్గం కొలనుకొండలోని ఆమె నివాసంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. గత డిసెంబర్ 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకూ న్యూయార్క్‌లోని వాల్‌స్ట్రీట్‌లో జరిగిన వరల్డ్ ర్యాపిడ్ ఉమెన్ చెస్ ఛాంపియన్‌షిప్-2024లో కోనేరు హంపి ప్రపంచ విజేతగా నిలిచిన విషయం విదితమే. ఈ సందర్భంగా ఆమెను శాప్ ఛైర్మన్ కలిసి శాలువాతో సత్కరించి అభినందించారు. ప్రపంచ మహిళా చెస్ విజేతగా నిలిచి తెలుగుజాతి కీర్తిప్రతిష్టతలను ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపజేశారని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి యువతకు స్ఫూర్తినివ్వాలని కోరుతూ శాప్ తరుపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ హంపి విజయం ఆమె పట్టుదల, అంకితభావం, సంకల్పానికి నిదర్శనమని, ముఖ్యంగా యావత్ తెలుగుజాతికి గర్వకారణమని వెల్లడించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్పోర్ట్స్ పాలసీలను రవినాయుడు ఆమెకు వివరించారు. ఏపీ క్రీడాభివృద్ధికి సూచనలు, సలహాలు అందజేయాలని కోరారు. దీనిపై హంపి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే ఏపీ సీఎం చంద్రబాబునాయుడిని కలుస్తానని, ఏపీ క్రీడాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమానికి ముందు గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆమెకు ఏపీ స్పోర్ట్స్ అథారిటీ సిబ్బంది, క్రీడాకారులు ఘనస్వాగతం పలికారు.

## నేడు విశాఖకు మంత్రి లోకేష్

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఆదివారం విశాఖ వెళ్లనున్నారు. ఈ నెల 8న ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో విశాఖ కలక్టరేట్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులతో ఆదివారం ఉదయం నిర్వహించనున్న సమీక్షా సమావేశంలో లోకేష్ పాల్గొంటారు. మధ్యాహ్నం విశాఖ టీడీపీ కార్యాలయంలో పార్టీ నాయకులతో భేటీ అవుతారు.

## దటీజ్ డైనమిక్ మినిస్టర్ నారా లోకేష్!

### సమస్య చెప్పిన గంటల వ్యవధిలో సీసీ కెమెరాల ఏర్పాటు

అమరావతి (చైతన్యరథం): విజయవాడ పాయికాపురంలో శనివారం ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం సందర్భంగా రమ్య అనే సీనియర్ ఇంటర్ బైపీసీ విద్యార్థిని చెప్పిన సమస్యపై మంత్రి నారా లోకేష్ గంటల వ్యవధిలోనే స్పందించారు. కళాశాల వెలుపల రాత్రి వేళ ఇబ్బందులు లేకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ ను రమ్య కోరింది. వెనువెంటనే స్పందించిన లోకేష్ పాయకాపురం జూనియర్ కళాశాల ఎదుట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉన్నాయేమో కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిందిగా విజయవాడ సీపీ రాజశేఖర్ బాబును లోకేష్ ఆదేశించారు. డైనమిక్ మినిస్టర్ పనితీరు ఎలా ఉంటుందో చేతల్లో చూపించారు. చెప్పిన గంటల వ్యవధిలోనే సమస్య పరిష్కారం కావడంపై పాయకాపురం జూనియర్ కళాశాల విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# కడుపునింపి.. చదువు చెప్పి..

- డొక్కా సీతమ్మపేరిట మధ్యాహ్న భోజనం
- ఇంటర్ విద్యా వ్యవస్థకు సంక్షేమ శోభ
- అమ్మానాన్నలను మించి 'అన్న' సాయం
- మంత్రి లోకేష్‌కు ప్రశంసలు, కితాబులు
- అద్వితీయ పథకాన్ని తెచ్చిన కూటమి ప్రభుత్వం
- కాలేజీ పిల్లల కడుపు మాడ్చిన జగన్ సర్కారు

భవితకు పునాది వేయడంలో ఏ వ్యక్తికైనా ఇంటర్ విద్య అత్యంత కీలకం. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో పూర్తిగా భ్రష్టుపట్టిన ఇంటర్ విద్యా వ్యవస్థకు కొత్త జవసత్వాలు అందించేందుకు కూటమి సర్కారు వేగంగా అడుగులేస్తోంది.

పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంపు, బాలలకు పౌష్టికాహారం అందజేయాలన్న సత్సంకల్పంతో మొట్టమొదటి సారిగా నాటి తెలుగుదేశం ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చంద్రబాబు దార్శనికతతో ప్రారంభించిన ఈ కార్యక్రమం దేశానికి ప్రేరణగా నిలిచింది. పసిబిడ్డల నుంచి బడికెళ్లే పిల్లల వరకు పోషకాహార లోపం మరియు రక్తహీనతకు చెక్ పెట్టేందుకు చంద్రబాబు అనేక పథకాలను ప్రవేశపెట్టి, పేదల మనిషిగా తనదైన ముద్ర వేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, టీడీపీ హయాంలో విజయవంతంగా అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్ కళాశాలల్లో నిలిపివేసి, ఆ పథకానికి తూట్లు పొడిచి విద్యార్థులు ఆకలికి అలమటించేలా చేశాడు. అన్న క్యాంటీన్లు మూసేసి రాష్ట్రమంతటా పేదల కడుపుకొట్టి ప్రజలందరినీ ఆకలికి అలమటించేలా చేసి రాక్షసానందం పొందాడు.

భోజన నిర్వహణకు పైసా కేటాయించకుండా, నిర్వాహకులకు వేల కోట్ల బిల్లులు చెల్లించకుండా, వంట కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడం, పాల ఉత్పత్తుల సమాఖ్యకు రూ.130 కోట్ల బిల్లులు మరియు కోడిగుడ్లు సరఫరా చేసేవారికి రూ.110 కోట్ల బిల్లులను ఎగవేసి, చంద్రబాబు ఆశయాన్ని నిర్వీర్యం చేసిన చరిత్రహీనుడు జగన్‌రెడ్డి. రాష్ట్రవ్యాప్తంగా 88 వేలమందికి పైగా మధ్యాహ్న భోజన కార్మికులున్నారు. కరోనా సమయంలో పాఠశాలలు తెరవకపోయినా, విద్యార్థుల ఇళ్లకు వెళ్లి బియ్యం, గుడ్లు, చిక్కీ అందించిన ఈ కార్మికులకు కనీసం కనికరం చూపకుండా, వారి జీతాలను సకాలంలో చెల్లించకుండా క్షోభపెట్టిన కిరాతకుడు జగన్‌రెడ్డి. ప్రభుత్వ కార్యాలయాలకు రంగులు వేసేందుకు, బినామీ కాంట్రాక్టర్లకు ప్రజాధనం దోచిపెట్టేందుకు, నాడు-నేడు పేరిట దోపిడీ చేసేందుకు వేల కోట్ల ప్రభుత్వ సొమ్ము మంచినీళ్ల ప్రాయంగా వృథా చేశాడు. విద్యార్థులకు మామగా ప్రచారం చేసుకున్న జగన్‌రెడ్డికి విద్యార్థుల ఆకలి కేకలు వినిపించకపోవటం శోచనీయం.



### అమ్మలా అన్నం పెడుతున్న లోకేష్

రాష్ట్రంలో గత ఐదేళ్ల అస్తవ్యస్త పాలనలో దెబ్బతిన్న ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం నడుం బిగించింది. ప్రభుత్వ కళాశాలల్లో వసతులు మెరుగుపరుస్తూ.. మరోవైపు ప్రోగ్రెస్‌ను అంచనావేస్తూ సరికొత్తగా విద్యారంగాన్ని తీర్చిదిద్దుతోంది. మంత్రి లోకేష్ నాయకత్వంలో విద్యారంగ పటిష్టతకు చురుగ్గా అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 1,48,419 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నారు. 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 398 సమీపంలోని పాఠశాలలకు అనుసంధానమై ఉన్నాయి. అక్కడ భోజనాలను తయారు చేస్తారు. మిగిలిన 77 కళాశాలలకు కేంద్రీకృత వంటశాలలకు అనుసంధానించారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల మధ్యాహ్న భోజనం అమలుకు ఈ ఏడాది రూ.27.39 కోట్లు, వచ్చే ఏడాది నుంచి రూ.85.84 కోట్లు ఖర్చుచేయనున్నారు.

### పౌష్టికాలతో కూడిన మెనూ ఇలా..

| | | |
|---|---|---|
| సోమవారం | : | అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన కోడిగుడ్డు, చిక్కీ |
| మంగళవారం | : | అన్నం, గుడ్డుకూర, పప్పు, రసం, రాగిజావ. |
| బుధవారం | : | వెజ్ పలావ్, బంగాళదుంప కుర్మా, ఉడికించిన గుడ్డు, చిక్కీ. |
| గురువారం | : | అన్నం, సాంబారు, గుడ్డుకూర, రాగిజావ. |
| శుక్రవారం | : | పులిహోర, చట్నీ (గోంగూర, కూరగాయలు), ఉడికించిన గుడ్డు, చిక్కీ |
| శనివారం | : | అన్నం, కూరగాయల కూర, రసం, రాగిజావ, స్వీట్ పొంగల్. |

### శుభ్రతకు ప్రాధాన్యత

కూటమి ప్రభుత్వం ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని శుభ్రతకు కూడా అత్యంత ప్రాధాన్యతనిస్తోంది.. వంట సహాయకులు భోజానానికి ముందు వంటపాత్రలు, గిన్నెలు, గ్లాసులు శుభ్రపరచాలని, పిల్లలు భోజనం తిన్న తర్వాత గిన్నెలు, గ్లాసులు, భోజనశాలను శుభ్రపరచాలని, వంట నిర్వాహకులు వంట నిర్వహణకు ముందు స్నానం చేసి యూనిఫాం తప్పక ధరించి శుభ్రంగా ఉండాలని, వంట చేసే ప్రదేశం శుభ్రంగా ఉండాలని అధికారాలను ఆదేశించారు. అమ్మలా విద్యార్థులకు అన్నం అందిస్తూ, నాన్నలా వారి భవిష్యత్తుకు ప్రణాళికలు రూపొందించి, అన్నలా అభివృద్ధికి తోడ్పడుతున్న కూటమి ప్రభుత్వం తల్లిదండ్రుల నుండి విశేషమైన ప్రశంసలు అందుకుంటోంది.

# నిర్వాసితుల కంట సంక్రాంతులు!

- 'పోలవరం' పరిహారం విడుదల చేసిన కూటమి సర్కారు
- 10 వేల కుటుంబాలకు రూ.1000 కోట్లు విడుదల...
- మొత్తంగా రూ.1,620 కోట్లు నిర్వాసితులకు అందజేత
- పెండింగ్ నిధులు రూ.996 కోట్లు క్లియర్ చేసిన సీఎం చంద్రబాబు
- 2026 డిసెంబర్‌లోగా పోలవరం పూర్తికి షెడ్యూల్ ప్రకటించిన సర్కారు
- వైసీపీ హయాంలో నిర్వాసితులకు ఒక్క రూపాయీ అందించని జగన్‌రెడ్డి
- నిర్వాసిత గిరిజన భూములనే కాజేసిన వైసీపీ నేతలు

పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు సంక్రాంతి పండుగ ముందే వచ్చింది. ఎన్నోఏళ్లుగా పరిహారం కోసం ఎదురు చుస్తున్న నిర్వాసితులకు కొత్త సంవత్సరం కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దాదాపు 10వేల మంది నిర్వాసితులకు సీఎం చంద్రబాబు రూ.వెయ్యి కోట్లు నిధులు విడుదలచేశారు. గతంతో కలిపి మొత్తంగా రూ.1,620 కోట్లు వారి అకౌంట్లల్లో చంద్రబాబు ప్రభుత్వం జమ చేసింది. 2014నుంచి 2019 మధ్యకాలంలో నిర్వాసితుల కోసం చంద్రబాబు ప్రభుత్వం రూ.4,144 కోట్లు ఖర్చు చేసింది. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పోలవరం ఆర్అండ్ఆర్, భూసేకరణకు సంబం ధించి రూ.996కోట్ల పెండింగ్ నిధులను సైతం సీఎం చంద్రబాబు విడుదల చేశారు.

### చంద్రబాబు హయాంలో యజ్ఞంలా సాగిన ప్రాజెక్టు

2014 ఎన్నికల్లో తెలుగుదేశం గెలిచిన తరువాత ముంపు మండలాల సమస్య పరిష్కరించకుంటే ప్రాజెక్ట్ నిర్మించడం కష్టమని... పట్టుబట్టి ముంపు మండలాలపై కేంద్రం ఆర్డినెన్స్ తెచ్చేలా చేసిన తర్వాతే సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేశారు. పోలవరం నిర్మాణాన్ని ఒక యజ్ఞంలా చేపట్టి రేయింబవళ్లు రికార్డు స్థాయిలో 72 శాతం పనులను సీఎం చంద్రబాబు 2014 నుంచి 2019 మధ్యకాలంలో పూర్తిచేశారు. మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే 2021లో పోలవరం పూర్తై ఉండేది. ఒక్క రోజులో స్పిల్ ఛానల్‌లో 32,215 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు చేసి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సాధించింది బాబు సర్కారు. సాంకేతికంగా క్లిష్టమైన ప్రాజెక్టుపై ప్రతి సోమవారానికి పోలవారం నామకరణం చేసి సమీక్షలు, క్షేత్రస్థాయి పరిశీలనలు చేశారు. చంద్రబాబు హాయంలో రూ.11,537 కోట్లు ఖర్చు చేశారు. కొత్త రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా... నిధుల కొరత రానివ్వలేదు. చిక్కు ముడులు ఎన్ని ఉన్నా ఒక్కొక్కటి విప్పుకుంటూ పోలవరం ప్రాజెక్ట్ పనులు పరుగులు పెట్టించారు.

### గద్దెనెక్కగానే పోలవరం ఆపేసిన జగన్

కానీ 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ తన కిల్లింగ్ నేచర్‌తో పోలవరం ప్రాజెక్ట్‌ను చంపేశాడు. సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు సాయంత్రమే పోలవరం పనులు నిలిపివేస్తూ ఆదేశాలు ఇచ్చాడు. సైట్లో నిర్మాణ సంస్థ ఖాళీ చేయాల్సిందిగా జులై 29, 2019న నోటీసులు జారీ చేశారు. పోలవరం నిర్మాణంలో జాప్యం కారణంగా రైతులకు రూ.45,000 కోట్ల మేర పంట నష్టం వాటిల్లింది. సవరించిన రూ.55,548కోట్ల అంచనా వ్యయం మరో 33శాతం పెరిగింది. పోలరం నిర్వాసితులకు ఎకరాకు రూ.19 లక్షలు ఇస్తామని పాదయాత్రలో జగన్‌హామీ ఇచ్చాడు. తర్వాత రూ.10లక్షలు అన్నాడు. ఎకరానికి రూ.1.15 లక్షల పరిహారం ఇచ్చిన భూములకు మరల ఎకరానికి రూ.5 లక్షలు నిర్వాసితులకు ఇస్తామని మరో ప్రకటన చేశాడు. తీరా చూస్తే ఒక్క నిర్వాసితుడికీ చిల్లిగవ్వ కూడా జగన్‌రెడ్డి ఇవ్వలేదు. జగన్ హయాంలో పోలవరం పునరావాసం కింద రూ.1687 కోట్లు విడుదల చేసినా, అరకొరగా వినియోగించారు. గత జగన్ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులపై చూపిస్తున్న నిరంకుశత్వంపై ఎన్జీటీ ఆగ్రహం వ్యక్తం చేసింది.

### మాయమాటలు చెప్పి నిండా ముంచిన జగన్

పోలవరం నిర్వాసితులకు ఎకరాకు రూ.19 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి. ఐదేళ్ల కాలంలో ఒక్కరికీ పరిహారం ఇవ్వలేదు. సకల వసతులతో పునరావాస కాలనీలు నిర్మిస్తామని చెప్పి కొత్తగా ఒక్క ఇంటినీ నిర్మించలేదు. రివర్స్ టెండర్ల ద్వారా రూ.738 కోట్లు ఆదా అని ముందు గొప్పలు చెప్పి... తరువాత దొడ్డిదారిన ప్రాజెక్టు నిర్మాణ ఖర్చులను రూ.3 వేల కోట్ల మేర పెంచాడు. డయాఫ్రం వాల్ దెబ్బతినడానికి పూర్తిగా జగన్ ప్రభుత్వ అసమర్థతే కారణం. జగన్ హయంలో ఒక్క నిర్వాసితుడికీ తాను ప్రకటించిన పరిహారం అందలేదు. పోలవరం ముంపులో ఇప్పటికీ బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. పోలవరం భూసేకరణలో జగన్‌రెడ్డి అక్రమాలు పాల్పడ్డారు. కొండ పోరంబోకు భూములకు నకిలీ డిఫాం పట్టాలతో దొంగ లబ్దిదారులను సృష్టించి రూ.కోట్లు దోచాడు. పోలవరం భూసేకరణలో ఒక్క దేవీపట్నం మండలంలోనే 345 ఎకరాల వరకు ఇలా అక్రమ పట్టాల రూపేణా పరిహారం దారి మళ్లించారు. 2019 నుంచి 2024 మధ్య 45.72 కాంటూరు గ్రామాలకు పరిహారంపై కేంద్రంతో మాట్లాడతానని చెప్పిన అప్పటి ముఖ్యమంత్రి జగన్... సరిగ్గా సంవత్సరం తిరిగే సరికి పోలవరం కట్టేది నేను కాదు.. కేంద్రమే... మీకు పరిహారం ఇవ్వాల్సింది కేంద్రమే అంటూ నిర్వాసితులను నట్టేటముంచాడు. పోలవరం ప్రాజెక్టు వద్ద వైఎస్ఆర్ విగ్రహ నిర్మాణానికి రూ.248 కోట్లు ఖర్చు చేస్తామన్న జగన్ రెడ్డికి... నిర్వాసితులకు ఒక్క రూపాయి ఖర్చు చేయడానికి మనసు రాలేదు. జగన్‌రెడ్డి దుర్మార్గపు పాలనలో మేము ఉండలేమని 7 ముంపు మండలాలను తెలంగాణలో కలపాలని నిర్వాసితులు రోడ్డెక్కారంటే జగన్ పాలన అర్థం చేసుకోవచ్చు. రూ.550కోట్లు నిర్వాసితులకు ఇస్తున్నట్లు ప్రగల్భాలు పలికి నిధులు విడుదల చేయలేదు. గిరిజనుల పరిహారంలో కూడా రూ.100 కోట్లకు పైగా అవినీతికి పాల్పడ్డారని ఐఐటీ హైదరాబాద్ నివేదికలో పేర్కొంది. నిర్వాసితులకు వరదలు వస్తే సాయం కింద రూ.2,000 ఇచ్చి చేతులు దులుపుకున్నారు. పక్క రాష్ట్రం తెలంగాణ రూ.10,000 సాయం అందించింది. ఇలా పోలవరం ప్రాజెక్టుపై, భూ నిర్వాసితులపై వల్లమాలిన ప్రేమ చూపించి వారి నుంచి దండుకున్నాడే కానీ... జగన్ రెడ్డి ఐదేళ్ల కాలంలో వాళ్లకి చేసింది శూన్యమే.

### 2026 డిసెంబర్ నాటికి పోలవరం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జూన్ 17న ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరంలో పర్యటించారు. ప్రాజెక్ట్ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. దెబ్బతిన్న డయాఫ్రం వాల్ స్థానంలో కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి సంబంధించి ప్రణాళికలు రచించారు. అలాగే పోలవరం పెండింగ్ పనులకు సంబంధించిన నిధులు రూ.996 కోట్లు విడుదల చేశారు. విడుదల చేసిన ఏపీ బడ్జెట్‌లో నీటిపారుదల రంగానికి 16,700 కోట్లు ప్రకటించారు. మరోసారి డిసెంబర్ 15న పోలవరం సందర్శించి ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివిధ పనులు ఎప్పుడు ప్రారంభించేది... ఎప్పటికి పూర్తి చేసేది ఒక్క పక్కా ప్రణాళిక రచించి షెడ్యూల్ విడుదల చేశారు. కచ్చితంగా 2026 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు.

- ప్రవీణ్ బోయ, అనలిస్ట్

చైతన్యరథం

## పోలవరం నిర్మాణంతో పాటు..

# నిర్వాసితుల సంక్షేమమూ ముఖ్యమే

- వారికి పరిహారం చెల్లింపు ప్రథమ బాధ్యత
- ఆర్థిక ఇబ్బందులున్నా ఆపొద్దని సీఎం చంద్రబాబు ఆదేశాలు
- ఆ మేరకే నిర్వాసితుల ఖాతాల్లో నిధుల జమ
- గతంలో బాధ్యత లేకుండా వ్యవహరించిన జగన్
- ఆర్థిక మంత్రి పయ్యావుల స్పష్టీకరణ

అమరావతి (చైతన్యరథం): పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం ఎంత ముఖ్యమో.. నిర్వాసితుల సంక్షేమమూ అంతే ముఖ్యమని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. దీన్ని మొదటి నుంచి నమ్మి.. ఆచరణలో పెట్టే ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమేనన్నారు. విజయవాడలో శనివారం మీడియాతో మంత్రి పయ్యావుల మాట్లాడుతూ ఓవైపు పోలవరం నిర్మాణం చేపడుతూనే.. మరోవైపు పోలవరం నిర్వాసితుల సమస్యలను తీరుస్తున్నామని తెలిపారు. 2014-19 మధ్య కాలంలో పోలవరం నిర్మాణం ఎంత వేగంగా జరిగిందో.. అదే స్థాయిలో నిర్వాసితులకు పరిహారం అందచేశాం. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో వైసీపీ అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. మరింత ఎక్కువ పరిహారాన్ని అందిస్తామని బూటకపు హామీలతో నిర్వాసితులను నమ్మించింది. కానీ వైసీపీ ఐదేళ్ల పాలనలో ఒక్క పైసా కూడా విదల్చలేదు. పైగా డబ్బులు ఉంటే ఇవ్వనా.. కేంద్రం డబ్బులివ్వాలి.. వాళ్లేమో డబ్బులివ్వడం లేదు.. నేను డబ్బులు ప్రింట్ చేయలేను.. చేసే అధికారం నాకుంటే.. ప్రింట్ చేసి డబ్బులు ఇచ్చేసేవాడిని అంటూ నాడు ముఖ్యమంత్రి హోదాలో జగన్ మోహన్ రెడ్డి అత్యంత బాధ్యతారాహిత్యంతో మాట్లాడారు. దీన్ని నిర్వాసితులే కాదు.. రాష్ట్ర ప్రజలెవ్వరూ మరిచిపోలేదు. పోలవరం మా ప్రాధాన్యం కాదు..కాబట్టి నిర్వాసితులను గాలికి వదిలేసినా ఫర్వాలేదనే రీతిలో నాటి వైసీపీ ప్రభుత్వం నిర్దయగా వ్యవహరించింది. పైగా గద్దె దిగుతూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి.. ఖజానాను ఖాళీ చేసి వెళ్లిపోయింది. రాష్ట్రం ఆర్థికంగా పీకల్లోతు కష్టాల్లో ఉన్నా.. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం తిరిగి ప్రారంభించడమే కాకుండా.. నిర్లక్ష్యానికి గురైన నిర్వాసితులకు అండగా నిలవాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. బిల్లుల చెల్లింపులపై సీఎం చేపట్టిన సమీక్షలో ఆర్థిక శాఖ ప్రతిపాదనలపై చర్చించారు. అత్యవసర ఖర్చులు.. చెల్లింపులు ఏమున్నాయని అడిగారు. రైతులకు ధాన్యం కొనుగోళ్ల డబ్బులను ఎలాంటి జాప్యం లేకుండా చెల్లింపులు జరపాలనే పాలసీ పెట్టుకున్నామని.. అలాగే పోలవరం నిర్వాసితులకు ఇవ్వాల్సిన పరిహారం కూడా పెండింగులో ఉందనే విషయం ప్రస్తావనకు వచ్చింది. ఈ అంశం ప్రస్తావనకు రాగానే.. పోలవరం నిర్వాసితులకు సంబంధించి ఆర్థిక శాఖ వద్ద ఎన్ని బిల్లులు పెండింగులో ఉంటే.. అన్నింటినీ మంజూరు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. నిర్వాసితులకు నష్టం చేస్తూ.. వారికి న్యాయం చేయకుండా ప్రాజెక్టు కట్టడం సరైన పద్ధతి కాదని, ఇతర అవసరాలకు నిధుల పరంగా ఏమైనా ఇబ్బందులు వచ్చినా ఏదో రకంగా



సమకూర్చుకోవాలన్నారు. పోలవరం నిర్వాసితులకు, అందులోనూ 41.15 కాంటూరు పరిధిలోని నిర్వాసితులకు పరిహారం చెల్లింపులను అత్యంత ప్రాధాన్యతాంశంగా తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. రాష్ట్రం ఆర్థిక పరిస్థితి పూర్తి స్థాయిలో వెసులుబాటులోకి రాకున్నా.. మానవీయ కోణంలో సీఎం చంద్రబాబు ఆలోచించారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు త్వరలో వస్తాయని, అయినా వాటి కోసం ఆగొద్దని స్పష్టం చేశారు. కేంద్రం ఇచ్చే నిధుల కోసం ఎదురు చూస్తూ నిర్వాసితులను మరింత కాలం వేచి చూసేలా చేయడం సబబు కాదని సీఎం చెప్పారు. నిర్వాసితులకు ఇచ్చిన పరిహారం వివరాలను కూడా తనకు ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని.. అలాగే దీనికి సంబంధించిన వివరాలు కేంద్రానికి కూడా పంపాలని ఆదేశించారు. ప్రభుత్వం మారితే తమ తలరాతలు మారతాయని ప్రజలంతా భావించారని, పేదలు.. మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం పైనా.. తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయడం.. ప్రభుత్వ ప్రథమ బాధ్యత అనే కోణంలో ఆలోచించి పరిహారం చెల్లింపునకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారని మంత్రి పయ్యావుల తెలిపారు.

### రాష్ట్రానికి వరం పోలవరం

పోలవరం అంటే ఒక జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టు కాదు. పోలవరం అంటే రాయలసీమకు, ఉత్తరాంధ్రకు, ఈ రాష్ట్ర రైతాంగానికి వరం. పట్టిసీమ ప్రాజెక్టు కట్టకముందు రాయలసీమలో నీటి కోసం యుద్ధాలు జరిగేవి. తుంగభద్ర హై లెవెల్ కెనాల్‌లో నీళ్లు తక్కువ వస్తే... రెండు టీఎంసీల నీటిని కర్నూలు నుంచి మళ్లించి ఇవ్వాలంటూ అనంతపురం జిల్లా రైతులు ధర్నా చేసేవారు. కర్నూలు వాళ్లు ఇవ్వొద్దని ధర్నా చేసే పరిస్థితి ఉండేది. పట్టిసీమ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత రైతుల ఆందోళనలు తగ్గాయి. ఒక చిన్న ప్రాజెక్టు రాయలసీమ భూభాగంలోని అనేక మార్పులకు కారణమైంది. పోలవరం'పై సీఎం చంద్రబాబు ప్రధానంగా దృష్టిసారించారు. పోలవరం పూర్తిచేయడంతో పాటు బనకచర్ల వరకు నీళ్లు తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. బనకచర్ల ప్రాజెక్టు రాయలసీమ ఇరిగేషన్‌కు గుండెకాయ లాంటిది. అక్కడి నుంచే కర్నూలు, నంద్యాల, కడప, చిత్తూరు, అనంతపురం తదితర ప్రాంతాలకు నీరు చేరుతుంది. బనకచర్లకు నీటిని తీసుకెళ్లేందుకు నదుల అనుసంధాన ప్రాజెక్టను కూడా చేపట్టబోతున్నారు. అందుకే పోలవరం ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయబోతున్నారు. గత ఐదేళ్లలో పోలవరం పనులు ఆపిందెవరో జగన్ చెప్పాలని మంత్రి పయ్యావుల ప్రశ్నించారు.

# స్వర్ణాంధ్ర సాధనలో భాగస్వాములు కావాలి

- విద్యార్థులకు వైద్య, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ పిలుపు
- గత ప్రభుత్వంలో దైవాంశ సంభూతుల్లా అన్ని పథకాలకూ వారి పేర్లేనని వ్యంగ్యం




అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనా విధానానికి అనుగుణంగా విద్యార్థులంతా మెరుగైన ఫలితాలు సాధించి స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనలో భాగస్వాములు కావాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపు ఇచ్చారు. విజయవాడ పాయకాపురం జూనియర్ కళాశాలలో శనివారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలపై నేడు చిన్నచూపు ఉందన్నారు. దేశంలో ఇప్పటి ప్రధాని, సీఎంలు, న్యాయమూర్తులు ప్రభుత్వ స్కూళ్లలో చదివిన వారేనన్నారు. అయితే పలు కారణాలవల్ల ఆతర్వాత ప్రజలు ప్రైవేటు వైపు మళ్లారు, ప్రభుత్వ విద్యకు మళ్లీపూర్వవైభవం తెచ్చేందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ కృషిచేస్తున్నారు. రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమాన్ని ప్రారంభించి 34లక్షలమంది విద్యార్థుల ఆరోగ్య వివరాలను హెల్త్ కార్డుల్లో పొందుపరుస్తున్నాం. రక్తహీనత బారిన పడకుండా ఆర్‌కెఎస్‌కె కార్యక్రమాన్ని ప్రారంభించాం. జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం మొదటిసారిగా అమలుగా చేసున్నది ఏపీలో మాత్రమే. ఇందుకోసం ప్రభుత్వం రూ.86 కోట్లు ఖర్చుచేస్తోంది, ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషిచేస్తున్నాం. గత ప్రభుత్వంలో కోడిగుడ్ల సరఫరాలో ఎంతో అవినీతికి పాల్పడ్డారు. గుడ్లపై కూడా స్టాంపు వేసుకున్నారు. వారి పేర్లతో దీవెనలు, కానుకలని పేర్లు పెట్టుకున్నారు. వారి సొంత ఖజానానుంచి ఏమైనా ఇచ్చారా? ఇప్పుడు చంద్రబాబు, లోకేష్ వారి పేర్లు పెట్టుకున్నారా? బాధ్యత కలిగిన వారు కనుక ఆ పనులు చేయలేదు. తల్లిదండ్రులు, గురువు, దేవుడికి మాత్రమే దీవెనలు ఇచ్చే అర్హతలు ఉన్నాయి. తాము దైవాంశ సంభూతులమని ఎవరన్నా అనుకుంటే వారిని దూరంగా ఉంచండి.అటువంటి వ్యక్తులు,శక్తులకు దూరంగా పెట్టండి.రాష్ట్రంలో యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు స్కిల్ సెన్సస్ చేస్తున్నారు. మీ గురించి ఆలోచించే డైనమిక్ మంత్రి లోకేష్ ఉన్నారు. నైపుణ్య శిక్షణ ఇచ్చి, రాబోయే రోజుల్లో మీ కాళ్లపై మీరే నిలబడేలా కృషిచేస్తున్నారు.కేంద్ర ప్రభుత్వ నూతన విద్యా విధానం.. రాబోయే రోజుల్లో విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెస్తుంది. సంపద సృష్టిలో ఏరకంగా భాగస్వాములు కావచ్చో విద్యార్థులు ఆలోచించాలి. కుటుంబానికి, రాష్ట్రానికి, దేశానికి ఉపయోగపడేలా విద్యార్థులు తయారుకావాలని మంత్రి సత్యకుమార్ ఉద్బోధించారు.

### స్వర్ణాంధ్రసాధన విద్యార్థుల చేతుల్లోనే: ఎంపీ చిన్ని

విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ... మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి నివసించే ప్రాంతంలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించడం హర్షణీయం అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించారు. నేడు ఆయన మనవడు లోకేష్ ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించడం ఆనందంగా ఉంది. విద్యాశాఖలో అనూహ్య మార్పులు తెస్తున్న మంత్రి లోకేష్‌ు అభినందనలు. ప్రతి ఆరునెలలకు పేరెంట్-టీచర్ మీటింగ్ నిర్వహించడం వల్ల లోటుపాట్లు తెలుస్తాయి. స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించడం విద్యార్థుల చేతుల్లోనే ఉంది. ఎంత ఎదిగితే అంత ఒదిగి ఉండాలనే సూత్రాన్ని విద్యార్థులంతా లోకేష్‌ను చూసి నేర్చుకోవాలి. అమెరికా వెళ్లి గూగుల్, టెస్లా వంటి కంపెనీల చుట్టూ తిరిగారు. 20లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు. సీఎం చంద్రబాబు ఆశయానికి అనుగుణంగా మేమంతా కష్టపడతామని ఎంపీ శివనాథ్ స్పష్టం చేశారు.

### ప్రభుత్వ కళాశాలలకు మహర్దశ: ఎమ్మెల్యే బొండా

సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ...ప్రభుత్వ కళాశాలలకు మహర్దశ వస్తోందన్నారు. టెక్ట్స్ బుక్స్, నోట్‌బుక్స్ కూడా ఉచితంగా ఇస్తున్నారు. మీ భవిష్యత్తు కోసం డొక్కా సీతమ్మపేరుతో మధ్యాహ్న భోజనం ప్రారంభించారు.. మీ తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చడానికి కృషిచేయండి. ఈ ప్రభుత్వం మీకోసం పనిచేసే ప్రభుత్వం, చిన్నచిన్న కుటుంబాల నుంచి వచ్చిన మీరు ఉన్నత స్థితికి చేరుకోవడం, కుటుంబ స్థితగతులు మారడం చదువుకోవడం ద్వారా మాత్రమే సాధ్యం. పేదల విద్య కోసం ప్రభుత్వం వేలకోట్లు ఖర్చుచేస్తోందని బొండా ఉమ తెలిపారు

### రాష్ట్ర విద్యచరిత్రలో మైలురాయి

రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ మాట్లాడుతూ.... రాష్ట్ర విద్య చరిత్రలో ఇదొక మైలురాయి, ఈ ప్రయాణంలో నేను భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉంది. రాష్ట్రం నాలెడ్జి ఎకానమీకి కేంద్రం కావాలన్నది సీఎం చంద్రబాబు ఆలోచన. ఈ క్రమంలో విద్యావ్యవస్థ పాఠశాల, ఇంటర్మీడియట్, కళాశాల విద్య కీలక పాత్ర పోషిస్తాయి. విద్యాప్రమాణాలు మెరుగుదలకు విప్లవాత్మక మార్పులు తెస్తున్న మంత్రి లోకేష్‌కు ధన్యవాదాలు. ప్రభుత్వ కళాశాలలకు మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి, పేదవారే ఎక్కువగా వస్తారు. విద్యార్థిదశలో ఇంటర్మీడియట్ విద్య ముఖ్యమైన మెట్టు. ప్రైవేటు విద్యకు దీటుగా చేయాలనే ప్రయత్నంలో ఏమాత్రం ఆలోచించకుండా ఆర్థిక భారం ఉన్నా సీఎంతో మాట్లాడి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటర్మీడియట్ వ్యవస్థలో చాలా సవాళ్లు ఉన్నాయి. కొన్ని మార్పులు చేయడానికి కొంత సమయం పట్టవచ్చు. ఎన్‌రోల్ మెంట్, ఉత్తీర్ణత, మౌలిక వసతులు వంటి సమస్యలు ఉన్నాయి. రాబోయే రోజుల్లో వాటన్నింటినీ పరిష్కరిస్తాం. విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రులు గర్వించదగ్గ పౌరులుగా ఎదగాలని శశిధర్ ఆకాంక్షించారు.

# ప్రజావినతులకు పోటెత్తిన బాధితులు





- అర్జీలు స్వీకరించిన మంత్రి పొంగూరు నారాయణ
- సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఆదేశం

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం వివిధ సమ స్యలపై అర్జీదారులు పోటెత్తారు. ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో మంత్రి పొం గూరు నారాయణ, ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె సుబ్బారెడ్డి అర్జీలు స్వీకరించారు. అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఆదేశిం చారు.

– ప్రకాశం జిల్లా ఒంగోలు టౌన్‌కు చెందిన వాసంతి తన సమస్యను వివరిస్తూ తన పెద్ద నాన్న కొడుకు చనిపోగా తాను, తన భర్త ఇంటికి తాళం వేసి చూసేందుకు వెళ్లగా ఇంట్లో 2023 నవంబరు 16న దొంగలు పడి 25 సవర్ల బంగారం, 3 కిలో ల వెండి దోచుకెళ్లారని వివరించింది. అయితే టూటౌన్ పోలీసులు తమ చేత బల వంతంగా తక్కువ పోయినట్లు 25 సవర్లకు బదులు 10 సవర్ల బంగారం, 3 కిలోల వెండికి బదులు కిలో వెండి పోయినట్లు రాయించి సంతకాలు తీసుకున్నారని తెలిపిం ది. తమకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేసింది.

– తమకు పూర్వీకుల నుంచి వచ్చిన భూమి మరొకరి పేరుతో ఆన్‌లైన్ అయి పాస్ పుస్తకాలు వచ్చాయని.. దానిని సరిచేసి తమ పేరుపై ఆన్‌లైన్ చేయాలని పశ్చి మగోదావరి జిల్లా అత్తిలి మండలం పాలి గ్రామానికి చెందిన తుమ్మలపల్లి రాజేష్ వినతిపత్రం అందజేశాడు.

– పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని ప్రగతి హైస్కూల్, వృంథా మహిళా కాలేజ్‌లోకి సూర్యదేవర శ్రీనివాసరావు అనే వ్యక్తి తన అనుచరులతో అర్ధరాత్రి వెళ్లి తాళాలు పగులకొట్టి కాలేజీ బస్సులు, సీసీ కెమెరాలు, ఫర్నిచర్‌ను ధ్వంసం చేశాడని సత్తెనపల్లి మండలం నాగార్జునసాగర్‌కు చెందిన మక్కెన పద్మజ ఫిర్యాదు చేసింది. అంతేకాకుండా కంప్యూటర్లు, రికార్డులు స్వాధీనం చేసుకున్నాడని, ఈ ఘటనపై విచారణ జరిపించి దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.

– పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం నీలాద్రిపురం గ్రామానికి చెందిన జయవరకు వెంకటలక్ష్మి నివేదిత సమస్యను వివరిస్తూ తన బాబాయి మాటలు విని తన తండ్రి సన్యాసం తీసుకుని తన తల్లిని దూరం పెట్టాడని ఆవేదన వ్యక్తం చేసింది. తన చదువుకు, తన తల్లి జీవనాధారానికి ఎటువంటి సాయం చేయక పోగా తమనే బెదిరిస్తున్నారని ఫిర్యాదు చేసింది. దయచేసి తన తండ్రి నుంచి తనకు వారసత్వంగా రావాల్సిన ఆస్తిని ఇప్పించాల్సింగా విజ్ఞప్తి చేసింది.

– తన తల్లి ద్వారా తనకు సంక్రమించిన భూమికి వైసీపీ కార్యకర్తలు నకిలీ పత్రాలు సృష్టించి భూమిని కబ్జా చేశారని ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం పి.రాజవరం గ్రామానికి చెందిన లక్కం సాని రామలక్ష్మి ఫిర్యాదు చేసింది. దయచేసి తమ భూమిని కబ్జా నుంచి విడిపించి న్యాయం చేయాలని వినతిపత్రం అందజేసింది.

# వైసీపీ భూ కబ్జాల నుంచి విముక్తి కల్పిస్తాం

- ఐదేళ్లలో వారి అరాచకాలకు అంతే లేదు
- రైతుల పొలాలను అన్యాయంగా లాక్కున్నారు
- రాష్ట్రవ్యాప్తంగా 13 లక్షల ఎకరాల పైనే కబ్జా
- వైవీ, విజయసాయి, సజ్జల దందాలు నిజం
- 45 రోజుల్లో స్వాధీనం చేయకుంటే చర్యలు
- టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం

మంగళగిరి(చైతన్యరథం): గత జగన్‌రెడ్డి పాలనలో రైతుల భూములను లాక్కుని వైసీపీ ప్రభుత్వం ఇబ్బంది పెట్టిందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం చౌదరి ధ్వజమెత్తారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 22ఏ నిషేధ జాబితా నుంచి 1.88 కోట్ల ఎకరాల భూములకు విముక్తి కలిగించడం కూటమి ప్రభుత్వం తీసుకున్న సంచలనాత్మక నిర్ణయంగా అభివర్ణించారు. 22ఏ జాబితా నుంచి విముక్తి కల్పించడంతో పేదల్లో హర్షాతిరేకాలు వ్యక్త మవుతున్నాయన్నారు. పేదలకు భూమి మీద హక్కు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమైతే...వారి భూములను కబ్జా చేయ డమే వైసీపీ నేతల లక్ష్యమని మండిపడ్డారు.

వైసీపీ పాలనలో నచ్చిన భూమిని 13 లక్షల ఎకరాలు కబ్జా చేశారు. విశాఖలో విజయసాయిరెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి అడ్డగోలు గా భూములను దోచేశారు. సజ్జల రామకృష్ణారెడ్డి కడపలో 52 ఎకరాలు దోచుకున్నా డు. గత ఐదేళ్లలో వైసీపీ నేతలు స్మశానాలను కూడా వదల్లేదు. వైసీపీ నేతల భూ దోపిడీలను కూటమి ప్రభుత్వం వెలికితీస్తోంది. రెవెన్యూ సదస్సులలో వైసీపీ నేతల దోపిడీలు ఒక్కొక్కటిగా బయటికొస్తున్నాయి. రానున్న 45 రోజుల్లో వైసీపీ నేతలు దోచుకున్న భూములను స్వాధీనం చేయకుంటే కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.



### భూ కబ్జాలు అక్షర సత్యం

వైసీపీ హయాంలో నాయకులకు నచ్చిన భూమి వారి సొంతం చేయకుంటే ఖతం చేయడానికి కూడా వెనకాడేవారు కాదు. కడప జిల్లాలో సజ్జల 52 ఎకరాల భూమి కబ్జా చేసిన మాట అక్షరాల సత్యం. విశాఖలో విజయ సాయిరెడ్డి, వై.వి.సుబ్బారెడ్డిలు భూ బకాసురుల అవతారమెత్తి ఎక్కడ ఖాళీ జాగా కనిపించినా అక్కడ వాలిపోయే వారు. వైసీపీ హయాంలో భూ కబ్జాదారులు జనాన్ని ఊపిరాడనివ్వకుండా చేసే వారు. కొడుకును కోల్పోయిన తండ్రిలా భూములు కోల్పోయిన రైతులు, బాధితులు విలవిలలాడారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే ఎవరి భూములు వారికి వచ్చేలా ల్యాండ్ టైట్లింగ్ యాక్టును రద్దు చేసి అందరి మన్ననలు పొందారు. భూ బకాసురుల కబంద హస్తాల నుంచి పేదల భూములకు విముక్తి కలిగించాలని కూటమి ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకుంది. వైసీపీ నాయకుల అన్యాయాలు, అక్రమాలు, దౌర్జన్యాలు ఈ ప్రభుత్వంలో సాగటం లేదు. రెవెన్యూ సదస్సులు నిర్వహించి వాటిని విజయవంతం చేయడంతో ప్రజల్లో హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయన్నారు. డిసెంబర్ 5 నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించగా 2 లక్షలకు పైగా భూ సమస్యలపై అర్జీలొచ్చాయం టే వైసీపీ భూ దందాలు ఏ విధంగా సాగాయో అర్థమవుతోందని తెలిపారు.

### ఐదేళ్ల అరాచకాలకు ముగింపు

వైసీపీ గత ఐదేళ్ల పాలనలో రైతుల భూములు లాక్కోవడమే కాకుండా వారిపై పోలీసుస్టేషన్లలో కేసులు పెట్టి వేధించారు. భూములు కోల్పోయిన రైతులు విలవిల లాడారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రలో తొలి అడుగు నుంచి చివరి అడుగు వేసే వరకు ప్రతి గ్రామంలో పదుల సంఖ్యలో వైసీపీ నాయకుల భూ కబ్జాల గురించి వినతులు వచ్చేవి. తమ భూములు కబ్జా చేశారని, తమపై కేసులు పెట్టి జైళ్లకు పంపించారని అనేక ఫిర్యాదులు వచ్చేవి. చంద్రబాబు ఏ జిల్లా పర్యటనకు వెళ్లినా ఇలాగే మొరపెట్టుకునే వారు. వైసీపీ నాయకులు దేవాదాయ భూములను కూడా వదలలేదు. దళిత బడుగు, బలహీనవర్గాల భూములను వదలలేదు. సామాన్యు ల ఇళ్లపై కూడా కన్నేశారు. విచారించి న్యాయబద్ధంగా ఎవరి భూములు వారికి వచ్చేలా చేస్తామని నారా లోకేష్, చంద్రబాబు ఎన్నికలకు ముందు చెప్పారు. చెప్పిన విధంగానే ల్యాండ్ టైట్లింగ్ యాక్టును రద్దు చేసి రైతులకు ఉపశమనం కలిగించారు. కూటమి ప్రభుత్వాన్ని, ఇందుకు చంద్రబాబును అభినందిస్తూ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. డిసెంబర్ 5 నుంచి జరిగిన రెవెన్యూ సదస్సుల్లో 2 లక్షలకు పైగా భూ కబ్జాలపై అర్జీలొచ్చాయంటే వారి నిర్వాకం అర్థమవుతోంది. వైసీపీ హయాంలో గ్రామానికొక భూ కబ్జాదారుడు ఉండే వాడు. మండలానికొక భూ బకాసురుడు ఉద్భవించాడు. నియోజక వర్గానికొక దగా కోరు తయారయ్యాడు. ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం హర్షదాయకం. రానున్న 45 రోజుల్లో కబ్జా చేసిన భూములను స్వాధీనం చేయకుంటే వారికి శిక్ష తప్పదని స్పష్టం చేశారు.

### చంద్రగిరి 'బీసీ' విద్యార్థినులకు

# మెరుగైన వైద్యం

**- తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్‌కు మంత్రి సవిత ఆదేశం**



అమరావతి (చైతన్యరథం): తిరుపతి జిల్లా చంద్రగిరి ఇంటిగ్రేటెడ్ బాలిక హాస్టల్ విద్యార్థినులకు అస్వస్థతపై బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత ఆరా తీశారు. విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌ను ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. 27 మంది చంద్రగిరి ఇంటిగ్రేటెడ్ బాలిక హాస్టల్ విద్యార్థినులు వాంతులతో అస్వస్థతకు గురయ్యారు. వారిలో 18 బీసీ విద్యార్థినులు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే కలెక్టర్ వెంకటేశ్వర్ తో మంత్రి సవిత ఫోన్‌లో మాట్లాడారు. అస్వస్థతకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు మెరుగైన వైద్యసేవలందించాలని ఆదేశించారు. అస్వస్థతకు గురైన విద్యార్థినుల ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. హాస్టల్‌లో మిగిలిన విద్యార్థినులంతా క్షేమంగా ఉన్నారని మంత్రికి కలెక్టర్ వివరించారు. అస్వస్థతకు గురైన విద్యార్థినులను వైద్యుల పర్యవేక్షణలోనే ఉంచాలన్న మంత్రి.. హాస్టల్‌లో వైద్య శిబిరం నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమాచారమందించాలని రాష్ట్ర బీసీ వెల్ఫేర్ డైరెక్టర్ ను మంత్రి సవిత ఆదేశించారు.

# ప్రభుత్వ విద్య బలోపేతానికి విప్లవాత్మక మార్పులు

- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ కళాశాలల అభివృద్ధి
- మంత్రి పార్థసారథి స్పష్టీకరణ
- ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన మంత్రి



నూజివీడు (చైతన్యరథం): ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. శనివారం ఏలూరు జిల్లా నూజివీడు ముదుపల్లి తాతయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి పార్థసారథి ప్రారంభించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.28 కోట్ల రూపాయలను, వచ్చే ఆర్థిక విద్యా సంవత్సరం నుండి 86 కోట్ల రూపాయలను ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం ఖర్చు చేయనుందన్నారు. విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రైవేటు విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలను అభివృద్ధి చేస్తోందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుంటూ మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. బాగా చదువుకొని మంచి ఉద్యోగాలు పొంది తద్వారా తమ కుటుంబాలను బాగా చూసుకోవాలన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల హాజరుశాతం, ఫలితాల మెరుగుదలకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 1,48,419 మంది ఇంటర్మీడియేట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఏలూరు జిల్లాలో 19 జూనియర్ కళాశాలల్లో 3,734 మంది విద్యార్థులు ఉన్నారని వారిలో నూజివీడు జూనియర్ కళాశాలలో 410 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలను దిద్దిదిద్దేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. ఈ ఏడాది రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఏపీ మోడల్ స్కూళ్లు, కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, హైస్కూల్స్ ప్లస్ స్కూళ్లలో విద్యనభ్యసిస్తున్న 2 లక్షల మందికి పైగా ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేసిందన్నారు. బోధనా విధానాన్ని మెరుగుపర్చేందుకు జిల్లా, రీజనల్ స్థాయిలో అకడమిక్, గైడెన్స్ అండ్ మోనిటరింగ్ సెల్ ను ఏర్పాటు చేశారన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుండి ఎంసెట్, నీట్ పరీక్షల మెటీరియల్, ప్రాక్టికల్ రికార్డులు, పుస్తకాలు, ఇంటర్ విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను విద్యార్థులకు అందజేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా మనబడి-మన భవిష్యత్ పథకం కింద రాష్ట్రంలో 447 కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.307.76 కోట్ల అంచనాలతో పనులను ప్రతిపాదించగా ఇందుకోసం ఇప్పటివరకు రూ. 169.69 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి పూర్తిస్థాయి సంస్కరణలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రానున్నదన్నారు.

విద్యతోపాటు అనేక అభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వం చేపట్టిందన్నారు. రానున్న సంక్రాంతి నాటికి గుంతలు లేని ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు రోడ్ల మరమ్మత్తు పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయన్నారు. అదే విధంగా అధికారంలోకి రాగానే పోలవరం ప్రాజెక్టును సందర్శించి నిర్వాసితులకు న్యాయం చేస్తామని చెప్పి నేడు ఆ మాటను ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబెట్టుకున్నారన్నారు. ఈ మేరకు సంక్రాంతి కానుకగా 10వేల మంది పోలవరం నిర్వాసితులకు పరిహారంగా ఒకేరోజు రూ.815కోట్లు చెల్లించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో డివిఇవో బి. ప్రభాకరరావు, కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ విద్యార్థులకు
# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

- 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 1,48,149 మంది విద్యార్థులకు పౌష్టికాహారం
- సీఎస్ విజయానంద్ వెల్లడి



కర్నూలు (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 1,48,149 మంది విద్యార్థులకు 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' అమలు చేస్తూ ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారం అందచేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె.విజయానంద్ తెలిపారు. కర్నూలు బి.క్యాంపు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం సీఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియేట్ విద్యార్థులకు ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' కార్యక్రమంలో తాను భాగస్వామి అవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 10 వ తరగతి వరకు అమలు చేసిందన్నారు. ఇకనుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఈ పథకం అమలు అవుతోందన్నారు..ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.28 కోట్ల రూపాయలను, వచ్చే ఆర్థిక విద్యా సంవత్సరం నుండి 86 కోట్ల రూపాయలను ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం ఖర్చు చేయనుందన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుకునే 1,63,750 మంది విద్యార్థినీ, విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర విద్యాశాఖా మంత్రి లోకేష్ ఈ పథకానికి శ్రీకారం చుట్టారని సీఎస్ తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా మేధో శక్తి, శారీరక బలంతో పాటు మానసిక వికాసం కలిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. కర్నూలు జిల్లాలో ఉన్న 23 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 8678 మంది విద్యార్థినీ,విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందుతున్నారన్నారు. రాష్ట్రంలో 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు గాను 398 జూనియర్ కళాశాలలు మధ్యాహ్న భోజనం అమలవుతున్న ప్రభుత్వ పాఠశాలలతో అనుసంధానమై ఉన్నందున ఎలాంటి ఇబ్బంది లేకుండా అక్కడే నాణ్యత కలిగిన భోజనాన్ని తయారు చేసి సరైన సమయానికి పంపిస్తారన్నారు. మిగిలిన 77 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకున్నామన్నారు.

మధ్యాహ్న భోజనం మెనూ కూడా ప్రతిరోజు ఒకటే కాకుండా, రోజు కొక విధంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. సోమవారం- కూరగాయల పలావ్, కోడిగుడ్డుకూర, వేరుశనగ బెల్లం చిక్కి, మంగళవారం- పులిహోర, దొండకాయ పచ్చడి, ఉడికించిన కోడిగుడ్డు, రాగిజావ, బుధవారం-కూరగాయల అన్నం, ఆలూ కుర్మా, ఉడికించిన కోడిగుడ్డు, వేరుశనగ బెల్లం చిక్కి , గురువారం - సాంబార్ బాత్/లెమన్ రైస్, టమోట పచ్చడి, ఉడికించిన కోడిగుడ్డు, శుక్రవారం-అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన కోడిగుడ్డు, వేరుశనగ బెల్లం చిక్కి, శనివారం-ఆకుకూర అన్నం, పప్పుచారు, రాగిజావ, స్వీట్ పొంగల్ .. ఈ విధంగా ప్రోటీన్, ఫైబర్, కార్బోహైడ్రేట్‌లతో సమతుల ఆహారం ఉండే విధంగా మెనూ ఉందని సీఎస్ వివరించారు..

రాష్ట్రం, దేశం గర్వించదగ్గ మంచి పౌరులుగా, మంచి మేధావులుగా, అన్ని రంగాల్లో కూడా విశేష ప్రతిభను చూపించి ఈ కళాశాలకు మంచి పేరు తీసుకొని రావాలని విద్యార్థులను సీఎస్ ఆశీర్వదించారు..

### విద్యార్థులతో సహపంక్తి భోజనం

మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం విద్యార్థులతో కలిసి సీఎస్ సహపంక్తి భోజనం చేసారు. సీఎస్ తో పాటు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి విద్యార్థులతో కలిసి స్వీట్ పొంగల్, అన్నం, పప్పుచారుతో కూడిన భోజనాన్ని స్వీకరించారు..

## రాష్ట్రానికి చెందిన బీహెచ్ఎస్‌పీఎల్‌కు..
# దేశంలోనే అరుదైన గౌరవం

- అంకితభావంతో వైద్యసేవలకు ఎన్ఏబీఎల్ గుర్తింపు
- ఛత్తీస్‌గఢ్‌లో 45 లక్షల మందికి వైద్యసేవలు
- మొదటిసారిగా ఎన్ఏబీఎల్ ధృవీకరణ పొందిన ఆరోగ్యరంగ సంస్థగా ఘనత

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌కి చెందిన భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (బీహెచ్ఎస్‌పీఎల్) సంస్థకు దేశంలోనే అరుదైన గౌరవం దక్కింది. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, ఆ రాష్ట్ర అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎస్‌యూడీఏ) భాగస్వామ్యంతో, ఛత్తీస్‌గఢ్ పట్టణ మురికి వాడల్లో నివసించే 45 లక్షల మందికి 41 రకాల ల్యాబ్, డయాగ్నస్టిక్ పరీక్షలతో కూడిన సేవలను బీహెచ్ఎస్‌పీఎల్ అందిస్తోంది. ఈ సేవలకు 94మొబైల్ మెడికల్ యూనిట్లను బీహెచ్ఎస్‌పీఎల్ వినియోగిస్తోంది. ఈ విశిష్టమైన సేవలకుగాను ఆరోగ్యరంగ సంస్థల్లో దేశంలోనే మొట్ట మొదటి సారిగా ఎన్ఏబీఎల్ (నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ లాబొరేటరీస్) ధృవీకరణ పొందింది.

బీహెచ్ఎస్‌పీఎల్ సంస్థకు ఆరోగ్య సంరక్షణ సేవల నిర్వహణ, ఆసుపత్రుల నిర్వహణ, టెలిమెడిసిన్, ఫార్మసీ నిర్వహణ, సరఫరా, అంబులెటరీ కేర్ సేవల్లో విశేష అనుభవం ఉంది. పారిశ్రామిక సంస్థలు, ప్రభుత్వ సంస్థల భాగస్వామ్యంతో నగరాలు, గ్రామాలు, గిరిజన ప్రాంతాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉత్తమ వైద్య సేవలను అందిస్తోంది.

### ఎన్ఏబీఎల్ గుర్తింపు ప్రాముఖ్యత

ఎన్ఏబీఎల్ భారతదేశంలోని లేబొరేటరీలకు అధీకృత గుర్తింపు (అక్రిడిటేషన్) అందించే ప్రతిష్ఠాత్మక సంస్థ. ఐఎస్ఓ/ఐఈసీ 17025, ఐఎస్ఓ 15189, ఐఎస్ఓ/ఐఈసీ 17043 వంటి అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా లేబొరేటరీలు ఎన్ఏబీఎల్ అధీకృత గుర్తింపును పొందుతాయి. ఎన్ఏబీఎల్ అక్రిడిటేషన్ పొందిన లేబొరేటరీలు అంతర్జాతీయ ప్రమాణాలను అనుసరిస్తూ కచ్చితమైన ఫలితాలను అందించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి.

దేశంలోనే అగ్రగామి ఎన్ఏబీఎల్ గుర్తింపుతో భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నమ్మకం, పారదర్శకత, నాణ్యతతో కూడిన వైద్య సేవలు అందించడంలో మరింతగా ముందడుగు వేయనుంది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని మురికివాడల ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడంలో ఎన్ఏబీఎల్ గుర్తింపు ద్వారా ఈ సంస్థ ప్రయాణం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. భవిష్యత్‌లోనూ ప్రజారోగ్య పరిరక్షణలో భాగస్వామ్యం అవుతూ,అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నత స్థాయి వైద్య సేవలను అందిస్తూ అంకితభావంతో బీహెచ్ఎస్‌పీఎల్ ముందుకు సాగాలని పలువురు ఆశిస్తున్నారు.


National Accreditation Board for Testing and Calibration Laboratories
CERTIFICATE OF ACCREDITATION
BAVYA HEALTH SERVICES PRIVATE LIMITED, DEPT. OF HAEMATOLOGY (MOBILE MEDICAL UNIT-MC2FCGRTOLJ471395)
has been assessed and accredited in accordance with the standard
ISO 15189:2022
"Medical laboratories - Requirements for quality and competence"
in the field of
Medical Testing
Signed for and on behalf of NABL
Chief Executive Officer

# ఆరోగ్యవంతమైన సమాజంలో విద్యార్థి దశే కీలకం

## కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



శ్రీకాకుళం, (*చైతన్యరథం*) : ప్రాధాన్యతను గుర్తించి ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైతం మధ్యాహ్న భోజనం అందించి పోషకాహారం అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన అద్భుతమైన కార్యక్రమం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం అనికేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కళాశాలల్లో ప్రారంభమవుతున్న ఈ కార్యక్రమాన్ని శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం బారువ ప్రభుత్వ కళాశాలలో ఎమ్మెల్యే బెందాళం అశోక్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ గారితో కలిసి ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వారి ఆలోచనలను తెలుసుకున్నారు.

### శృంగవరపుకోటలో...



శృంగవరపుకోట : రాష్ట్రంలో గత అయిదేళ్ల అస్తవ్యస్త పాలనలో దెబ్బతిన్న ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసేందుకు విద్య ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ నిర్మాణాత్మక చర్యలుకు శ్రీకారం చుట్టారని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి తెలిపారు. రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో నేటి నుంచి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు కానునందని తెలిపారు. శనివారం శృంగవరపుకోట నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ వబ్బిన సత్య నారాయణతో కలిసి ఎస్.కోట పట్టణ కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాకంగా తీసుకున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 475 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివే 1.48లక్షల మందికి ఈ పథకంతో లబ్ది చేకూరనుందని, దాదాపు 400 కాలేజీలను సమీపంలోని స్కూళ్లకు, మిగతా వాటిని సెంట్రలైజ్డ్ కిచెన్ లకు అటాచ్ చేయగా అక్కడ భోజనం తయారు చేసి కాలేజీలకు పంపనున్నారని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల మధ్యాహ్న భోజనం అమలకు ఈ ఏడాది రూ.27.39 కోట్లు ఖర్చు చేయనుందని తెలిపారు. మంత్రి లోకేష్ ప్రైవేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలను పిచ్చిది ఎందుకో చేపట్టిన చర్యలు సత్ఫలితాలనిస్తూయన్నారు. ఇంటర్మీడియట్ విద్యలో నాణ్యత పెంపుదలకు గత ఆరునెలలుగా మంత్రి లోకేష్ చేపట్టిన నిర్మాణాత్మక చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పూర్తిస్థాయి సంస్కరణల అమలుతో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థులు నాణ్యమైన విద్య అందుబాటులోకి రానుందని తెలిపారు.

అలాగే విద్యార్థులందరు డ్రగ్స్, మాధక ధ్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి,ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జీ.ఎస్ నాయుడు,సర్పంచ్ గనివాడ సంతోషి కుమారి,క్లస్టర్ ఇంచార్జ్ కాపుగంటి వాసు, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి చక్కా కిరణ్, నియోజకవర్గ అధ్యక్షులు అనకాపల్లి చెల్లయ్య,జెడ్పిటీసీ అభ్యర్థి భీశెట్టి అరుణ,పెదగాడ రాజు, బోనంగి జ్యోతి, కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నరసన్నపేటలో,,,

నరసన్నపేట : నరసన్నపేట నియోజకవర్గం నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి శాసనసభ్యులు బగ్గు రామ్మూర్తి ముఖ్య



అతిధిగా హాజరైయారు. విద్యార్థినీ, విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించారు. శాసనసభ్యులు మాట్లాడుతూ జూనియర్ కళాశాలల్లో కూడా విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో పలు సంస్కరణల అమలుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నదని వివరించారు. ముఖ్యంగా పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నది. ప్రభుత్వ కళాశాలల్లో పేద, సామాన్య, మధ్యతరగతి విద్యార్థులు ఎక్కువగా చదువుతుంటారని, కళాశాలలకు సుదూర గ్రామాల నుంచి విద్యార్థులు రోజూ రాకపోకలు సాగిస్తుంటారన్నారు. మధ్యాహ్నం భోజనాన్ని ఉదయాన్నే వెంట తెచ్చుకుంటుంటారని, వీరి ఇబ్బందులను గమనించిన గతంలో టీడీపీ ప్రభుత్వం 2014 నుంచి 2019 వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసిందని చెప్పారు. తరువాత అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని నిలిపివేసిందని చెప్పారు. యువగళం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్రచేసిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తాము అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించారని చెప్పారు. ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించడం, నారా లోకేశ్ విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలుకు చర్యలుచేపట్టారని వివరించారు. 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం' పేరుతో ఇంటర్ విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్నం భోజనం అందిస్తామని అన్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు మరియు, ఉపాధ్యాయులు,విద్యార్థులు కూటమి నాయకులు,కార్యకర్తలు ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### కళింగపట్నంలో...

కళింగపట్నం : విద్యా వ్యవస్థ బలోపేతమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. గార మండలం కళింగపట్నం కోకావారి ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీకాకుళం ప్రభుత్వ బాలుర, బాలికల కళాశాల్లో చదువుతున్న విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ శనివారం ప్రారంభించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పాఠశాలల తరహాలోనే జూనియర్ కళాశాలల్లో కూడా విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో పలు సంస్కరణల అమలుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నదని వివరించారు. ముఖ్యంగా పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నది. పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు చాలా ఏళ్ల నుంచి మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నారని అయితే జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఈ పథకం అమలు కావడంలేదన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో పేద, సామాన్య, మధ్యతరగతి విద్యార్థులు ఎక్కువగా చదువుతుంటారని, మండల కేంద్రాల్లో ఉండే ఈ కళాశాలలకు సుదూర గ్రామాల నుంచి విద్యార్థులు రోజూ రాకపోకలు సాగిస్తుంటారన్నారు. మధ్యాహ్నం భోజనాన్ని ఉదయాన్నే వెంట తెచ్చుకుంటుంటారని, వీరి ఇబ్బందులను గమనించిన గత టీడీపీ ప్రభుత్వం 2014 నుంచి 2019 వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసిందని చెప్పారు. తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని నిలిపివేసిందని చెప్పారు. గత ప్రభుత్వ తీరుపై విద్యార్థులు, తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేశారని గుర్తు చేశారన్నారు. ఇదిలావుండగా సాధారణ ఎన్నికల ముందు యువగళం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రచేసిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్.. తాము అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించారని చెప్పారు. ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించడం, నారా లోకేశ్ విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలుకు చర్యలుచేపట్టారని వివరించారు. 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం' పేరుతో ఇంటర్ విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్నం భోజనం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపిని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### చీపురుపల్లిలో...

చీపురుపల్లి, : "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని" ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు శనివారం చీపురుపల్లి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి స్వయంగా విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి భోజనం యొక్క నాణ్యత, రుచి పట్ల సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. జూనియర్ కళాశాల విద్యార్థులకు సైతం నేటి నుంచి 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' ద్వారా నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమైంది. సరైన ఆహారం ఉన్నప్పుడే విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టగలుగుతారనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న ఆహారం ఇకపై కళాశాల విద్యార్థులకు సైతం అందనుంది. ఈ మేరకు నిర్ణయం తీసుకున్న గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి,అలాగే ఈ పథకాన్ని ముందుకు తీసుకువెళ్తూ ఈ రోజు ప్రారంభిస్తున్న గౌ॥ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్య శాఖ అధికారులు, ప్రధానచార్యులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







# అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వ పనితీరు భేష్

## పర్యాటక ప్రాంతంగా కడియం అభివృద్ధి: మంత్రి కందుల, ఎమ్మెల్యే గోరంట్ల

రాజమహేంద్రవరము (చైతన్యరథం) : రూ.1 కోటి 85 లక్షలతో నిర్మించనున్న రహదారికి శంకుస్థాపన మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తుందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రాఫి శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. కడియం మండలం కడియపులంక గ్రామం జాతీయ రహదారి కాల్వ గట్టు నుంచి ఏటి గట్టు వరకు రూ.1 కోటి 85 లక్షలతో నూతనంగా నిర్మించబోయే ఒక కిలోమీటరు నిడివి గల నూతన రహదారిని మంత్రి కందుల దుర్గేష్ స్థానిక శాసన సభ్యులు గోరంట్ల బుచ్చియ్య చౌదరితో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్దే ధ్యేయంగా సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. సమర్థవంతమైన నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పేద ప్రజల సంక్షేమన్ని కాంక్షిస్తూ పనిచేస్తున్న నాయకుడు పవన్ కళ్యాణ్ , ప్రధానమంత్రి నరేంద్ర మోది ఆశీస్సులతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు.. చేతలు ప్రభుత్వం అనేందుకు ఇది ఒక చక్కని ఉదాహరణని మంత్రి అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు నిధులు సమకూర్చడం జరిగిందన్నారు. తద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో



రహదారులు మంచిగా రూపుదిద్దుకుంటున్న అన్నారు. గత ప్రభుత్వం ఏ ఒక్క రోడ్డు నిర్మాణాన్ని చేపట్టకపోవడం వలన అనేక వాహనాలు ప్రయాణకులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గుంతలు లేని రహదారులే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. తదుపరి నిధులు రాగానే పూర్తిస్థాయిలో రహదారుల నిర్మాణ అభివృద్ధిని చేపట్టడం జరుగుతుందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ రహదారి నిర్మాణానికి టూరిజం నుండి నిధులను కూడా అందించడం చాలా సంతోషంగా ఉందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

రాజమండ్రి రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు గోరంట్ల బుచ్చి చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా, నేడు గ్రామీణ ప్రాంతాలు అభివృద్దే ధ్యేయంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ముందుకు వెళుతుందన్నారు. ఈరోజు ఏటిగట్టు నుంచి నేషనల్ హైవే వరకు రు. 1 కోటి 85 లక్షలతో నూతన సిసి రహదారికి శంకుస్థాపన చేస్తున్నామన్నారు. ఈరోజు బొమ్మూరులో 1 కోటి 50 లక్షల రూపాయలతో వివిధ పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. దోసాలమ్మ రహదారిని కూడా పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. ఆర్థికపరమైన కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ సకాలంలో చేపట్టిన అన్ని పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. జూన్ నెల నాటికి ఫీజు రీయింబర్స్మెంట్, తల్లికి వందనం, రైతుబంధు కార్యక్రమాన్ని కూడా అమలు చేయడం జరుగుతుందన్నారు. కడియం ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు మంత్రి కందులు దుర్గేష్ కృషి చేస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె. రమేష్, పంచాయతీరాజ్.. డిఈ.. ఏ. రవి, సర్పంచ్ పాటంశెట్టి రాంజీ, ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, వై ఎస్ ఎంపిపి వెలుగుబంటి రఘురామ్, స్థానిక నాయకులు మార్గాని సత్యనారాయణ, గట్టి నరసయ్య, గట్టి సుబ్బారావు, పుల్లా రామారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంతో

# కళాశాలలో డ్రాప్ అవుట్స్‌కు ఫుల్ స్టాప్..



సామర్లకోట, (చైతన్యరథం) : డోక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంతో కళాశాలలో డ్రాప్ అవుట్స్ ను అరికట్టడంతో పాటు ఇంటర్మీడియట్ విద్యార్థుల భవిష్యత్తుకు మంచి పునాది వేసేందుకు గొప్ప అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు.

శనివారం సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు డోక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, పెద్దాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మకాయల రాజప్ప, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల రామస్వామి, సామర్లకోట మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ గంగిరెడ్డి అరుణ ఇతర ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, కుడా ఛైర్మన్ మధ్యాహ్నం భోజనాన్ని విద్యార్థులకు వడ్డించారు.

ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. గత 2014-2019 తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే కోనసీమలోని నూతనంగా నిర్మించిన బ్రిడ్జికు డోక్కా సీతమ్మ పేరు పెట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇప్పుడు కూటమి ప్రభుత్వం మహనీయురాలు డోక్కా సీతమ్మ సేవలను గుర్తించి పాఠశాల విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకానికి ఆమె పేరు పెట్టడం శుభపరిణామం అన్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యా రంగాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో నూతన కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నారన్నారు. ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు మత్తు పదార్థాలు జోలికి పోకుండా చదువుపైనే ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇందుకు తల్లిదండ్రులు, కళాశాల అధ్యాపకులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు మంచి అలవాట్లు, క్రీడలు ఇతర సామాజిక సేవా కార్యక్రమాలపై దృష్టి సారించాలన్నారు. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన సామర్లకోట జూనియర్ కళాశాలకు సంబంధించి శతాబ్ది ఉత్సవాలు నిర్వహించుకోవడంతోపాటు భవిష్యత్తులో డిగ్రీ కళాశాలకు అప్గ్రేడ్ చేసేందుకు అవసరమైన సదుపాయాలు సమకూర్చడం జరుగుతుందన్నారు.



**రాజమహేంద్రవరములో...**

రాజమహేంద్రవరము: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభమైన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం కార్యక్రమానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

**కాకినాడలో..**



దాన గుణం, సేవ నిరతి గల డొక్కా సీతమ్మ గారు అనేక మందికి అన్నం పెట్టి ఆకలి తీర్చిన అన్నపూర్ణా అని, దేశ రాష్ట్ర భవిష్యత్తుకు పునాది తరగతి గదిలోనే ఏర్పడుతుందని నేడు ఆమె పేరుతో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం చాలా సంతోషకరమని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథక కార్యక్రమాన్ని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు శనివారం పి.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల, పి.ఆర్. ఒకేషనల్ కళాశాల, ఉమెన్స్ జూనియర్ కళాశాలలో ప్రారంభించి విద్యార్థిని విద్యార్థులకు భోజనం వడ్డించి అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

**కొత్తపేటలో...**



దూర ప్రాంత విద్యార్థుల చదువును దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం తీసుకొచ్చామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు.రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే సత్యానందరావు,అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మధూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఆరోగ్యకరమైన భోజనం అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ పథకానికి 1854 కోట్లు ఖర్చు అవుతుందని కేంద్రం 422 కోట్లు భరిస్తుందని వ సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నారా చంద్రబాబునాయుడు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు.తరువాత వచ్చిన జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా ఈ పథకాన్ని రద్దు చేసిందన్నారు.మరలా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ పథకాన్ని తిరిగి అమలులోకి తెచ్చారన్నారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ఈ పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టారని మన ప్రాంతానికి చెందిన సీతమ్మ పేరు పెట్టడం గర్వ కారణమని సత్యానందరావు అన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే, ఎంపీ

సత్యానందరావు, హరీష్ లు విద్యార్థులకు భోజనాలు వడ్డించిన అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజన చేస్తూ విద్యార్థులను భోజన పథకం గురించి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

**రంపచోడవరంలో..**



రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ పథకాన్ని ప్రారంభించారు. మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పేరిట రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ పథకం ఈ పథకం పెట్టడం ఎంతో గొప్ప విషయం అని పేర్కొన్నారు. విద్యార్థులందరూ కూడా ఎటువంటి చెడు అలవాట్లకు లోనవ్వకుండా వారి ఉజ్వల భవిష్యత్ మంచిగా చదువుకోవాలని, సెల్ ఫోన్లకు, మద్యానికి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జర్తా వెంకటరమణారెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి స్వప్న కుమారి, జనసేన నాయకులు జయరామ్, బాలయోగి, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ రాజేంద్ర స్వామి, అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# టీడీపీ హయాంలో నిరంతరాయంగా అభివృద్ధి

**నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి మాస్టర్ ప్లాన్ - రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్**

విజయవాడ, *(చైతన్యరథం) :* తెలుగుదేశంపార్టీ ప్రభుత్వ హాయంలో అభివృద్ధి అనేది నిరంతరాయంగా కొనసాగుతూనే ఉంటుందని విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. శనివారం ఉదయం 8వ డివిజన్‌లో జమ్మిచెట్టు సెంటర్ సమీపంలో ఉన్న కెనరా బ్యాంక్ రోడ్డుతో పాటుగా మరో మూడు రోడ్లకు సుమారు రూ.40 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన పునర్నిర్మాణ పనులకు విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలల అవుతుందని, నిత్యం ఏదో ఒక డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారని చెప్పారు. రహదారుల నిర్మాణంతో పాటుగా ప్రజా సమస్యలన్నింటిని పరిష్కరిస్తున్నామని అన్నారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చేయడానికి ట్రాఫిక్ పోలీసు అధికారులు, మున్సిపల్ అధికారులతో ప్రజా ప్రతినిధులు కలిసి పర్యటనలు చేసి సమస్యను అధికారులకు పూర్తిగా వివరించి సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. 2014-19 సంవత్సరాల టీడీపీ హాయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడ నగరంలో 34 రోడ్లను నిర్మాణం చేశారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల వ్యవధిలోనే తూర్పు నియోజకవర్గ పరిధిలో అనేక రహదారుల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశామని చెప్పారు. నగర వాసులకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా సజావుగా రహదారులపై ప్రయాణించేలా చేస్తున్నామని చెప్పారు. విజయవాడ నగరంలోని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేకంగా మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పారని కేశినేని శివనాథ్ చెప్పారు. ఇప్పటికే అధికారులతో ఈ అంశంపై



సమావేశం నిర్వహించామన్నారు. నగరంలోని డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి అంశాలపై వచ్చే పార్లమెంట్‌లో ప్రస్తావించి కేంద్రం నుంచి నిధులు మంజూరు చేయించుకుని వాటిని అభివృద్ధి చేస్తామన్నారు. కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టారని ఎంపీ కేశినేని శివనాథ్ చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో విజయవాడ నగరంలోని అన్ని సమస్యలను పరిష్కరించి మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతామన్నారు.

**కొత్త రహదారులు, ఫ్లైవోవర్ల నిర్మాణం టీడీపీ హయాంలోనే: గద్దె**

ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ ప్రతి రోజూ రూ.70 లక్షల నుంచి కోటి రూపాయలకు తగ్గకుండా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నామని చెప్పారు. నగరంలో ఉన్న రోడ్లను అభివృద్ధి చేసుకుంటూనే కొత్తగా రహదారులు, ఫ్లైవోవర్లను నిర్మాణం చేసిన ఘనత ఒక్క టీడీపీ ప్రభుత్వానిదేనని అన్నారు. నగరంలోని ఫ్లైవోవర్లు అన్ని టీడీపీ హాయంలోనే నిర్మాణం చేశామన్నారు. వీటితో పాటుగా పంట కాలువ రోడ్డు, టవర్ లైన్ రోడ్డు నిర్మాణం చేశామని చెప్పారు. నగర అవుట్‌స్కర్ట్స్ ఏరియాలో రహదారుల అభివృద్ధిపై దృష్టి పెట్టామన్నారు. బల్లెం వారి వీధి, మహానాడు రోడ్డు విస్తరణ చేసి నగరంలోని ఏ విధమైన ఇబ్బంది లేకుండా లారీలు రాకపోకలు సాగించేలా ప్రత్యేకంగా సమావేశం నిర్వహించామన్నారు. ఆటోనగర్‌లోని కార్మికుల జీవనోపాధికి ఏవిధమైన ఇబ్బంది లేకుండా లారీలు రాకపోకలు సాగించేలా చూస్తామన్నారు. మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి చర్చించుకుని నగరంలో కొత్తగా ఫ్లైవోవర్లు, రహదారుల నిర్మాణంపై చర్చించుకుని ముందుకు వెళుతున్నామన్నారు. లారీలు ఇతర వాహనాల రాకపోకలు ఏమాత్రం ఇబ్బంది లేకుండా ట్రాఫిక్‌ను సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. వ్యాపారులు, ప్రజలు, విద్యార్థులు, ట్రాన్స్‌పోర్ట్ యజమానులకు ఏమాత్రం ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ సజావుగా ఉండేలా తీర్చిదిద్దడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు.

కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి మాట్లాడుతూ డివిజన్‌లోని రహదారుల నిర్మాణం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నా లేకపోయినా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నారని చెప్పారు. డివిజన్‌లోని మరిన్ని రోడ్ల నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభించనున్నామని చెప్పారు.

ఈ కార్యక్రమములో మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫారూక్ షిబ్లీ, కార్పోరేటర్ ముమ్మనేని ప్రసాద్, నాయకులు సుంకర మురళీకృష్ణ, గద్దె సురేష్‌బాబు, నున్న కృష్ణయ్య, జీఎం.గిరిబాబు, నర్రా రామకృష్ణ, బద్దూరి వీరారెడ్డి, మల్లెల రామకృష్ణ, కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీఎస్ కాలుష్య నివారణకు ఐక్యంగా కృషిచేద్దాం

**సాధ్యమైనంత వరకు బూడిద కాలుష్యాన్ని నివారించాం - మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్**




*మైలవరం, (చైతన్యరథం) :* కాలుష్య నివారణకు ఐకమత్యంగా కృషి చేద్దామని, ఇప్పటికే సాధ్యమైనంత వరకు బూడిద కాలుష్యాన్ని నివారించేందుకు చర్యలు చేపట్టినట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని జూపూడి గ్రామంలో డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్టిటీపీఎస్ యాజమాన్యం శాసనసభ్యులు కృష్ణప్రసాదుకు ఘన స్వాగతం పలికింది. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని, వైద్యులను వివిధ పరీక్షల గురించి వాకబు చేశారు. గ్రామ పెద్దలను, స్థానికులను పలకరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ విద్యుత్తు నిత్యవసర వస్తువుగా మారిన నేటి తరుణంలో నిరంతర విద్యుత్ ఉత్పాదన ఆవశ్యమన్నారు. విద్యుత్తు ఉత్పాదనకు థర్మల్ పవర్ స్టేషన్లో నిర్వహణ ఎంతో కీలకమన్నారు. ఈ క్రమంలో సాధారణంగానే బూడిద వెలువడుతుందన్నారు. బూడిదను ఇక్కడి నుంచి తరలించడం తప్పదన్నారు. ఈ క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ బూడిద కాలుష్యం వెలువకుండా తరలిస్తున్నట్లు వెల్లడించారు. కాలుష్య నివారణకు విస్తృతంగా చెట్లు నాటడం కూడా ముఖ్యమన్నారు. ఇప్పటికే అనధికారిక ఉన్న బూడిద నిల్వలను తొలగించినట్లు పేర్కొన్నారు. అలాగే ఎన్టీటీపీఎస్ నుంచి కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద 4 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేశారన్నారు. వీటిని అత్యంత కాలుష్య ప్రభావిత ప్రాంతమైన ఖాజీమాన్యంలో అభివృద్ధి పనులకు రూ.3కోట్లు, మరో రెండు స్మశాన వాటికల అభివృద్ధికి రూ.1 కోటి కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇంకా ఎన్టీటీపీఎస్ నుంచి రావలసిన సి.ఎస్.ఆర్ నిధులను సాధ్యమైనంత త్వరగా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కాలుష్య ప్రభావిత గ్రామాల్లో ప్రతి నెలకు ఒకసారి ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఎన్టీటీపీఎస్ యాజమాన్యానికి సూచించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం కింద సబ్సిడీపై అందిస్తున్న సోలార్ విద్యుత్తును అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సోలార్ విద్యుత్తు ఏర్పాటుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు వరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం

**ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



కంచికచర్ల (చైతన్యరథం) : ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజక వర్గం కంచికచర్ల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువే విద్యార్థుల భవిష్యత్తు చాలా ముఖ్యం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 475 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివే 1.48 లక్షలమంది ఈ పథకం వల్ల నేరుగా లబ్ధి పొందనున్నారన్నారు. ఈ పథకంలో భాగంగా.. 398 కాలేజీలను సమీపంలోని పాఠశాలలకు అనుసంధానం చేశారని తెలిపారు. ఆ పాఠశాలల్లో భోజనం తయారుచేసి కాలేజీలకు పంపుతారు. మిగిలిన 77 కాలేజీలను సెంట్రలైజ్డ్ కిచెన్‌లకు అనుసంధానించారన్నారు. ఇందుకోసం ప్రభుత్వం ప్రస్తుత విద్యా సంవత్సరంలో మిగిలిన కాలానికి రూ.27.39కోట్లు ఖర్చు చేయనుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం అమల్లో ఉందని, వైసీపీ ప్రభుత్వం దానిని రద్దుచేయడంతో ఆ నిర్ణయం పేద విద్యార్థులపై ప్రభావం చూపిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి లోకేష్ చొరవతో మధ్యాహ్న భోజన పథకం లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి, ఇంటర్ విద్యలో సంస్కరణలు ప్రారంభించారన్నారు.

## ఇక ప్లాట్లు, లేఔట్లకు కఠిన నిబంధనలు

***- మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు***

చిలకలూరిపేట, (చైతన్యరథం) : పట్టణంతో పాటు నియోజకవర్గంలో ఎక్కడా అనధికార లే అవుట్లు ఉండటానికి వీల్లేదని మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ధనార్జనే ధ్యేయంగా తాగునీరు, విద్యుత్, రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థలు లేకుండా వేసిన లే అవుట్లపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని, నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వంలో జరిగిన భూ ఆక్రమణలు, కబ్జాలపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపబోతోందని తెలిపారు. శనివారం పట్టణంలోని శారదా జడ్.పీ.పీ.హైస్కూల్ లో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నభోజన పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టానుసారం వేసిన లే అవుట్లను కట్టడిచేసేలా ప్రభుత్వం త్వరలోనే జీవో తీసుకురానుందని, అలాంటి స్థలాలు, ప్లాట్లు రిజిస్ట్రేషన్ జరగకుండా కఠినచర్యలకు



సిద్ధమవుతోందని పుల్లారావు తెలిపారు. చిలకలూరిపేట పట్టణంతో పాటు నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో పుట్టగొడుగుల్లా అనధికార లే అవుట్లు వెలిశాయని, ప్రజల బలహీనతను సొమ్ము చేసుకోవడానికి భూ యజమానులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారన్నారు. ఐదేళ్ల పాటు లే అవుట్లకు అనుమతులు లేకుండా, నివాసభూములుగా మార్చి నిబంధనల ప్రకారం ప్రభుత్వ అనుమతులు పొందకుండా ఇష్టానుసారం వ్యవహరించారని మాజీ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## చంద్రన్న పాలన గిరిజనులకు వరం

**- పోలవరం నిర్వాసితుల పెన్నిధి చంద్రబాబు**
**- ఆరు నెలల్లోనే న్యాయం చేసిన గిరిజన పక్షపాతి**
**- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు నరహరి వరప్రసాద్**

అమరావతి (చైతన్యరథం): గత జగన్ రెడ్డి పాలనలో గిరిజనులు తీవ్ర అవస్థలు పడ్డారని, చంద్రబాబు ప్రభుత్వం గిరిజన జీవితాలలో వెలుగులు నింపేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డాక్టర్ కొండారెడ్డి నరహరి వరప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. పోలవరం నిర్వాసిత గిరిజనులను ముప్పితిప్పలు పెట్టిన ఘనత జగన్ రెడ్డిదేనన్నారు. అయితే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలలు తిరగకుండానే రూ.1000 కోట్లు నిర్వాసిత గిరిజనుల ఖాతాల్లో జమ చేసిందని అన్నారు. ఇలా దాదాపు 10 వేల మంది నిర్వాసిత గిరిజన కుటుంబాలకు చంద్రబాబు నాయుడు న్యాయం చేశారన్నారు. పోలవరం, కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని 7,000 మంది గిరిజనులతో పాటు అల్లూరు జిల్లాలోని దాదాపు 3,000 మంది గిరిజనుల ఖాతాల్లో నిధులు జమ అయ్యాయని తెలిపారు. రూ.7 లక్షల 11 వేల చొప్పున వ్యక్తిగత పరిహారంతో పాటు ఇల్లు, వ్యవసాయ భూములకు



నష్టపరిహారం అందిందన్నారు. గత జగన్ రెడ్డి పాలనలో ఎన్నో ఇబ్బందులతో నలిగిపోయిన గిరిజనులకు సాంత్వన కలిగేలా చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు గిరిజనులు రుణపడి ఉంటారని తెలియజేశారు.

**సజ్జలపై చట్టపరమైన చర్యలు**

గత వైసీపీ ప్రభుత్వంలో జగన్‌రెడ్డి అండదండలతో అనేకమంది వైసీపీ నాయకులు గిరిజనులపై, వారి భూములపై కన్నేసి కొల్లగొట్టిన సంఘటనలు లెక్క లేనన్ని ఉన్నాయన్నారు. వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి గిరిజన, అటవీ భూములను ఆక్రమించి ఫామ్ హౌస్‌లు కట్టుకోవడం ఇందుకు తార్కాణమన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి సోదరులు కడప జిల్లాలోని సీకేదిన్నె మండలంలో 42 ఎకరాల భూమి ఆక్రమించి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. అటవీ భూములను ఆక్రమించిన వారిపై కూటమి ప్రభుత్వం ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

## జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం - ఘనంగా ప్రారంభించిన ప్రజాప్రతినిధులు







కుప్పం, (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధాహ్న భోజన పథకం అమల్లో భాగంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిథ్యం వహిస్తున్న అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలోని కుప్పం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షుడు పీఎస్ మునిరత్నం, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు, జనసేన నియోజకవర్గ అధ్యక్షులు బీజేపీ నియోజకవర్గ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఎస్ మునిరత్నం మాట్లాడుతూ శనివారం నుంచి జూనియర్ కళాశాల విద్యార్థులకు కూడా నాణ్యమైన ఆహారం అందించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైనదన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, పకడ్బందీగా అమల్లోకి తెచ్చిన ఐటీ, ఉన్నత విద్యాశాఖామంత్రి నారా లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

### నెల్లూరులో



నెల్లూరు: నగరంలోని విఆర్, పీఎన్ఎం మున్సిపల్ జూనియర్ కళాశాల లలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, కమీషనర్ సూర్యతేజతో కలిసి ప్రారంభించారు. ముందుగా వీఆర్ కళాశాలలో పిల్లలకు భోజనాన్ని స్వయంగా వడ్డించారు. అనంతరం పిఎన్ఎం కళాశాలలో పథకాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా పీఎన్ఎం కళాశాలలో చదువుతున్న విద్యార్థులు వారికి మరుగుదొడ్లు, త్రాగునీటి సమస్య ఉందని అబ్దుల్ అజీజ్ దృష్టికి తీసుకొని వచ్చారు. వెంటనే స్పందించిన అబ్దుల్ అజీజ్ కమిషనర్‌కు సంబంధించిన ఏఈ కి ఫోన్ చేసి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ఆకలి తీర్చే అన్నపూర్ణమ్మ డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్నం బడి భోజన పథకాన్ని ప్రవేశపెట్టిన కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకంగా నారా లోకేష్‌కి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని 44129 స్కూల్లు కాలేజీల్లో పౌష్టికాహారాలతో కూడిన ఆహారాన్ని 33 లక్షల 81 వేల మంది విద్యార్థులకు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఎన్ని కష్టాల్లో ఉన్న భావితరాల భవిష్యత్తు అయిన విద్యార్థులు ఆహారం కోసం ఎవరూ చదువు మానేయకూడదు అన్న ఉద్దేశంతో ఈ పథకాన్ని తీసుకుని వచ్చారన్నారు. వారానికి ఐదు రోజులు ఉడకబెట్టిన గుడ్డు చిక్కి పెడుతున్నారు ప్రాంతాల వారీగా ఆహార అలవాట్లును బట్టి మెనూ రూపొందించారన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి 1850 కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. విద్యార్థులు మంచిగా చదివి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకుని రావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డిస్టిక్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసులు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఈడీ హైఫా,కళాశాలల ఇంచార్జ్ రాజేంద్ర, జాఫర్ షరీఫ్, నన్నేసాహెబ్, దర్శి హరికృష్ణ, ఏడుకొండలు, శ్రీలక్ష్మి, శ్రీదేవి, ఉస్మాన్, నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు నెల్లూరు రూరల్‌లో..

రూరల్ నియోజకవర్గ పరిధిలోని సౌత్ మోపూరు గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని టీడీపీ నాయకులు కోటం రెడ్డి గిరిదర్ రెడ్డి ఘనంగా ప్రారభించారు.

ఈ సందర్భంగా కోటం రెడ్డి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సి.ఎం. పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్యక్రమం ప్రారంభించి ప్రతి విద్యార్థికి విద్యతోపాటు, పౌష్టికాహారాన్ని అందించే మంచి కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

### చంద్రగిరిలో..

చంద్రగిరి: బాలికల జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరసించిన విద్యా వ్యవస్థకు కూటమి ప్రభుత్వం జవసత్వాలు నింపుతోందన్నారు.

యువ నాయకుడు ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థకు వన్నెతెస్తున్నారన్నారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు.

### పలమనేరులో...

పలమనేరు : స్థానిక టీకేసి జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని శనివారం ఎమ్మెల్యే అమర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు సత్ప్రవర్తనతో రాణించి పుట్టిన గడ్డకు చదువుకున్న కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. సాంకేతిక విద్యతో మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులు టెక్నికల్ కోర్సులపై దృష్టి సారించాలన్నారు. సుదూర ప్రాంతాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మధ్యాహ్నం భోజన పథకాన్ని కళాశాలలోను ప్రారంభించిందని పేర్కొన్నారు. అంతకు ముందు కళాశాల యాజమాన్యం ఆయన ఘన స్వాగతం తెలియజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ బాలాజీ, ఎంఈవో లీలారాణి, కళాశాల ప్రిన్సిపాల్ కన్నయ్య శెట్టి, అధ్యాపకులు శ్రీనివాసులు, సుధా రాణి, బిఎల్ ప్రసాద్ లతో పాటు టీడీపీ నాయకులు ఆర్.బీ.సి కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్, నాగరాజు, ఖాజా, చాంద్ బాషా, మదన్, శ్రీధర్, కిరణ్, బీ.ఆర్.సి కుమార్, మురళీ, భాస్కర్, సుబ్బు, శీను, హరీష్ తదితరులు ఉన్నారు.

### కొండాపురంలో..

కొండాపురం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ ప్రారంభించారు. ముందుగా ఈ మధ్యాహ్న భోజన పథకమునకు కావలసిన స్టీల్ ప్లేట్లు గ్లాసులను టెలికాం అడ్వైజరీ కమిటీ డైరెక్టర్ తాటికొండ అనూష అందించడంతో ఎమ్మెల్యే గారు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు రుచికరమైన భోజనమును ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ వడ్డించారు. తదనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కని నాటి, ప్రతి ఒక్క విద్యార్థి ఒక్కొక్క మొక్కను నాటి పర్యావరణ సంరక్షణకు తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొండాపురం మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### సూళ్ళూరుపేటలో..



సూళ్లూరుపేట: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సుళ్ళూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జూనియర్ కళాశాల విద్యార్థులకు ఈ మధ్యాహ్నం భోజన పథకానికి ఎంతోమంది పేదవారి ఆకలి తీర్చిన డొక్కా సీతమ్మ పేరు పెట్టడం చాలా సంతోషమని తెలియజేశారు, ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వానికి ఏటా 1854 కోట్లు ఖర్చు అవుతుందని, ఆయా ప్రాంతాలను బట్టి వారు రుచులకు అనుగుణంగా ఆహార పట్టిక తయారు చేయడం జరిగిందని, గత ప్రభుత్వ హయాంలో ఉన్న గుడ్లు, చిక్కి పెండింగ్ బిల్లులు 260 కోట్లు తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత చెల్లించడం జరిగిందని తెలియజేశారు. పై కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, సూళ్లూరుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆకుతోట రమేష్, సూళ్లూరుపేట నియోజకవర్గ అధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి, కిషోర్, పచ్చ మాధవ నాయుడు, అలవల శ్రీనివాసులు, నలజం రాము, కాటయ్య, శ్రీధర్, రవి, శ్రీనివాసులు, మునస్వామి, రమణయ్య, అలీ, గుర్రం ప్రసాద్, వెంకట్రాయలు, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేటలోని పెసల గుర్రప్ప శెట్టి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యకమంలో ఎమ్మెల్యేతోపాటు, నియోజకవర్గం ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట మాజీ ఏఎంసి చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, యువ నాయకులు నెలవల రాజేష్, నాయుడుపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్ర రెడ్డి, పెసల గంగా ప్రసాద్, మైలారి రాజశేఖర్, మొండెం బాబు ముత్యాలయ్య తదితరులు పాల్గొన్నారు.

### శ్రీకాళహస్తిలో..

శ్రీకాళహస్తి: స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, బాలికల కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని బొజ్జల బృందమ్మ ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి భోజనం నాణ్యతను పరిశీలించారు.







# కరవు సీమకు వరం డొక్కా సీతమ్మ భోజన పథకం





## ఆకలి తీర్చుతున్న మంత్రి లోకేశ్ : మంత్రి సవిత

పెనుకొండ, (చైతన్యరథం) : రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఆహార భద్రతతో కూడిన నాణ్యమైన విద్య అందించడమే సీఎం చంద్రబాబునాయుడు ధ్యేయమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. దీనిలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. శనివారం పెనుకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన డోక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపీ బీకే పార్థసారథితో కలిసి మంత్రి సవిత ప్రారంభించి ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నం భోజనం పథకం ప్రారంభించామన్నారు. ఈ పథకం వల్ల 1,48,419 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు లబ్ధి చేకూరుతోందన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి రాబోయే 3 నెలల కోసం తమ ప్రభుత్వం రూ. 27.39 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. 2025-26 విద్యాసంవత్సరానికి మరో రూ. 85.84 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలుతో పేద కుటుంబాల పిల్లలకు ఎంతో మేలుకలుగుతోందన్నారు. దీనివల్ల ఉన్నత విద్యకు సంబంధించి డ్రాపౌట్లు తగ్గే అవకాశముందన్నారు. అదే సమయంలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు పస్తులతో ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండబోదన్నారు. విద్యతోనే పేదల తలరాతలు మారతాయని, ఆర్థిక అవకాశాలు మెరుగుపరుచుకునే అవకావశం కలుగుతుందని మంత్రి తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ బ్యాగులను ప్రభుత్వం పంపిణీ చేశామని మంత్రి సవిత వెల్లడించారు.

## విద్యార్థులను పస్తులు పెట్టిన జగన్

రాష్ట్ర విభజన కారణంగా 2014-19లో మధ్య తీవ్ర ఆర్థిక ఇబ్బందులున్నా...సీఎం చంద్రబాబునాయుడు ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. ఉన్నత విద్యతోనే పేదరికం దూరమవుతుందని భావించి సీఎం చంద్రబాబు ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. దీనివల్ల లక్షలాది మంది విద్యార్థులకు ఎంతో మేలు కలిగిందని, ఉన్నత విద్యలు అభ్యసించే అవకాశం కలిగిందని తెలిపారు. ఒక్క ఛాన్స్ అంటూ ఆ తరవాత వచ్చిన జగన్ రెడ్డి జూనియర్ కళాశాలలో అమలు చేసే మధ్యాహ్న భోజన పథకాన్ని నిలిపేశారన్నారు. దీనివల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఆకలితో పస్తులుంటూ పాఠాలు చదువుకోవాల్సిన దుస్థితి కలిగిందన్నారు. పిల్లల నోటి దగ్గర కూడు లాగేసిన మూరు?డు జగన్మోహన్ రెడ్డి అని మంత్రి సవిత మండిపడ్డారు. పెనుకొండలో పేదలకు నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ వద్ద జూనియర్ కళాశాల విద్యార్థులు వచ్చేవారని, వాళ్ల దుస్థితి చూసి చలించిపోయామని మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు.

## అనంతపురంలో..

కరవు సీమకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ఒక వరం లాంటిదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి జూనియర్ కళాశాలలో ఈ పథకాన్ని ఆమె ప్రారంభించారు. ముందుగా కళాశాలలో తరగతి గదులు, భవనాల్ని పరిశీలించారు. రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి కాలేజీలో మొత్తం 230మంది విద్యార్థులు, ఆత్మకూరు కాలేజీలో 200మంది విద్యార్థులకు ఇది ఉపయోగపడుతుందన్నారు. వారంలో 6 రోజులు 6 రకాల మెనూ వడ్డిస్తారని.. గుడ్లు, వేరుసెనగ బెల్లం చిక్కీలు, రాగిజావ కూడా ఇస్తున్నట్టు చెప్పారు. ఈ మెనుని కళాశాలలో అందరికీ కనిపించే విధంగా బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే వచ్చే 4ఏళ్లలో రామగిరి జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ నిర్మాణం, ఆటస్థలం, హాస్టల్ వసతి కల్పిస్తామని హామీ ఇచ్చారు. జూనియర్ కళాశాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సునీత లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. పలువురు దాతలు కళాశాలకు విరాళాలు ప్రకటించారు. ఆర్.కొత్తపల్లి గ్రామానికి చెందిన ముప్పాళ్ల పరమేష్ 2కంప్యూటర్లు, కలికివాండ్లపల్లి సంజీవరెడ్డి 50వేలు, రామగిరి మండలకేంద్రానికి చెందిన ఆంజనేయులు 50వేలు, పేపర్ శీనా 25వేలు, గుర్రం శీనా 15వేలు, అక్కులప్ప 10వేలు, పూజారి ప్రతాప్ 5వేలు ప్రకటించడంతో పాటు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు కళాశాల ఆవరణలో డయాస్ నిర్మాణానికి అంగీకరించారు. ఆర్థిక సహాయం ప్రకటించిన దాతలను ఎమ్మెల్యే సునీత అభినందిస్తూ వీరిని స్ఫూర్తిగా తీసుకొని మరికొంతమంది దాతలు ముందుకు వచ్చి మన ప్రాంతంలో మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడదామని పిలుపునిచ్చారు.

## శింగనమలలో....



శింగనమల: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆదోని టిడిపి ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు, ఆదోని జనసేన ఇంచార్జ్ మల్లప్ప ప్రారంభించారు.

## కల్యాణదుర్గంలో




కల్యాణదుర్గం: కుందుర్పి మండల కేంద్రంలోని జూనియర్ కళాశా ఎమ్మెల్యే అమిలినేని జ్యోతి ప్రజ్వలన చేసి, మధ్యాహ్న భోజనం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాల లో ఏమి సమస్యలు ఉన్నాయో నివేదికలు ఇవ్వండి, వాటిని సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం.. ఒకేషనల్ కోర్సులు ఏమి కావాలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటు అయ్యేలా చూస్తాం.. మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ఏర్పాటుకు అనుమతులు వచ్చాయి, త్వరలోనే ఏర్పాటు చేస్తాం.. డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి ఇబ్బంది లేకుండా చూస్తాని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విద్యార్థి చరణ్ తేజ్ తనకు ఉన్నత చదువు చదవాలని ఉందని, తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం, తల్లి వికలాంగురాలు కావడం వచ్చే పింఛన్‌తోనే కుటుంబం నెట్టుకు వస్తున్నామని తన చదువుకు సహకరించాలని కోరగా తప్ప కుండా వచ్చే అకాడమీక్ ఇయర్ నుంచి విద్యార్థి చదువు మొత్తం తామే భరిస్తాని భరోసా ఇచ్చారు. కళాశాలలో విద్యార్థుల సౌకర్యం కోసం ఆర్వో ప్లాంటు, కంప్యూటర్ శిక్షణ కోసం కంప్యూటర్ లు అందుబాటులోకి తెస్తామని చెప్పారు.

## కర్నూలులో...

కర్నూలు: కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని దేవనకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని ఎం.పి నాగరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఆలూరు ఇంచార్జి వెంకప్ప, ఎం.ఆర్.ఓ లోకేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ వేణు గోపాల ఆచారి, స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు..

ఎంతోమంది ఆకలి తీర్చి చరిత్రలో నిలిచిపోయిన శ్రీమతి డొక్కా సీతమ్మ గారి పేరును ఈ మధ్యాహ్న భోజన పథకానికి పెట్టాలని సూచించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కు ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రాలయంలో..

మంత్రాలయం: డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడానికి హాజరైన మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డికి విద్యార్థులు. ఘనంగా స్వాగతం పలికారు. మంత్రాలయం, కోసిగి మండలంలొ జరిగిన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ



ఇంచార్జ్ ఎన్. విష్ణువర్ధన్ రెడ్డి, జనసేన ఇంచార్జ్ లక్ష్మన్న, కోసిగి మండల నాయకులు ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, జ్ఞానేష్, తోవి రామకృష్ణ, నాడిగినేని అయ్యన్న, చింతలగేని నర్సారెడ్డి, వక్రాని వెంకటేష్,, నాడిగినేని తాయన్న, మంత్రాలయం మండల నాయకులు అశోక్ రెడ్డి, వరదరాజులు, రాఘవేంద్ర గారు, డీసీసీ తిమ్మప్ప, కాలేజీ సిబ్బంది, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బనగానపల్లెలో...



బనగానపల్లె: కోవెలకుంట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు. మంత్రి స్వయంగా ఇంటర్ కళాశాల విద్యార్థులకు స్వయంగా వడ్డించడంతో పాటు, వారితో కలిసి సహాపంక్తి భోజనాలుచేయడం జరిగింది..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గతంలో అమ్మఒడి పేరుతో వైసీపీ ప్రభుత్వం నిలిపి వేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థుల ఆకలి తీర్చాలనే ఆలోచనతో వేల కోట్లు ఖర్చు అయినా సరే, 475 కాలేజీల్లో తిరిగి పునరుద్దరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, కూటమి పార్టీల నేతలు, ప్రజలు పాల్గొన్నారు.

## రాజంపేటలో..



రాజంపేట: డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పటిష్టంగా అమలు చేయాలని రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుబ్రహ్మణ్యం విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం రాయచోటి టౌన్, బంగ్లా దగ్గర ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని టీడీపీ ఇంచార్జ్ సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజంపేట ఇంచార్జ్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి భోజనం చేసేలా పథకాన్ని మరింత పటిష్టంగా అమలు చేయాలని సుబ్రహ్మణ్యం అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. వంట సహాయకులు భోజనానికి ముందు వంట పాత్రలు, గిన్నెలు, గ్లాసులు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పటిష్టంగా అమలు చేసి మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఉన్నత అధికారులు,ఇంచార్జ్ కలెక్టర్, కాలేజ్ యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలే దేశాభివృద్ధికి పట్టుకొమ్మలు

**- గ్రామీణ భారత మహోత్సవంలో ప్రధాని మోదీ**

ఢిల్లీ: దేశ అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని.. అటువంటి గ్రామాల అభివృద్ధిని గత ప్రభుత్వాలు విస్మరించాయని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన 'గ్రామీణ భారత మహోత్సవం 2025' కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మాట్లాడుతూ వెనకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని.. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు ఎక్కువయ్యాయన్నారు. ఫలితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిపోయిందన్నారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య అంతరం పెరుగుతూనే ఉందని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన అవకాశాలు పొందుతున్నాయని పేర్కొన్నారు. సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయన్నారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరమని పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో భారత్‌లోని మారుమూల ప్రాంతాల ప్రజలు ఆ మహమ్మారిని ఎలా ఎదుర్కొంటారని ప్రపంచ దేశాలు అనుమానం వ్యక్తంచేసినట్లు మోదీ పేర్కొన్నారు.

కానీ తమ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుందన్నారు. డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ



వైద్యులు, ఆసుపత్రులను గ్రామాలకు అనుసంధానించా మని వెల్లడించారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను సైతం పొందుతున్నారన్నారు. పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు, మౌలిక వసతులు అందిస్తున్నామని మోదీ పేర్కొన్నారు. పీఎం-కిసాన్ పథకం కింద, రైతులకు కేంద్రం రూ.3 లక్షల కోట్ల ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల మూలంగా గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిందని వెల్లడించారు.

**ఇంటర్‌నెట్ సేవలకు..**

# స్టార్‌లింక్ వాడుతున్న మణిపూర్ మిలిటెంట్లు

ఇంఫాల్: జాతుల మధ్య హింసతో రగులుతున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. రాష్ట్రంలోని మిలిటెంట్లు.. ప్రపంచ కుబేరుడు, స్పేస్ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్‌కు చెందిన 'స్టార్ లింక్' నుంచి



ఇంటర్నెట్ సేవలు వినియోగిస్తున్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మేరకు 'ది గార్డియన్' పత్రిక కథనం పేర్కొంది. మణిపూర్‌లో అధికారులు స్థానికంగా ఇంటర్నెట్ నిలిపివేసిన సమయంలో మిలిటెంట్లు ఈ చర్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఉపగ్రహ ఆధారిత 'స్టార్ లింక్' నుంచి ఇంటర్నెట్ సేవలను వినియోగిస్తున్నట్లు ఆ కథనం పేర్కొంది. ప్రస్తుతం భారత్‌లో 'స్టార్ లింక్'కు చట్టబద్ధంగా అనుమతి లేదు. కానీ, మణిపూర్ పొరుగున ఉన్న మయన్మార్‌లో మాత్రం దీనికి అనుమతి ఉంది. సరిహద్దు సమీపంలోని కొన్ని ప్రాంతాల్లో మిలిటెంట్లు 'స్టార్ లింక్' సేవలను వినియోగించుకుంటున్నట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కాగా.. ప్రపంచంలోని మారుమూల ప్రాంతాలకూ ఇంటర్నెట్ సేవలు అందించాలన్న లక్ష్యంతో ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్ లింక్ శాటిలైట్లు పనిచేస్తున్న విషయం తెలిసిందే. దీని సేవలు కొన్ని దేశాల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయి. 'స్టార్ లింక్' భారత్‌లోనూ అడుగు పెట్టేందుకు సన్నాహాలు చేస్తోందని గతంలో వార్తలు వచ్చాయి.

**లోయలో పడ్డ వాహనం**

# నలుగురు సైనికులు మృతి



శ్రీనగర్: జమ్ముకాశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పహారా కాసేందుకు వెళ్తున్న ఓ సైనిక వాహనం బందిపోరాలోని వులార్ వ్యూపాయింట్ వద్ద శనివారం అదుపుతప్పి.. లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు సైనికులు మృత్యువాత పడగా.. మరొకరికి పరిస్థితి విషమంగా ఉంది. ఘటనా స్థలిలోనే ఇద్దరు జవాన్లు మృతి చెందగా.. క్షతగాత్రులను బందిపోరా జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యుల సూచన మేరకు శ్రీనగర్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మరో ఇద్దరు సైనికులు ప్రాణాలు కోల్పోయినట్లు ఆర్మీ అధికారులు వెల్లడించారు. వారం రోజుల క్రితం పూంచ్ జిల్లాలోనూ ఇదే తరహా ప్రమాదం చోటు చేసుకుంది. జవాన్లు ప్రయాణిస్తున్న వాహనం గరోవా ప్రాంతంలోని 300 అడుగుల లోతైన లోయలో పడిపోయింది. ఈ ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా... మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మంచు ఎక్కువగా కురుస్తుండటంతో రోడ్డును అంచనా వేయలేకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.

**ఢిల్లీ ఎన్నికలకు బీజేపీ తొలి జాబితా**

# కేజ్రీవాల్‌పై మాజీ ఎంపీ పర్వేష్ వర్మ పోటీ

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం ఇంకా షెడ్యూల్ ప్రకటించనప్పటికీ.. రాజకీయ వేడి మాత్రం రాజుకుంది. ఇప్పటికే ప్రధాన పార్టీలు అభ్యర్థుల పేర్లను ఖరారు చేస్తున్నాయి. తాజాగా



భారతీయ జనతా పార్టీ శనివారం ఢిల్లీ ఎన్నికలకు అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు పోటీగా మాజీ ఎంపీని బరిలోకి దింపింది. తొలి జాబితాలో 29 స్థానాలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మాజీ ఎంపీ పర్వేష్ వర్మ పేరును ఖరారు చేసింది. ఇదే స్థానం నుంచి ఆప్ నేత కేజ్రీవాల్ పోటీ చేస్తున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ కూడా ఈ స్థానానికి మాజీ సీఎం షీలా దీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ పేరును ప్రకటించింది. దీంతో ఈసారి ఎన్నికల్లో న్యూఢిల్లీ నియోజకవర్గ పోరు ఆసక్తికరంగా మారింది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడైన పర్వేష్ వర్మ.. 2014 నుంచి 2024 వరకు పశ్చిమ ఢిల్లీ నుంచి లోక్‌సభ సభ్యుడిగా కొనసాగారు. 2019లో జరిగిన ఎన్నికల్లో ఈయన రికార్డు స్థాయిలో 5.78 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఢిల్లీ చరిత్రలో ఓ లోక్‌సభ అభ్యర్థి సాధించిన అత్యధిక మెజార్టీ ఇదే కావడం విశేషం. ఇక, ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీకి పోటీగా కల్కాజీ స్థానం నుంచి మరో మాజీ ఎంపీ రమేష్ బిధూరీని బీజేపీ నిలబెట్టింది. ఇటీవలే ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి బీజేపీలో చేరిన మాజీ మంత్రి కైలాష్ గహ్లోత్‌కు ఈ ఎన్నికల్లో బీజేపీ టికెట్ దక్కింది. బిజ్వాసన్ నుంచి ఆయన పోటీ చేయనున్నట్లు బీజేపీ ప్రకటించింది. ఢిల్లీ కాంగ్రెస్ మాజీ చీఫ్ అరవింద్ సింగ్లీ లవ్లీ కూడా గతేడాది బీజేపీలో చేరగా.. తాజా జాబితాలో గాంధీనగర్ స్థానం నుంచి పోటీకి బీజేపీ ఖరారు చేసింది. 70 శాసనసభ స్థానాలు ఉన్న ఢిల్లీ ప్రస్తుత అసెంబ్లీ గడువు ఈ ఏడాది ఫిబ్రవరితో ముగియనుంది. మరికొన్ని రోజుల్లో ఈసీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటికే ఆమ్ ఆద్మీ పార్టీ మొత్తం అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. కాంగ్రెస్ కూడా కొంతమందిని ప్రకటించింది.

# బంగ్లాతో జల సరిహద్దుల్లో బీఎస్ఎఫ్ నిఘా కట్టుదిట్టం

కోల్‌కతా: బంగ్లాదేశ్‌తో జల సరిహద్దులపై భారత సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) నిఘా పటిష్టం చేసింది. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పదవి నుంచి దిగిపోయిన అనంతరం భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య సంబంధాలు గతంలో ఎన్నడూ లేనంతగా బలహీనపడ్డ విషయం తెలిసిందే. అనంతరం అక్కడ హిందువులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ ప్రభుత్వంతో భారత్‌కు దూరం పెరుగుతోంది. ఈ క్రమంలో బంగ్లాదేశ్ జల సరిహద్దులపై బీఎస్ఎఫ్ నిఘా కట్టుదిట్టం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. భారత్‌లోని పశ్చిమ బెంగాల్, ఈశాన్య రాష్ట్రాలతో బంగ్లాదేశ్ 4 వేల కిలోమీటర్ల సరిహద్దు పంచుకుంటుంది. గంగ, బ్రహ్మపుత్ర, సుందర్బన్‌లు, 53 కంటే ఎక్కువ చిన్న నదులు, వాగులు సరిహద్దులుగా ఉన్నాయి. అయితే నీటి పరిస్థితులు ఎప్పటికప్పుడు మారుతుంటాయి కాబట్టి 24 గంటలూ ఆ ప్రాంతాల్లో నిఘా ఉంచామని బీఎస్ఎఫ్ వర్గాలు వెల్లడించాయి. వీటికోసం ఈస్ట్రన్ కమాండ్ కొత్తగా 'తేలియాడే సరిహద్దు ఔట్ పోస్టు'లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నాయి. ఇవి జల సరిహద్దుల్లో గస్తీ నిర్వహణకు సహకరిస్తాయని అధికారులు పేర్కొన్నారు.. 1970కి ముందు పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాదులు బెంగాల్ జలాల ద్వారా మన దేశంలోకి ప్రవేశించేవారని, ప్రస్తుతం అక్కడి ప్రభుత్వం మారినందున మళ్లీ పాకిస్థాన్ ఉగ్రవాదులు ఈ మార్గాల ద్వారా భారత్‌లోకి ప్రవేశించే అవకాశం ఉండొచ్చని ఇంటెలిజెన్స్ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. గత పది రోజుల్లో బెంగాల్ సరిహద్దు జలాల ద్వారా దేశంలోకి ముగ్గురు ఉగ్ర అనుమానితులు ప్రవేశించగా.. వారిని అదుపులోకి తీసుకున్నట్లు బీఎస్ఎఫ్ అధికారులు తెలిపారు. ఉగ్రవాదులు దేశంలోకి చొరబడడానికి నీటి మార్గాలను ఎంచుకుంటుండడంతో జల సరిహద్దులపై నిఘా పెట్టినట్లు అధికారులు వెల్లడించారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పదవిని కోల్పోయి భారత్‌లో ఆశ్రయం పొందుతుండడం, ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టు, హిందువులపై, దేవాలయాలపై దాడులు వంటి పరిస్థితుల నేపథ్యంలో భారత్- బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు బలహీనం అవుతున్నాయి. అయినప్పటికీ తాము సత్సంబంధాలు కొనసాగించాలని భావిస్తున్నట్లు ఇరుదేశాలు పేర్కొంటున్నాయి.

# ఉత్తరాదిని కమ్మేసిన పొగమంచు

**- వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం**

**- విమాన సర్వీసులపై ప్రభావం**

ఉత్తరాది రాష్ట్రాలను చలి పులి వణికిస్తోంది. ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోవడంతో మంచు దట్టంగా కురుస్తోంది. ఢిల్లీతో పాటు పలు రాష్ట్రాలపై పొగమంచు కమ్మేసింది. దీంతో విమాన, రైల్వే సేవలకు అంతరాయం ఏర్పడింది. ఢిల్లీ విమానాశ్రయంలో విజిబిలిటీ సున్నాకు పడిపోయింది. దీంతో విమానాశ్రయంలో సేవలకు తాత్కాలికంగా నిలిపివేశారు. ఫలితంగా దాదాపు 200లకు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తుండగా.. మరో 30 విమానాలను రద్దు చేసినట్లు అధికారులు వెల్లడించారు. పొగమంచు కారణంగా ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలపై ప్రభావం పడింది. విమాన సమయాల కోసం ప్రయాణికులు ఎప్పటికప్పుడు సంబంధిత ఎయిర్‌లైన్లను సంప్రదించాలని



ఢిల్లీ ఎయిర్‌పోర్టు అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు. అటు ఇండిగో, ఎయిర్‌ఇండియా సంస్థలు కూడా ప్రయాణికులకు సూచనలు జారీ చేశాయి. అటు కోల్‌కతా, చండీగఢ్, అమృత్‌సర్, జైపూర్ సహా ఉత్తర భారతం లోని పలు విమానాశ్రయాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. కోల్‌కతా ఎయిర్‌పోర్టులో 25 విమాన సర్వీసులకు అంతరాయం కలిగింది. మరోవైపు, రైల్వే సేవలు కూడా నెమ్మదిగా సాగుతున్నాయి. మంచు కారణంగా ఢిల్లీకి వెళ్లే దాదాపు 50కి పైగా రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. దిల్లీ, నోయిడా, గురుగ్రామ్, కర్నాల్, గాజియాబాద్ తదితర ప్రాంతాల్లో ఎదురుగా ఉన్న వాహనాలు కూడా కన్పించని పరిస్థితి ఉంది. దీంతో వాహనాల రాకపోకలపై ప్రభావం పడి పలుచోట్ల ట్రాఫిక్ సమస్య. తలెత్తింది. ఢిల్లీలో శనివారం తెల్లవారుజామున 10.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఇప్పటికే వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. జనవరి 8వ తేదీ వరకు దేశ రాజధానిలో మంచు కురిసే అవకాశాలున్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. మధ్యలో తేలికపాటి వర్షాలు కూడా పడొచ్చని తెలిపింది.

## తడబడిన హారిస్..



అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ఓడిపోయిన విషయం తెలిసిందే. ఈక్రమంలో తాజాగా కాంగ్రెస్ ప్రారంభం సందర్భంగా నిర్వహించిన విధేయత ప్రతిజ్ఞలో హారిస్ తడబడ్డారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. దీంతో ఆమెపై పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

119వ కాంగ్రెస్ ప్రారంభం సందర్భంగా సభ్యులు విధేయత ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆ ప్రతిజ్ఞలో 'నేను యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా జెండాకు విధేయత చూపుతాను' అని అభ్యర్థులు వ్యాఖ్యానించాలి. అయితే, హారిస్ జెండాను విస్మరించి ప్రతిజ్ఞ చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. ఈక్రమంలోనే పలువురు నెటిజన్లు హారిస్ తీరుపై విమర్శలు చేస్తున్నారు. కమలా హారిస్ విధేయత ప్రతిజ్ఞను సలాడ్ చేసేశారని ఒకరు కామెంట్ చేయగా.. 'సెనెట్ ఫ్లోర్లో విధేయత ప్రతిజ్ఞను తప్పుగా పలికి హారిస్ దేశాన్ని అవమానించారు' అని మరొకరు రాసుకొచ్చారు. 'చరిత్రలో అత్యల్ప ఐక్యూ కలిగిన అధ్యక్ష అభ్యర్థి కమలాహారిస్' అని మరో నెటిజన్ విమర్శించారు.

ఇదిలాఉండగా.. కమలాహారిస్‌కు సంబంధించిన మరో వీడియో సైతం వైరల్‌గా మారింది. అందులో సెనెట్లో కొత్తగా ఎన్నికైన సభ్యులతో కమలాహారిస్ ప్రతిజ్ఞ చేయిస్తున్నారు. ఆ సమయంలో అక్కడే ఉన్న అమెరికాకు కాబోయే ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇతర సభ్యులతో కలిసి నవ్వుతూ కనిపించారు. ఈసందర్భంగా అధ్యక్ష ఎన్నికల్లో ఆమె ఓడిపోయిన విషయాన్ని గుర్తుచేస్తూ.. 'అమెరికా ఓ బుల్లెట్‌ను తప్పించుకుంది' అని నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రచార బృందం మాజీ సహాయకుడు చెస్టర్ టామ్ వ్యాఖ్యానించారు. ఇది నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది.

## ప్రపంచంలోనే అత్యంత వృద్ధ మహిళ కన్నుమూత

ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలిగా పేరొందిన టోమికో ఇతోకా (116) ఇకలేరు. జపానుకు చెందిన ఈమె.. వృద్ధాప్య సమస్యలతో డిసెంబరు 29న మృతి చెందినట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. ఆమె 1908, మే 23న ఒసాకోలో జన్మించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రకారం.. గత ఏడాది స్పెయిన్ దేశస్థురాలైన బ్రన్యాస్ (117) మృతి చెందడంతో.. అత్యంత వృద్ధ మహిళగా ఇతోకా పేరొందారు. గతేడాది మేలో ఇతోకా జన్మదిన వేడుకలను పెద్దఎత్తున నిర్వహించారు. స్థానికంగా ఉన్న పలువురు ప్రముఖులు ఆమెను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

ఇతోకాకు అరటిపళ్లన్నా, అక్కడ దొరికే 'కాల్పిస్' అనే ప్రత్యేక శీతలపానీయమన్నా అమితమైన ఇష్టమట. పాఠశాల విద్యార్థినిగా ఉన్నప్పుడు వాలీబాల్ ఆడేవారు. సుమారు 3,067 మీటర్ల ఎత్తయిన ఆన్టేక్ శిఖరాన్ని ఆమె రెండుసార్లు అధిరోహించి రికార్డు సాధించారు. 20 ఏళ్లకే వివాహం చేసుకున్నారు. ఇద్దరు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు సంతానం. 1979లో తన భర్త చనిపోయినప్పటి నుంచీ 'నర' నగరంలో ఒంటరిగానే జీవనం సాగించారు. జెరొంటాలజీ రీసెర్చ్ గ్రూప్ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఇతోకా మరణంతో ప్రస్తుతం.. ప్రపంచంలోనే అత్యంత వృద్ధమహిళగా 116 ఏళ్ల నన్.. కెనబర్రో లుకాస్ నిలిచారు. బ్రెజిల్కు చెందిన ఈమె... ఇతోకా కంటే 16 రోజులు చిన్నవారు.

## షాపింగ్ సెంటర్‌లో అగ్ని ప్రమాదం

**- 500 మూగజీవాలు బలి!**

అమెరికాలోని డల్లాస్‌లో జరిగిన అగ్ని ప్రమాదం వల్ల 500కు పైగా జంతువులు మృత్యువాతపడ్డాయి. శుక్రవారం ఉదయం ఓ షాపింగ్ సెంటర్‌లో మంటలు చెలరేగడం వల్ల ఈ దుర్ఘటన జరిగింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక దళం ఘటనాస్థలికి చేరుకున్న సహాయక చర్యలు చేపట్టారు.

డల్లాస్‌లోని ప్లాజా లాటినాలోని పెట్ షాప్‌లో 579 జంతువులు ప్రమాదకర పొగ పీల్చడం వల్ల చనిపోయాయని ఫైర్ సిబ్బంది జాసన్ ఎవాన్స్ తెలిపారు. వాటిలో ఎక్కువ చిన్న పక్షులేనని వెల్లడించారు. కోళ్లు, చిట్టెలుకలు, రెండు కుక్కలు, రెండు పిల్లులు అగ్నిప్రమాదానికి బలయ్యాయని పేర్కొన్నారు. అగ్ని జ్వాలలు వల్ల జంతువులు చనిపోలేదని, పొగ పీల్చడం వల్ల మరణించాయని వివరించారు.

"ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక దళాలు ఘటనాస్థలికి చేరుకున్నాయి. 45 మంది అగ్నిమాపక సిబ్బంది రెండు గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. డల్లాస్ ఫైర్ రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు చేపడుతున్నప్పటికే పెట్ షాపులోకి జంతువులన్నీ పొగ పీల్చి, ఊపిరాడక చనిపోయాయి. అగ్ని ప్రమాదంలో ఎవరికి గాయాలు కాలేదు. షాపింగ్ సెంటర్ మొదటి అంతస్తు పాక్షికంగా దెబ్బతింది" అని డల్లాస్ ఫైర్ రెస్క్యూ ప్రతినిధి జాసన్ ఎవాన్స్ పేర్కొన్నారు.

కాగా, ప్రమాదానికి గురైన షాపింగ్ సెంటర్‌లో అనేక వ్యాపార సముదాయాలు ఉన్నాయి. ఫుడ్, ఇతర సామగ్రిని అక్కడ అమ్ముతారు. అయితే ఈ షాపింగ్ సెంటర్‌లో అగ్ని ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియలేదు.

# రష్యా నుంచి 1359 మంది ఉక్రెయిన్ పౌరుల విడుదల



ఉక్రెయిన్- రష్యాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈక్రమంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ కీలక విషయాలు వెల్లడించారు. తమ దేశానికి చెందిన 1358 మంది సైనికులు, పౌరులు రష్యా నుంచి సురక్షితంగా తిరిగొచ్చారని తెలిపారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. 2024లో రష్యన్ చెర నుంచి 1358 మంది సైనికులు, పౌరులను సురక్షితంగా తిరిగి తీసుకొచ్చాము. ఇందుకు మా సైనికుల బృందం తీవ్రంగా శ్రమించింది. 2025లోనూ ఇలాంటి శుభవార్తలు వినాలని ఉంది' అని జెలెన్‌స్కీ రాసుకొచ్చారు. ఈసందర్భంగా రష్యాతో యుద్ధం ముగియాలనే తన ఆకాంక్షను వ్యక్తం చేశారు.

2022 ప్రారంభంనుంచి రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం నడుస్తోంది. ఈ ఘర్షణల నేపథ్యంలో కీవ్‌లో 39 వేలమంది పౌరులు ప్రాణాలు కోల్పోవడమో, గాయపడటమో జరిగిందని ఐరాసలోని ఉక్రెయిన్ మానవతావాద సమన్వయకర్త మథియాస్ ష్మాలే గతంలో పేర్కొన్నారు. అంతేకాక 3,400 కంటే ఎక్కువ పాఠశాలలు, ఆసుపత్రులు దెబ్బతిన్నాయన్నారు. 10 మిలియన్ల మంది పౌరులు తమ ఇళ్లను వీడినట్లు వెల్లడించారు.

ఉక్రెయిన్తో యుద్ధం నేపథ్యంలో ఉత్తరకొరియా సైనికులు మాస్కో తరపున పోరాడుతున్నారు. తొలుత వీరికి ప్రత్యేక శిక్షణ ఇప్పించి కదనరంగంలోకి దింపినప్పటికీ.. భాష సమస్య కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కీవ్ బలగాల చేతుల్లో హతమవుతున్నారని కథనాలు వెల్లడిస్తున్నాయి. మరోవైపు రష్యా గత కొన్ని నెలలుగా ఉక్రెయిన్ లోని మౌలిక ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో ఉత్తరకొరియా సైనికులు మాస్కో తరపున పోరాడుతున్నారు. తొలుత వీరికి ప్రత్యేక శిక్షణ ఇప్పించి కదనరంగంలోకి దింపినప్పటికీ.. భాష సమస్య కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కీవ్ బలగాల చేతుల్లో హతమవుతున్నారని కథనాలు వెల్లడిస్తున్నాయి. మరోవైపు రష్యా గత కొన్ని నెలలుగా ఉక్రెయిన్లోని మౌలిక సదుపాయాలపై భారీ దాడులు చేస్తోంది. క్రిస్మస్ పర్వదినాన కూడా కీవ్‌లోని పలు విద్యుత్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని రష్యా దళాలు విరుచుకుపడ్డాయి. కొత్త సంవత్సరం వేళ ఉక్రెయిన్‌పై భారీస్థాయిలో బాలిస్టిక్ క్షిపణులతో దాడి చేసింది. కాగా.. రష్యా దాడుల్లో తమ దేశంలోని దాదాపు సగం మౌలిక సదుపాయాలు నాశనమైనట్లు అధికారులు తెలిపారు.

## జెఫ్ బేజోస్ విలాస నౌకలో తనిఖీలు



ప్రముఖ వ్యాపారవేత్త జెఫ్ బెజోస్‌కు చెందిన విలాసవంతమైన నౌకలో ఆకస్మిక తనిఖీలు జరిగాయి. ప్రపంచ కుబేరుల్లో ఒకరైన బెజోస్‌కు చెందిన కోర్ షిప్‌లో మూడు గంటల పాటు కస్టమ్స్ అధికారులు సోదాలు చేపట్టారు. న్యూఇయర్‌వేళ ఈ పరిణామం చోటుచేసుకుందని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ కుబేరుడికి 500 మిలియన్ డాలర్ల (రూ.4,288 కోట్ల పైమాటే) విలువైన విలాస నౌక ఉంది. న్యూఇయర్ వేడుకల కోసం సెలబ్రిటీలందరూ సేదతీరే సెయింట్ బార్ట్స్ వద్ద ఆ షిప్ ఉండగా.. ఈ సోదాలు జరిగాయి. ఇవి సాధారణ తనిఖీలేనని తెలుస్తోంది. ఆ సమయంలో బెజోస్‌కు కాబోయే భార్య లారెన్ శాంచెజ్ నౌకలోనే ఉన్నారు. సోదాలు జరుగుతున్నప్పుడు ఆమె స్నేహితులతో కలిసి సన్ బాతింగ్‌లో ఉన్నారని, నవ్వుతూ ఫొటోలకు పోజులిచ్చారని సమాచారం.

జెఫ్ బెజోస్, లారెన్లు 2018 నుంచే డేటింగ్‌లో ఉన్నారు. 2019 వరకు ఆ విషయం బయటకు రాలేదు. అదే ఏడాది బెజోస్ తన భార్య మెకంజీ స్కాట్‌తోఉన్న 25 ఏళ్ల బంధానికి స్వస్తి పలుకుతూ విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. మెకంజీతో ఆయనకు నలుగురు సంతానం ఉన్నారు. బెజోస్, లారెన్‌కు ఇప్పటికే నిశ్చితార్థం జరిగినట్లు, ఆ సందర్భంగా 2.5 మిలియన్ డాలర్ల విలువైన వజ్రాల ఉంగరాన్ని శాంచెస్‌కు బెజోస్ ఇచ్చినట్లు కథనాలు వెలువడ్డాయి. 54 ఏళ్ల లారెన్ గతంలో జర్నలిస్టుగా పని చేశారు. ప్రస్తుతం ఆమె దాతృత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు.

**ఆ నిర్ణయంతో..**

## అమెరికన్లు సంతోషంగా లేరు

అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ ఇటీవల కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో 30 రోజుల పాటు జాతీయ జెండాను అవనతం చేయాలని ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ ఆదేశించారు. ఈ నిర్ణయాన్ని కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తప్పుబట్టారు. అంతేకాక దీనిపై అమెరికన్లు సంతోషంగా లేరని వ్యాఖ్యానించారు. ఈమేరకు ఆయన ట్రూత్ సోషల్ వేదికగా పోస్ట్ చేశారు. నేను అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే సమయంలో జాతీయజెండా అవనతం చేసి ఉంటుంది. ఇది చాలా గొప్ప విషయంగా వారు భావిస్తున్నారు. ఎందుకంటే వాస్తవంగా వారికి దేశం అంటే ప్రేమ లేదు. అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ మరణం కారణంగా.. కాబోయే అధ్యక్షుడి ప్రారంభానికి జెండా అవనతమై ఉండటం బహుశా ఇది మొదటిసారి కావచ్చు. ఎవరూ దీన్ని చూడాలని అనుకోరు. ఈ నిర్ణయంపై ఏ అమెరికన్ సంతోషంగా లేరు' అని ట్రంప్ రాసుకొచ్చారు. మరోవైపు.. తమ నిర్ణయాన్ని పునఃపరిశీలించే ఆలోచన లేదని వైట్‌హౌస్ ప్రతినిధి కరీన్ జీన్ పియర్ పేర్కొన్నారు. ఇక, ట్రంప్ జనవరి 20న అధికార బాధ్యతలు చేపట్టనున్నారు. జిమ్మీ కార్టర్ అనారోగ్య కారణాలతో జార్జియాలోని ప్లెయిన్స్‌లో తుదిశ్వాస విడిచినట్లు ఆయన తనయుడు జేమ్స్ ఇ. కార్టర్ 3 తెలిపారు. 1977-1981 మధ్య కాలంలో అగ్రరాజ్యానికి 39వ అధ్యక్షుడిగా కార్టర్ పని చేశారు.

# చైనాలో పిల్లులకు కోవిడ్ టాబ్లెట్లు!



కరోనా మహమ్మారికి మూల కేంద్రమైన చైనాలో హెచ్ఎంపీవీ అనే మరో వైరస్ కలకలం రేపుతున్న విషయం తెలిసిందే. ఇదే సమయంలో అక్కడి పిల్లులు ఫెలైన్ ఇన్ఫెక్షియస్ పెర్టోనిటిస్' అనే ప్రాణాంతక వైరల్ వ్యాధి బారిన పడుతున్నట్టు సమాచారం. తమ పెంపుడు పిల్లులు ఈ వ్యాధి బారిన పడకూడదనే ఆలోచనతో కొంతమంది తమ పిల్లులకు మనుషుల్లో కొవిడ్ వైద్యానికి వాడే మందులు వేస్తున్నట్లు స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

ఫీలైన్ ఇన్ఫెక్షియస్ పెరిటోనిటిస్ అనేది ఒక వైరల్ వ్యాధి. దీనిని ఫీలైన్ కరోనావైరస్ అని కూడా అంటారు. ఇది పిల్లులకు మాత్రమే వస్తుంది. ఈ వైరస్ పిల్లి శరీరం అంతటా వ్యాపించే ముందు తెల్ల రక్త కణాలకు సోకుతుంది. దీనికి వాడే మందులు చాలా ఖరీదైనవి కావడంతో వాటికి బదులుగా దీనిపై కొన్ని కొవిడ్ యాంటీ వైరల్ మందులు ప్రభావం చూపుతాయని ఓ అధ్యయనంలో తేలినట్లు పలు కథనాలు పేర్కొన్నాయి.

దీంతో అక్కడి ప్రజలు వారి పెంపుడు పిల్లుల కోసం, కొవిడ్ మందులను విరివిగా కొనుగోలు చేస్తున్నారు. ఈ మందులను పిల్లులకు వాడుతున్నప్పుడు వాటి పరిస్థితి మెరుగవుతుండడం తాము గమనించామని పలువురు నెటిజన్లు పేర్కొంటున్నారు. కాగా ఈ చర్యలను మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. మానవులకు వాడే టాబ్లెట్లను పిల్లులకు వాడడం వల్ల వాటి ఆరోగ్యాన్ని మనమే పాడు చేస్తున్నట్లు అవుతుందని విమర్శిస్తున్నారు. దీంతో అక్కడి ప్రజలు వారి పెంపుడు పిల్లుల కోసం కొవిడ్ మందులను విరివిగా కొనుగోలు చేస్తున్నారు. ఈ మందులను పిల్లులకు వాడుతున్నప్పుడు వాటి పరిస్థితి మెరుగవుతుండడం తాము గమనించామని పలువురు నెటిజన్లు పేర్కొంటున్నారు. కాగా ఈ చర్యలను మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. మానవులకు వాడే టాబ్లెట్లను పిల్లులకు వాడడం వల్ల వాటి ఆరోగ్యాన్ని మనమే పాడు చేస్తున్నట్లు అవుతుందని విమర్శిస్తున్నారు.

చైనాలో హ్యూమన్ మెటానిమోవైరస్ అనే మరో వైరస్ వ్యాప్తి చెందుతోందని, ప్రజలు పెద్దఎత్తున ఆసుపత్రుల ఎదుట క్యూ కడుతున్నారని పలు వార్తా సంస్థలు వెల్లడిస్తున్నాయి. దీని లక్షణాలు ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. అయితే తమ దేశంలో ఈ వ్యాధి తీవ్రత తక్కువగానే ఉన్నట్లు చైనా పేర్కొనడం గమనార్హం.



## రిషభ్ పంత్ విధ్వంసం..

# రసవత్తరంగా సిడ్నీ టెస్ట్!

**- ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 181 ఆలౌట్ - రెండో రోజు ఆట ముగిసేసరికి భారత్ 141/6 - ప్రస్తుతం 145 పరుగుల ఆధిక్యంలో భారత్**

ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదో టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లోనూ టీమిండియా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. మరోసారి రిషభ్ పంత్(33 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 61) విధ్వంసకర హాఫ్ సెంచరీతో టీమిండియాను ఆదుకున్నాడు. పంత్ మినహా మరే బ్యాటర్ కూడా చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. దాంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 32 ఓవర్లలో 6 వికెట్లకు 141 పరుగులు చేసింది. క్రీజులో రవీంద్ర జడేజా(8 బ్యాటింగ్)తో పాటు వాషింగ్టన్ సుందర్(6 బ్యాటింగ్) ఉన్నారు. ఆసీస్ బౌలర్లలో స్కాట్ బోలాండ్(4/42) నాలుగు వికెట్లతో భారత పతనాన్ని శాసించగా.. ప్యాట్ కమిన్స్ , బ్యూ వెబెస్టర్ తలో వికెట్ తీసారు. ప్రస్తుతం భారత్ ఆధిక్యం 145 పరుగులకు చేరింది. ఆసీస్ ముందు 250 ప్లస్ టార్గెట్ పెడితే భారత్ ఈ మ్యాచ్‌లో విజయం సాధిస్తుంది. లేదంటే మరో ఘోర పరాజయం తప్పదు.

### జైస్వాల్ దూకుడు..

4 పరుగుల స్వల్ప ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్‌కు యశస్వి జైస్వాల్ అదిరిపోయే ఆరంభాన్ని అందించాడు. మిచెల్ స్టార్క్ వేసిన తొలి ఓవర్‌లోనే నాలుగు బౌండరీలతో దూకుడు కనబర్చాడు. కేఎల్ రాహుల్ కూడా తనదైన శైలిలో బ్యాటింగ్ చేయడంతో వేగంగా పరుగులు వచ్చాయి. క్రీజులో సెట్ అయిన ఈ జోడీని విడదీసేందుకు కమిన్స్.. స్కాట్ బోలాండ్‌ను రంగంలోకి దింపాడు. అతను అద్భుతమైన బౌలింగ్‌తో వరుస ఓవర్లలో కేఎల్ రాహుల్(13), యశస్వి జైస్వాల్(22)లను క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 42 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.

క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ(6) మరోసారి ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీకి వెనుదిరిగాడు. కోహ్లీ ఔటైన అనంతరం క్రీజులోకి వచ్చిన పంత్.. తొలి బంతినే సిక్సర్‌గా తరలించాడు. ధాటిగా ఆడే క్రమంలో శుభ్‌మన్ గిల్(13) వెబ్‌స్టర్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. గిల్ ఔటైనా.. జడేజా సాయంతో పంత్ చెలరేగాడు. వరుస బౌండరీలతో పాటు భారీ సిక్సర్లతో ఆసీస్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు.

### రిషభ్ పంత్ విధ్వంసం..

పంత్ విధ్వంసకర బ్యాటింగ్‌తో టీమిండియా స్కోర్ బోర్డ్ వేగంగా పరుగెత్తింది. ఈ క్రమంలో స్టార్క్ బౌలింగ్‌లో భారీ సిక్స్ బాదిన పంత్ 29 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత కూడా అతను అదే జోరు కనబర్చాడు. ప్రమాదకరంగా మారిన పంత్‌ను ఔట్ చేసేందుకు కమిన్సే రంగంలోకి దిగాడు. ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీతో బోల్తా కొట్టించాడు. దాంతో ఐదో వికెట్‌కు నమోదైన 46 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన నితీష్ కుమార్ రెడ్డి(4) మరోసారి నిరాశపర్చాడు. సుందర్‌తో కలిసి జడేజా మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడాడు.

### ఆసీస్ 181 ఆలౌట్..

అంతకుముందు 9/1 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను కొనసాగించిన ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 181 పరుగులకు ఆలౌటైంది. బ్యూ వెబ్‌స్టర్(105 బంతుల్లో 5 ఫోర్లతో 57) హాఫ్ సెంచరీతో రాణించగా.. స్టీవ్ స్మిత్(57 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 33) కీలక ఇన్నింగ్స్ ఆడాడు.

భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్(3/51), ప్రసిధ్ కృష్ణ(3/42)లతో పాటు జస్‌ప్రీత్ బుమ్రా(2/33), నితీష్ కుమార్ రెడ్డి(2/32) రెండేసి వికెట్లు పడగొట్టారు. గాయంతో బుమ్రా మధ్యలోనే వెనుదిరిగినా.. సిరాజ్, ప్రసిధ్ అద్భుత ప్రదర్శన కనబర్చారు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 185 పరుగులు చేసిన విషయం తెలిసిందే.

# పాక్‌ను శతక్కొట్టిన బవుమా, ర్యాన్ రికెల్టన్!

సొంతగడ్డపై పాకిస్థాన్‌తో జరుగుతున్న రెండు టెస్ట్‌ల సిరీస్‌లో సౌతాఫ్రికా ఆధిపత్యం కొనసాగుతోంది. ఇప్పటికే తొలి టెస్ట్ గెలిచి 1–0తో సిరీస్ ఆధిక్యంలో నిలిచిన సౌతాఫ్రికా.. రెండో టెస్ట్‌లోనూ భారీ స్కోర్ చేసింది. శుక్రవారం కేప్‌టౌన్ వేదికగా ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా తొలి రోజు ఆట ముగిసే సమయానికి 80 ఓవర్లలో 4 వికెట్లకు 316 పరుగుల భారీ స్కోర్ చేసింది.

ఓపెనర్ ర్యాన్ రికెల్టన్(232 బంతుల్లో 21 ఫోర్లు, సిక్స్‌తో 176 బ్యాటింగ్) అజేయ శతకంతో చెలరేగగా.. కెప్టెన్ టెంబా బవుమా(179 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 106) సెంచరీతో రాణించాడు. క్రీజులో ర్యాన్ రికెల్టన్‌తో పాటు డేవిడ్ బెడింగ్‌హమ్(4 బ్యాటింగ్) ఉన్నాడు.

పాకిస్థాన్ బౌలర్లలో సల్మాన్ అఘా రెండు వికెట్లు తీయగా.. మహమ్మద్ అబ్బాస్, ఖుర్రామ్ షెహ్‌జాద్ తలో వికెట్ తీసారు. టెంబా బవుమా–ర్యాన్ రికెల్టన్ నాలుగో వికెట్‌కు 235 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని అందించారు.




తొలి టెస్ట్ విజయంతో డబ్ల్యూటీసీ 2025 ఫైనల్ బెర్త్‌ను దక్కించుకున్న సౌతాఫ్రికా.. అదే జోరులో మరో విజయంపై కన్నేసింది. ఓపెనర్ ఎయిడెన్ మార్క్‌రమ్(17), వియాన్ మల్డర్(5), ట్రిస్టన్ స్టబ్స్(0) విఫలమైనా.. టెంబా బవుమా, ర్యాన్ సూపర్ బ్యాటింగ్‌తో భారీ స్కోర్ నమోదు చేసింది. హోరాహోరీగా సాగిన తొలి టెస్ట్‌లో సౌతాఫ్రికా 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలి టెస్ట్ ఆడిన నసీమ్ షా.. రెండో టెస్ట్‌కు దూరమయ్యాడు.



# చరిత్ర సృష్టించిన యశస్వి జైస్వాల్..

*టీమిండియా యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ చరిత్ర సృష్టించాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే తొలి ఓవర్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో సిడ్నీ వేదికగా జరుగుతున్న ఐదో టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ ఈ ఫీట్ సాధించాడు. మిచెల్ స్టార్క్ వేసిన తొలి ఓవర్‌లో యశస్వి జైస్వాల్ 4 బౌండరీలు బాది 16 పరుగులు పిండుకున్నాడు.*

*టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో భారత బ్యాటర్ చేసిన అత్యధిక పరుగులు ఇవే. ఈ క్రమంలోనే అతను వీరేంద్ర సెహ్వాగ్, రోహిత్ శర్మల రికార్డ్‌ను అధిగమించాడు. 2005లో కోల్‌కతా టెస్ట్‌లో సెహ్వాగ్ తొలి ఓవర్‌లో 13 పరుగులు చేశాడు. 2023లో నాగ్‌పూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో కమిన్స్ వేసిన తొలి ఓవర్‌లో రోహిత్ 13 పరుగులే చేసి సెహ్వాగ్ రికార్డ్ సమం చేశాడు. తాజా మ్యాచ్‌లో యశస్వి ఈ ఇద్దర్నీ అధిగమించాడు.*

*స్టార్క్ వేసిన తొలి బంతిని డాట్ చేసిన యశస్వి జైస్వాల్.. షార్ట్ పిచ్‌గా వచ్చిన రెండో బంతిని స్లిప్ కార్డన్ మీదుగా బౌండరీ తరలించాడు. మూడో బంతిని కూడా స్టార్క్ బౌన్సర్‌గా సంధించగా.. జైస్వాల్ బౌండరీ కొట్టాడు. నాలుగో బంతిని లేట్ కట్‌తో బౌండరీగా తరలించాడు. హ్యాట్రిక్ బౌండరీల తర్వాత డాట్ బాల్ ఆడిన యశస్వి.. చివరి బంతిని కూడా బౌండరీ కొట్టి 16 పరుగులు పిండుకున్నాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.*

# బుమ్రాకు గాయం..

## భారత్ అభిమానుల్లో ఆందోళన

*సిడ్నీ వేదికగా ఆస్ట్రేలియాతో ఐదో టెస్టుకు భారత కెప్టెన్గా జస్ప్రీత్ బుమ్రా ఇన్నింగ్స్‌లో ఎనిమిది ఓవర్లు బౌలింగ్ చేసిన బుమ్రా.. మొదటి సెషన్‌లో లబు షేన్ (2)ని ఔట్ చేశాడు. అయితే, రెండో సెషన్ మధ్యలోనే అతను మైదానం వీడాడు. దీంతో భారత అభిమానులు ఆందోళనకు గురయ్యారు. గాయం కావడం వల్లే మైదానాన్ని వీడాడని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బుమ్రాకు ఏమైంది? అనే దానిపై ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ కృష్ణ అప్ డేట్ ఇచ్చాడు. 'బుమ్రా వెన్ను నొప్పితో బాధపడుతున్నాడు. స్కానింగ్ కోసం ఆస్పత్రికి వెళ్లాడు. వైద్య బృందం అతడి పరిస్థితిని పర్యవేక్షిస్తోంది. స్కానింగ్ రిపోర్ట్స్ వచ్చిన తర్వాత మాకు మరింత స్పష్టత వస్తుంది' అని ప్రసిద్ధ కృష్ణ పేర్కొన్నాడు.*

*'బుమ్రాను సిడ్నీలోని సెంటెనియల్ పార్క్ ప్రాంతంలోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. అతనికి వెన్ను నొప్పి ఉంది. ప్రస్తుతం స్కానింగ్ చేస్తున్నారు. సాయంత్రంలోగా రిపోర్ట్స్ వస్తాయి. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయడానికి అతను సిద్ధంగా ఉన్నాడు. అయితే, బౌలింగ్ చేయాలా? లేదా అనేది ఆదివారం అతని పరిస్థితిని బట్టి తుది నిర్ణయం తీసుకుంటారు' అని సంబంధిత వర్గాలు తెలిపాయి. స్కానింగ్‌లో ఎలాంటి ఇబ్బంది లేదని వస్తే అభిమానులకు ఊరట కలగడం ఖాయం. సిరీస్ విజేతను తేల్చే ఈ మ్యాచ్లో బుమ్రా తిరిగి ఆడకపోతే మాత్రం అది టీమ్ ఇండియాకు పెద్ద దెబ్బే. ఎందుకంటే సూపర్ ఫామ్‌లో ఉన్న అతను ఆసీస్ బ్యాటర్లకు కొరకరాని కొయ్యగా మారాడు. బుమ్రా గైర్హాజరీలో జట్టును నడిపించే బాధ్యతను విరాట్ కోహ్లికి మేనేజ్మెంట్ అప్పగించింది.*



బ్లో అప్



కావ్యథాపర్



# ఆ రెంటికీ ఓకే!

రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ 'గేమ్ ఛేంజర్'. కియారా అద్వానీ కథానాయిక. దిల్ రాజు నిర్మాత. సంక్రాంతి కానుకగా జనవరి 10న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం టికెట్ ధరల పెంపుతోపాటు బెనిఫిట్ షోలకూ అనుమతి ఇచ్చింది. అర్ధరాత్రి 1గంట ప్రీమియర్ షో టికెట్ ధరను రూ.600 (పన్నులతో కలిపి) నిర్ణయించారు. అలాగే, జనవరి 10న ఆరు షోలకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఉదయం 4 గంటలకు ప్రత్యేక షో నిర్వహించేందుకూ అనుమతి ఇచ్చారు. మల్టీప్లెక్స్‌లో అదనంగా రూ.175 (జీఎస్టీతో కలిపి), సింగిల్ థియేటర్లలో రూ.135 (జీఎస్టీతో కలిపి) వరకూ టికెట్ పెంచుకునేందుకు అనుమతి ఇచ్చింది. జనవరి 11 నుంచి 23 వరకూ ఇవే ధరలతో ఐదు షోలకే అనుమతి ఇస్తున్నట్లు పేర్కొంది..

# తండేల్ నుంచి శివశక్తి..

నాగచైతన్య కథానాయకుడిగా గీతా ఆర్ట్స్ పతాకంపై తెరకెక్కుతోన్న చిత్రం 'తండేల్'. సాయిపల్లవి కథానాయిక. చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నారు. బన్నీ వాసు నిర్మాత. అల్లు అరవింద్ సమర్పకులు. ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా నుంచి విడుదలైన 'బుజ్జి తల్లి' పాట ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న విషయం తెలిసిందే. సినిమాలో హైలైట్‌గా నిలిచే శివ శక్తి పాటను తాజాగా చిత్రబృందం విడుదల చేసింది. శ్రీకాకుళం సాంస్కృతిక వారసత్వాన్ని, పురాతన శ్రీ ముఖలింగం శివాలయాన్ని ప్రతిబింబించే పాటగా దీనిని తీర్చిదిద్దారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. నమో నమః శివాయ అంటూ సాగే ఈ పాటను అనురాగ్ కులకర్ణి, హరిప్రియ ఆలపించారు. దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు అందించారు.



# ఇది మన సినిమా..



సినీప్రియులను ఉద్దేశించి నిర్మాత నాగవంశీ తాజాగా ఆసక్తికర పోస్ట్ పెట్టారు. "ఇది మన అందరి సినిమా. నాకు మీ అందరి సపోర్ట్ చాలా అవసరం. అందరం ప్రశాంతంగా ఉండి మన సినిమా అతి పెద్ద బ్లాక్ బస్టర్ కావడానికి ప్రయత్నిద్దాం" అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్‌గా మారింది. నాగవంశీ నిర్మాతగా వ్యవహరించిన 'డాకు మహారాజ్ సంక్రాంతికి విడుదల కానుంది. బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో సినిమా రూపుదిద్దుకుంది. యాక్షన్ అడ్వెంచర్ మూవీగా ఇది సిద్ధమైంది. శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యా జైస్వాల్ కథానాయికలు. బాబీ దేవోల్, చాందిని చౌదరి ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఇది రిలీజ్ అవుతోంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలు సినిమాపై అంచనాలు పెంచాయి.

ఇందులోని సెకండాఫ్‌లో ఓ యాక్షన్ సీక్వెన్స్ ఉంటుందని.. అది 'సమరసింహారెడ్డి' ఫైట్ తరహా ఎపిసోడ్‌లో ఉంటుందని.. అభిమానులు తప్పకుండా ఎంజాయ్ చేస్తారని శుక్రవారం ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ సినిమా విషయంలో తాము పూర్తి నమ్మకంతో ఉన్నామని ఇప్పటికే పలు ఇంటర్వ్యూల్లో చెప్పారు. యూఎస్ వేదికగా 'డాకు మహారాజ్' ఈవెంట్ ప్లాన్ చేశారు. ఈమేరకు చిత్రబృందం అక్కడికి చేరుకుంది.

# స్క్రిప్టే ఎడిట్ చేసి.. షూట్ చేశా



ఒకప్పుడు అటు కథానాయకులు, ఇటు దర్శకులు వేగంగా సినిమాలు తీసేవారు. ఆ తర్వాత ఏడాదికి ఒకటి రావడమే గగనమైపోయింది. ఇప్పుడు స్టార్ హీరో సినిమా చూడాలంటే కనీసం రెండేళ్లు వేచి చూడాల్సిందే. మరోవైపు దర్శకుల మేకింగ్ కూడా అలాగే ఉంది. నేటి దర్శకుల్లో అత్యంత వేగంగా సినిమాలు తీసే వ్యక్తిగా పూరి జగన్నాథ్‌కు పేరుంది. ఇప్పుడు ఆ మార్కును అనిల్ రావిపూడి బద్దలు కొడుతున్నారు. వెంకటేశ్ కథానాయకుడిగా ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేశ్ కథానాయికలు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న సినిమా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ప్రచార కార్యక్రమంలో భాగంగా అనిల్ రావిపూడి ఈ మూవీ మేకింగ్ గురించి ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. "ఇతర పండగలతో పోలిస్తే, సంక్రాంతికి వచ్చే సినిమాలను చూడాలని ప్రతి తెలుగు ప్రేక్షకుడు అనుకుంటాడు. ఈ ప్రాజెక్ట్ ఓకే అయినప్పుడే అందుకు తగినట్లుగానే విడుదల చేయాలని అనుకున్నాం. సాధారణంగా ముందు సినిమాకు సంబంధించిన సన్నివేశాలు తీసేసి, ఎడిటింగ్ సమయంలో చూసుకుందామనుకుంటాం. కానీ, నా గత సినిమాలకు భిన్నంగా ఈసారి ప్రయత్నించాం. స్క్రిప్ట్ సమయంలోనే ఎడిటింగ్ చేసేశాం. ఫలానా సీన్ మూడు నిమిషాలు తీయాలనుకుంటే, అంతే తీశాం. అందుకే ఈ చిత్రం 72 రోజుల్లో షూటింగ్ పూర్తయింది. 'ఎఫ్2'కు 74 రోజులు పట్టగా, రెండు రోజులు ముందుగానే 'సంక్రాంతికి వస్తున్నాం' పూర్తి చేశాం. మొత్తం సినిమా దాదాపు 2 గంటలా 26 నిమిషాలు వస్తే, ఎడిట్ చేసి, సెన్సార్‌కు 2 గంటల 22 నిమిషాల నిడివితో పంపాం. అంటే ఐదారు నిమిషాలకు మించి ఎడిట్ చేయలేదు. ఎప్పుడైతే తక్కువ వర్కింగ్ డేస్‌లో తీస్తామో అప్పుడు ప్రాజెక్ట్ సేఫ్ హ్యాండ్స్‌లో ఉంటుంది. ఈ మూవీకి ఎంత బడ్జెట్ అవసరమో అంతకు ఏమాత్రం తగ్గకుండా తీశాం. క్వాలిటీ విషయంలోనూ అస్సలు రాజీపడలేదు"

"అగ్ర హీరోలతో సినిమా చేయాలన్నది నా కల. అలా వెంకటేశ్, బాలయ్యబాబులతో చేశా. చిరంజీవిగారితోనూ సినిమా చేస్తా. ఇప్పుడే దాని గురించి మాట్లాడటం కాస్త తొందరే అవుతుంది. ఇక మహేష్ బాబు- రాజమౌళి కాంబోలో రాబోయే మూవీని ఎవరూ ఊహించలేరు" అని అన్నారు. రాజమౌళి మూవీ పట్టాలెక్కేలోపు మహేశ్.. మీతో ఓ సినిమా చేస్తారని సోషల్మీడియా వార్తలు వచ్చాయి కదా! అని అడగ్గా, 'మధ్యలో నాతో సినిమా చేయడంకన్నా రాజమౌళిలాంటి గ్రేట్ డైరెక్టర్ మూవీకి కమిట్ అయి ఉండటమే బెటర్. ఈ విషయంలో మహేశ్‌బాబు చాలా క్లారిటీతో ఉన్నారు' అని అనిల్ రావిపూడి సమాధానం ఇచ్చారు.

# ఏదో.. ఆ ఏడాది అలా!

గతేడాది అంతా కలలా సాగిపోయింది. ఒకపక్క చిత్రీకరణలో పాల్గొంటూ, మరోవైపు విడుదలయ్యే సినిమాల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటూ బిజీ బిజీగా గడిపేశా. సమయమంతా వృత్తికే కేటాయించాను తప్ప, వ్యక్తిగతం కోసం సమయం కేటాయించే అవకాశమే దక్కలేదు. ఈసారి కుటుంబం కోసం, నా కోసం కాస్త సమయం ఇవ్వాలనుకుంటున్నా. నా సినిమాలు ఒకే ఏడాది అన్ని విడుదలవుతాయని అనుకోలేదు. అంతకుముందే విడుదల కావల్సిన కొన్ని సినిమాలు గతేడాది వచ్చాయి. ఈసారి సినిమాల సంఖ్య కంటే, మంచి కథల్లో భాగం కావాలనేదే లక్ష్యం. ఇక 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా కుటుంబమంతా కలిసి చూసే సినిమా. థ్రిల్లింగ్ అంశాలు, నేర నేపథ్యం, కుటుంబం... రకరకాల అంశాలు, భావోద్వేగాలు ఇందులో ఉంటాయి. కానీ, అన్నిటికంటే ప్రధానంగా కామెడీ ఉంటుంది. అలాగే, ప్రచార కార్యక్రమాలకు తగిన సమయం దొరికింది. దానికితోడు కొత్త ఆలోచనలు తోడయ్యాయి. అందుకే సినిమా ప్రచార కార్యక్రమాలు ప్రత్యేకంగా నిలిచాయి. వెంకటేశ్ పోషించిన పాత్రల్ని ధరించి స్కిట్ చేయడం కొత్త అనుభూతిని పంచింది. అన్‌స్టాపబుల్ కార్యక్రమంలో బాలకృష్ణని కలిశాం. ఆయనది అద్భుతమైన వ్యక్తిత్వం. ఇక వెంకటేశ్ కామెడీ టైమింగ్ అద్భుతం. నటనపరంగానే కాదు, వ్యక్తిగతంగానూ చాలా విషయాలు నేర్చుకునే అవకాశం దక్కింది. వెంకటేశ్ అనిల్ కలయికలో ఇదివరకు వచ్చిన సినిమాలకంటే ఇది అత్యుత్తమం అని చెబుతా. కామెడీ విషయంలో అనిల్ ఆలోచనలు చాలా బాగుంటాయి.

# దర్శకుడే ధైర్యం చెప్పాడు

చూడచక్కని రూపం.. మెప్పించే హావభావాలతో ప్రేక్షకుల్ని మురిపిస్తుంటుంది కథానాయిక కీర్తి సురేశ్. ఎలాంటి పాత్రలోనైనా ఒదిగిపోయే ఈమె.. ఇటీవలే తన ప్రియుడితో కలిసి ఏడడుగులు వేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కీర్తి కొన్ని ఆసక్తికర సంగతుల్ని బయటపెట్టింది. తనకు జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చిన 'మహానటి' సినిమా గురించి మాట్లాడుతూ..."నాగ్ అశ్విన్ ఈ సినిమా కథను నాలుగు గంటలకు పైగానే వివరించినా.. 'మహానటి'లో చేయడానికి మొదట నిరాకరించా. ఇలాంటి పాత్రలో కూడా నటించగలనని నాకు ధైర్యం చెప్పారు నాగ్ అశ్విన్" అని ఆనాటి సంగతులను గుర్తుచేసుకుంది కీర్తి.

